11
7
6015
74

జూలై. 1936. విడి ప్రతి 2 అణాలు.

# ఆంధ్రభూమి

సంపుటము : ౯. ధాతు, ఆషాఢము. సంచిక : ౧.

## ఈ సంచికలో

విజ్ఞానము :

పిల్లలు పుట్టడానికి మగవాని వీర్యం అవసరమా ?

— జి. వెంకటరావు, బి. ఏ.

జంతువులలో అన్యోన్యసహకారము : అనాథశిశురక్షణము.

— కొడవళ్ళ విశ్వనాథము.

సారస్వతము :

మనుచరిత్ర రాయల ప్రబంధయుగ ఆదికావ్యముకాదు.

— కేశవపల్లి వెంకటకృష్ణశాస్త్రి.

హాస్యము :

కాశీ గ్రామ్యదేశము పెట్టిన తొలిబిడ్డడు.

— భాస్కర — నరసింహారావు.

కథలు :

చంద్రమౌళి చిరమనోరథం.

— కొండుచింతల నరసింహశాస్త్రి.

కోపదారి మొగుడు.

— కొడవళ్ళ కామేశ్వరరావు.

జీవితములు :

బ్రిటిష్ విదేశాంగమంత్రి యాంటోని ఈడెన్ చరిత్ర.

— కే. సత్యనారాయణ, బి.ఏ., బి.ఎల్.

సామ్యవాద జన్మదాత కార్లమార్క్సు జీవితము.

— గుంటుపల్లి రాజగోపాలము.

ఆంధ్రభూమి ముద్రణాలయము—వేపేరి, మదరాసు.

## సువర్ణసుందరరసము
## సర్వప్రమేహములకు
## సంజీవివంటిది

ఎటువంటి ప్రమేహములనైన కుదుర్చును. ఇంజక్షనులు అవసరములేదు. అనేకులు వాడి మెచ్చియున్నారు. 60 ఏండ్లు వైద్యమున అనుభవము గల కీ. శే. వేటూరి సుందరశాస్త్రి గారిచే కనిపెట్టబడినది. వాడువిధము మందుతో పంపబడును.

వెల : 50 మాత్రలు: రు. 5-0-0.

# ఆర్షరసాయనశాల, ముక్త్యాల

## అభ్రకభస్మము.

—: అమృతమువంటిది :—

బహుమూత్రమును, క్షయను,
దగ్గును పోగొట్టి వీర్యవృద్ధిని గలిగించును.
మూత్రమునందుండు చక్కెరను మాయముచేయును.
ప్రశస్తమైన రసాయనము. వెల: తులము 1-కి: రు. 5-0-0.

కన్‌సల్టింగు ఫిజీషియన్:—

ఆయుర్వేదభూషణ వేటూరి శంకరశాస్త్రి గారు, ఎ.ఎం.ఎ,సి.

6015/14

# రాధా మెటల్ జూయెలరీ

5 సంవత్సరముల గ్యారంటీ.

(స్థాపితము : 1912)

మాబంగారు నగలన్నీ, బంగారు, వెండి మొదలైన వివిధలోహాల్ని కలిపి, శాస్త్రీయంగా శుద్ధిచేసి తయారుచేయబడినవి. మాబంగారునకును అసలుబంగారునకును ఒక్క తూనికలో తప్ప యితరమైన భేద మేమియులేదు.



| | |
|---|---|
| గాజులజత పెద్దసైజు | రూ. 3-0-0 |
| ,, చిన్నసైజు | 2-0-0 |
| మెడగొలుసు ఒకపేట | 5-0-0 |
| వడ్డాణము పెద్దసైజు (36 అంగుళములు) | 15-0-0 |
| ,, మధ్యసైజు (30 అంగుళములు) | 10-0-0 |
| ,, చిన్నసైజు (24 అంగుళములు) | 5-0-0 |
| ఉంగరములు సాదా. ఒకటికి | 1-8-0 |
| చేతిగడియారపు గొలుసు ఒకటికి | 3-8-0 |



# గ్యారంటీ తెల్లలోహపు వెండిపాత్రములు.

రోజు వాడుకన సదా గ్యారంటీ

రోజు ఉపయోగమున యేమాత్రము, కాంతిలోగాని, తెలుపురంగులో గాని అసలు వెండికి వెనుక లాగవు.






| | | |
|---|---|---|
| సాదాపనితనముగలది | తులం 1-కి రూ. | 0-2-0 |
| పట్టలుచేసిన పనితనముగలది | ,, | 0-2-6 |
| నగిషీ పనితనముగలది | ,, | 0-3-0 |

## కె. ఎన్. రాధాకృష్ణ అండు బ్రదర్సు.

114-115, Mint Street, Sowcarpet, Madras.

*Branch Office:*—Main Road, Vizianagaram.



# THE SOUTH INDIA CO-OPERATIVE INSURANCE SOCIETY, LTD.,

MADRAS.

# ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : మద్రాసు. పోస్టుబాక్సు నెం 182.

(1) సహకారధర్మములమీద స్థాపింపబడినది.

(2) రాజధానిలోని ప్రసిద్ధ సహకారనాయకులచే నడపబడు చున్నది.

(3) రు 100 లు మొదలు రు 5000 లు వరకు పాలసీలు జారీ చేయబడును.

(4) పాలసీదారులే వాటాదారులు.

(5) ప్రీమియము రేట్లు చాల తక్కువ.

(6) ప్రీమియములను రాజధానిలోని కోఆపరేటివు బ్యాంకులలో చెల్లింపవచ్చును.

(7) ఆటోమాటిక్ నాన్ ఫర్ ఫీచరు సౌకర్యముగలదు.

(8) స్త్రీజీవితభీమా యంగీకరింపబడును.

వివరములకు హెడ్డాఫీసునకుగాని, యీక్రింది ఆర్గనైజర్లకుగాని ఏజంట్లకుగాని వ్రాసి తెలిసికొనవచ్చును.

గంజాం ... డి. కృష్ణమూర్తిగారు, ఆర్గనైజరు, మిలిటరీలైన్సు, బరంపురం.

విశాఖపట్టణం ... ఎ. వీరరాజుగారు, మానేజరు, విజయనగరం కోఆపరేటివు సెంట్రలుబ్యాంకి, విశాఖపట్టణం బ్రాంచి, విశాఖపట్టణం.

తూర్పుగోదావరి... పాణంగిపల్లి సత్యనారాయణగారు, ఇన్స్పెక్టరు, రాజమహేంద్రపురం.

పశ్చిమగోదావరి... టి. కుటుంబశాస్త్రిగారు, ఆర్గనైజరు, నిడదవోలు.

స్టా ... జి. రాఘవశర్మగారు, ఛీఫ్ ఏజంటు, గుడ్లవల్లేరు.

ూరు ... ఎ. సుబ్రహ్మణ్యంగారు, ఆర్గనైజరు. 1250. యం. వి. అగ్రహారం, నెల్లూరు.

ంతపురం ... ఎ. నారాయణప్పగారు, ఛీఫ్ ఏజంటు, అనంతపురం.

రి ... యస్. ఆర్. సుబ్రహ్మణ్యముగారు, జిల్లాఆర్గనైజర్, హాస్పేట.



ఆంధ్రభూమి

జూలై
1936

సంపుటము-5
సంచిక-1


1. ఏ. దైవ ఆవతరణ్ రచించబడినది యం. పి. కె. సత్యనారాయణ — 5-8
2. శ్రీ మన్నార జన్మదాత కాళ్ల ... చిన్నబాలలం - గుంటూరు ... — 9-12
3. శ్రీ సదార మెరుగులు - తిరుమల కృష్ణ కామేశ్వరరావు — 13-16
4. ప్రవాసి - శ్రీ సూర్యనారాయణమూర్తి — 17-
5. పిల్లల పుట్టినరోజు ఎవరికి ... సంఘటన? — పి. వెంకయ్యార్ - 18-20
6. చంద్ర సూర్య గ్రహణములు - తెంటు ... నరసింహశాస్త్రి — 21-32
7. రాజేంద్ర ... తత్వం - భావరాజు నరసింహారావు — 33-34
8. ఇంటుడు ... నవ్వు ... - ... —
తిరుమల కృష్ణ విశ్వనాధము — 35-36
9. మన సంస్కృత ... ప్రబంధములు ... —
... — 37-45
10. ఆంధ్రభూమి ప్రశ్నోత్తరములు — 47-48

# డి. రైట్ ఆనరబిల్ యాంతోనీయాడెన్, యం. పి.

(నేటి బ్రిటిషు విదేశాంగమంత్రి)

6015/14

రచయిత:

కె. సత్యనారాయణ, బి. ఏ., బి. యల్.

ఏంథోనీ ఈడెన్ వర్తమానయుగమున ఆంగ్లేయ రాజకీయవేత్తలలో నొకరు. ఆయన వయసిపుడు ముప్పదితొమ్మిదిసంవత్సరములు మాత్రము. ఆయన సుందరముగు ఆకారసంపద, స్ఫుటమైన అంగసౌష్టవము, సునిశితమైన మేధాశక్తియు గలవారు. విశ్వమహాసంగ్రామమున సైనికోద్యోగిగా యుద్ధభూమికరిగి మాతృదేశసేవగావించి ధన్యులైరి. తదనంతరము ఆక్సుఫర్డులో విద్యార్థిగానుండి వన్నెయు వాసియు గాంచిరి.

ఆయన ఈటన్‌లో చదువునపుడు అంత మేధావిగా ఎన్నబడువాడు కాడు, గాని బైబిలుయొక్కయు బైబిలు చరిత్రయొక్కయు విజ్ఞానమునకు పేరుగాంచియుండెను. ఆకారణమున నాదినములలో నతడు మతగురువుగా సేవ సేయునాయని తలచబడుచుండెను. ఈటన్ నందతనిని ప్రాముఖ్యమునకు గొనివచ్చినది పడవనడుపుటయందలి అతని నిరుపమాననైపుణ్యము. యుద్ధకారణముగా నతడు పదునెనిమిది వర్షములకే సైన్యమున చేరియుండనియెడల నతడు ఈటన్ నౌకల పందెములయందు ప్రసిద్ధినొందియుండెడివాడు.

ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయము వీడినదే ఆయన మధ్య నేయవాంతరము లేకుండ ఒకేసారిగా రాజకీయ రంగమునకురికిరి. ఇటు లీయన రాజకీయరంగమున ప్రవేశించుటలో బాల్డ్వినుగారికికూడ నొక చేయుగలదని వదంతి. ఈడెన్ గారి విద్యార్థిదశానంతరము, ఆయన ఒక విందులో బాల్డ్విన్ గారిని సమావేశమగుట తటస్థించినపుడు, బాల్డ్విన్ గా రాయనకాశమును గొని ఈడెన్ గారిని రాజకీయములలో ప్రవేశింప నుత్సాహపరచి యుండవచ్చును.

దీనిసత్యాసత్యము లెటులున్నను ఆవెనువెంటనే ఈడెన్ గారు ఇంగ్లండునం దుత్తరభాగమునందలి యొకప్రదేశమునకు పార్లమెంటరీ అభ్యర్థిగానిలచి ఓడిపోయిరి. కాని యించుమించొక సంవత్సరములోపలనే ఆయన వార్విక్, లెమింగ్ టన్ ప్రదేశములకు కన్సర్వేటివు సభ్యుడుగా పార్లమెంటు సభాప్రవేశము గావించిరి.

ఆనాడాయన పార్లమెంటులో నడుగుపెట్టు సరికి పరిస్థితులన్నియు నాయనకు చాల ననుకూలము గానుండెను. అట్టి అనుకూలరాజకీయ వాతావరణమున నడుగుపెట్టు నదృష్టమున నీడెన్ గారి కెనవచ్చు వారిసంఖ్య చాలస్వల్పమని చెప్పవలెను. డిజ్రాయేలు ప్రధానామాత్యుచేర్చి కూర్చి పెంపొందించిన, సద్వర్తనులును, సద్వంశజులును, మేధాసంపన్నులునైన తమ స్వప్నగతాశయమగు ఆంగ్లేయమహాసామ్రాజ్యప్రధానామాత్యపదవిని సిద్ధింపజేసికొని, ఆంగ్లరాజకీయాకాశమున నక్షత్రములై తేజరిల్లిన యువక సాంప్రదాయమునకు చెందినవాడు ఈడెన్ మహాశయుడు. ఈయనగూడ 1923-వ సంవత్సరమున ఆనాటి పార్లమెంటు భవనమున ప్రభుత్వ ప్రతిపక్షుల వెనుకబల్లలపై నాశీనుడై తన భవిష్యదున్నతినిగూర్చి కలలుగను చుండిరనుట కే సందియమును లేదు. కాని తత్స్వప్నగతాశయము సత్యమగు విషయముమాత్ర మాయనకు కడుదవ్వుగ గాన్పించియుండవలెను.

ఆపరిస్థితిలో పార్లమెంటునందు తనరాజకీయ పక్షమునకు భవిష్యదాశాలతయని యెన్నబడు యీ

డెన్ వంటి ధీశాలి అప్పుడప్పుడు కొన్ని ప్రశ్నలు వైచుట, కొన్ని యుపన్యాసములిచ్చుటదక్క చేయ గలుగునది వేరేమియు లేకుండెను. ఇట్టి తన విధిని యీ డెన్ గారుమాత్రము పట్టుదలతోడను, కుశాగ్ర బుద్ధితోడను నిర్వహించిరి. ఆయన తొలి యుపన్యాసము, వర్తమానకాలమున సకలదేశములదృష్టి నాకర్షించుచున్న వాయువిమానదండయాత్రల గురించియై యుండెను. అందాయన 'నూతనసభ్యుల తొలి యుపన్యాసములయెడ మీరు సర్వదా కనబరచు క్షమాదరములను యీనాతొలియుపన్యాసమునెడగూడ కనబరతురని మిమ్ముల నర్థించుచున్నాను. నాకు పూర్వము మాట్లాడిన సభ్యుడు తాను ముగించివచ్చిన తన స్వల్పయాత్రనే గోరంతలు కొండంతలు చేసియున్నాడు. పైగా వాయువిమానములవాడి ఏదిక్కున నుండి వచ్చునని మనలనే ప్రశ్నించుచున్నాడు. ఏ దిక్కునుండి వచ్చునో నాకు తెలిసిన విషయముగాదు. పైగా అది ప్రస్తుతము మనము చర్చించుచున్న విషయమునుగాదు. సహాయ కార్యదర్శిగారు సంసిద్ధముగానుండుటయననేమి యనియు, సంసిద్ధత సరియగు నాయుధముగాదనియు నుడివిరి. సంసిద్ధత సరియగు నాయుధము కాకపోవచ్చుగాని అసంసిద్ధత అంతకన్న నధమాధమమగు నాయుధమని మాత్రము జ్ఞాపకముంచుకొనవలెను.'' ఈయుపన్యాసము చాల క్లుప్తముగనే యున్నది; కాని ఆకొద్దియు నాయన శాంతముగను, సుస్పష్టముగను భాషించెను.

ఆదేసాయంసమయమున నొక కార్మికసభ్యుడు సభాభవనము ధూమపానమందిరములో, ఈడెన్ గారితో మీరు ఉపన్యాసమునందలి విషయములనుగురించి చాలపట్టుదలగలిగియున్నారేయని పలుకరించెను.

'ఔను, నేను పట్టుదలగనే యున్నాను'' అని వెంటనే జవాబునిచ్చెను. ఆజవాబులోని తీక్షణత అశనిపాతమువలె నాకార్మికసభ్యుని నిరుత్తరునిజేయ, అతడు ఆమందిరమునుండి నెమ్మదిగా వెడలిపోయెను. అందులకని ఈడెన్ గారుమాత్రము ఎల్లపుడును మొరటుగాను, తీవ్రముగాను మాట్లాడుస్వభావము గలవారని తలంచుట పొరబాటు. ఆయన తన రాజకీయ ప్రతిపక్షులతోగూడ చాలమర్యాదగను, సౌమ్యముగను భాషింతురు. కాని ఆయన సహజముగనే మితభాషియు, పైగా ఎవరి నెంతదూరమున నుంచవలయునో చక్కగ నెరింగిన విచక్షణుడును.

పార్లమెంటు సభ్యుడైన రెండుసంవత్సరములకు ఆయన బ్రిటీషు ప్రతినిధులతో సామ్రాజ్యపర్యటన మొనరించెను. ఆసమయముననే ఆస్ట్రేలియాలో జరిగిన అఖిలసామ్రాజ్యపత్రికాసమావేశమున కరిగెను.

ఈడెన్ గారు 'ఉష్ణరాజ్యములు' (ప్లేసెస్ ఇన్ ది సన్) అను పేరుతో నొక చిన్న గ్రంథమును, తమ పర్యటనమున తాముగమనించిన విషయములను చర్చించుచు వ్రాసి ప్రచురించిరి. ఆగ్రంథమునుండి యీదిగువ నుదాహరింపబడిన వాక్యములవలని కొంతవరకు గ్రంథకర్తయొక్క వ్యక్తిగత రాజకీయ విశ్వాసములు వెల్లడియగునట్లుగానుపించును. ఈగ్రంథపఠనము వలన, ఆదినములలో నీ గ్రంథరచయిత, పార్లమెంటరీ సంస్థల యుపయోగములందు పరిపూర్ణవిశ్వాసము గలిగియుండెనాయను సందియము తప్పక వొడమును. ఏదైనగానిందు ఈడెన్ గారు, నూజీలాండులో తామువిన్న పార్లమెంటు చర్చను వర్ణించుచు వ్రాసిన వాక్యము లివి: ''మనము కనులుమూసికొని వెనుకకు జేరబడినయెడల, ప్రభుత్వపక్షమువా రధికారమునకు వచ్చినవెనుక తాము ప్రతిపక్షులుగానున్నపుడు బోధించిన సూత్రముల నాచరణలోనికి గొనివచ్చుటలో నెటుల విఫలులైనదియు, ప్రతిపక్షుల ఆసనములనుండి ప్రభుత్వాసనములకు మారినంతనే వారి ఆశయములు, అభిప్రాయములు నెటుల మార్పుగన్నదియు, ప్రతిపక్షు లధిక్షేపించుట విననగును. ప్రభుత్వపక్షమువారు వెంటనేలేచి మీరుమాత్ర మధికారమునున్నపుడేమి యొనర్పగలిగితిరని ప్రతిపక్షుల నుపాలంభించుటగూడ విననగును. అంతియగాక ప్రభుత్వపక్షము తమ చర్యలను సమర్థించుకొనుటయు తమరేవిషయమున నెటుల విఫలులైనను, అధికారమునున్నయపుడు దానంతమేలుగూడ నాచరింపలేని ప్రతిపక్షులు తమ్మధిక్షేపింప

వర్షాలు గారనియు, వారు పలుకుచుండుటగూడ గన వగును. దీనితో ప్రభుత్వపక్షములవారి ఆననముల హాసరేఖలంకురించును. ఈకథనంతయు నాకర్ణించుచున్న ఆంగ్లప్రేక్షకుని మోముగూడ హాసప్రపూర్ణమగు. ఈ శబ్దజాలమంతయు నతనికిదివర కెచటనో వినినదాని ప్రతిధ్వనివలె దోచును. ఏ పదివేల మైళ్ళ దూరముననో నతడట్టిది వినినటుల తలంచును. ఆచటి ఆశయములును, సిద్ధాంతములు నే యింతదవ్వేతెంచి యిట నివాసమేర్పరచుకొనుట కతడబ్బుర పడును."

శాల్డ్వెనుగా రీయుద్గ్రంథమున కుపోద్ఘాతము వ్రాసిరి: అందు వారు ఈడెన్‌గారు చాల సూక్ష్మగ్రాహులనియు, నెద్దియైన సవిమర్శదృష్టి నాలోకింతురనియు నభినందించిరి. అదే సందర్భమున వారు 'మన మెల్లరము యీడెన్‌గారి విమర్శనలతోడను, వారి యభిప్రాయములతోడను సర్వత్ర నేకీభవింపక పోవచ్చును' అని వ్రాసియుండిరి. ప్రాయశః యీవాక్యము వ్రాయునపుడు, శాల్డ్వెనుగారు, పైనుదాహరించిన యీడెనుగారి గ్రంథభాగమును మనమునం దిడికొని యుండవచ్చును.

ఈడెనుగారు తమ పర్యటనమునుండి తిరిగివచ్చు సరికి, నిట, ఆయునవధవిష్యద్భాగ్యోన్నతికి ప్రథమ సోపాన మమర్చబడియున్నది. అది యెటులన, తమ పక్షము అధికారములోనికి వచ్చుటయు, శాల్డ్విను గారు ప్రధానామాత్యులగుటయు అసమయముననే సంభవించెను. యీడెనుగారు ప్రభుత్వమున విదేశాంగ మంత్రియగు సర్ ఆస్టిను ఛాంబర్లేనుగారికి పార్లమెంటరీ ప్రత్యేక కార్యదర్శిగా నియమింపబడిరి.

ఆయనయందిమిడియున్న కార్యనిర్వాహక శక్తి అద్భుతము. ఆయన రాత్రియంతయు మేలుకొని మరునాడు తానుపన్యసింపవలసిన విషయముల నతిశ్రద్ధతో తయారుగావించుకొని మరునాడుదయమున, సభాభవనమునకు రాత్రియంతయు సుఖనిద్రగాంచిన వానివలె ప్రసన్నవదనముతో నేతెంచును.

1929 వ సంవత్సరమున వారిపక్షమధికారమును గోలుపోవుటయేగాక, తిరిగి చాలకాలమువరకధికారమునకు వచ్చుటుల గాన్పింపలేదు. కాని పరిస్థితులు శీఘ్రముగనే మారి మరియొకసారి యీయన ప్రభుత్వపక్షాసనముల నలంకరించెను. ఈసారి యీయన కాలిడినది 1981 వ సంవత్సరములో నేర్పడిన జాతీయ ప్రభుత్వమున. ఈప్రభుత్వములో నీడెనుగారు విదేశాంగసహాయకార్యదర్శిగా నియమింపబడిరి. యీపర్యాయమీయన మంత్రిపదవి కొక్కసోపానము మాత్రము దిగువనుండిరి. యీ ఉద్యోగమైన వెనుకనే ఆయన నామము ఆంగ్లజన సామాన్యమునకును సకల ప్రపంచమునకును తెలియవచ్చినది.

యూరపుఖండమునకు, రాజకీయసంబంధమైన రాయభారములలో తరచు వెళ్లుచుండుటచేత, ఇంచుమించు ప్రతిదినమును ఆయనపేరు పత్రికల నలంకరించుచుండెను. ఆదినములలోనే ఆయన రాజకీయ జీవితము సర్వాంగసౌష్టవముగ రూపనును గైకొనెనని నుడువవచ్చును. ఆకాలముననే ఆయన విదేశాంగ వ్యవహారములయందు, రాయభారముల నతిసమర్థతతో నిర్వహింపగల నిపుణుడని నిర్ధారణయైనది.

ఉత్తర దక్షిణ ధృవములంత యంతరముగల ఐరోపీయరాజ్య నియంతలిరువురు—వేరెవ్వరును గారు, హిట్లరు, స్టాలినులు—ఇరువురునుగూడ నీడెనుగారి యెడల సదభిప్రాయము నే వెల్లడించిరి. యీడెను గారు నిర్వహించిన రాయభారములలో కఠినతమమైనది, మాస్కో రాయభారము. మాస్కోలో ప్రభుత్వాధికారమున నడుపబడు వార్తాపత్రికలు పెక్కు. అవి ప్రభుత్వమునోటినుండి ఒక్కమాట వెలువడినంతనే యీడెనుగారి రాయబారకార్యక్రమమును సంపూర్ణముగ విఫలముగావింప సమర్థములై యున్నవి. అవసరమైనచో ప్రభుత్వేతర స్వతంత్రపత్రికలుగూడ అందుకు సంసిద్ధము.

ఈ యగ్నిపరీక్షనుండి ఈడెనుగారు విజయవంతులై వెలువడిరి. వీరు మాస్కోకేగిన సమయముననే, రష్యాలో అయిదు సంవత్సరములుగా నిర్మింపబడుచున్న భూగర్భాంతరమగు రైలుదారి పూర్తిగావింప

బడెను. సోవియట్ ప్రభుత్వము వారి అతిథిగానున్న ఈడెన్ గారు అరైలు మార్గముపై ప్రయాణమొనరించిన ప్రథములలో నొకరు. ఆరైలుమార్గము కడపటి స్టేషనుకు ఆయన గౌరవార్థముగా నీడెను అనునామ మొసంగబడెను. ఈడెనుగారు ఆరోజులలో విదేశాంగ వ్యవహారములలో వహించినంత ప్రాముఖ్యత మరియే యితర పార్లమెంటరీ విదేశాంగసహాయ కార్యదర్శియు తత్పూర్వముగాని, తదనంతరముగాని వహించియుండలేదు. ఆయన పక్షమునందలి వారనేకులు ఆయనను విదేశాంగ మంత్రిగ నొనరింపవలెనని పట్టుబట్టియుండిరి. వారికోరికయు పట్టుదలయు నధికమగుచు రాగా, ప్రభుత్వ మట్టికోరికను పాటింపక తప్పినదిగాదు. వారికోర్కెలను సఫలముగావించుటకు ప్రభుత్వమేదియో యొక విధానమవలంబింపవలసి వచ్చెను. కాని అప్పుడవలంబించిన విధానము మాత్ర మంత సమంజసమైనదిగ కనుపట్టదు. ఆసమయమున వారుగావించిన ఏర్పాటేమన సర్ శామ్యూల్ హోరు గారిని విదేశాంగమంత్రిగను, యీడెనుగారిని జాతి సమితి మంత్రిగను నియమించిరి. తత్ఫలితముగ విదేశాంగ వ్యవహారములలో ద్వంద్వాధికార మేర్పడినది. కాని యిట్టి విధానము చిరకాలము సాగునట్టిదికాదు. యీవిధాన మెటు అంతమొందినదియు వర్ణించుగాథ నొక పెద్దగ్రంథముగ వ్రాయవచ్చునుగాని యీవ్యాస మీడెనుగారిని గురించినదగుట కొద్దిలో నాకథ ముగించవలెను.

సర్ శామ్యూల్ హోరుగారు జాతిసమితి తీర్మానము ననుసరించి బ్రిటిషు, ఫ్రాంసు దేశములు, సమితికి, అబిసీనియాకు, ఇటలీకి, సంధివిషయమై యేయే షరతుల సూచింపగలవో, తీర్మానించుటకు, లావెల్ గారితో సంప్రతింప పారిసునగరమున కంపబడిరి. హోరుగారు, లావెలుగారును యీసంధిషరతులను గురించి ఏకాభిప్రాయమునకు వచ్చిరిగాని, యీషరతులు బయలుపడినంతనే వాటిని ఖండించుచు మహత్తరాందోళనము బయలుదేరెను. తత్ఫలితముగ ప్రభుత్వమునకే చిక్కువచ్చునటుల గాన్పింప బాల్డ్విను మంత్రి యాంగ్లదేశ మాషరతుల నంగీకరింపజాలదని పార్లమెంటులో స్పష్టముగా నొప్పుకొనిరి. దానితో హోరుగారు తమపదవికి రాజీనామానిచ్చుటయు, వెంటనే యీడెనుగారాయనస్థానే విదేశాంగమంత్రిగ నియమింపబడుటయు, సమితిమంత్రిపదవి రద్దుచేయబడుటయు జరిగినవి.

ఉద్యోగవేళానంతరము, ఆయన గృహమునందు భార్యతోడను, ఇరువురు పుత్రులతోడను సాధారణముగ కాలముగడుపుచుందురు. ఆయనకు పరిచయు లసంఖ్యాకులుగలరు. కాని సన్నిహితస్నేహితులు మిక్కిలి కొద్దిమందియని చెప్పవచ్చును. పార్లమెంటు సమావేశమైనపుడు, ప్రతిరాత్రియు నాయన స్నేహితులతో నచటనే భోజనము చేతురు. కాని యితర సమయములయం దాయన గృహమునగాని, సభాభవనమునగాని ఏకాంతముగను, శాంతముగను భుజించుట కిచ్చగింతురు.

ఆయన గోల్ఫు, టెన్నీసు యాటల నాడగలరు. కాని వారికాల మమూల్యమగుటచే నేయాట నాడుటకుగాగి వారికి తీరదు. ఆయన సమితిమంత్రిగా విదేశాంగకార్యాలయమున కేగునపుడు ఎపుడైన నాడుదమను వాంఛతో గోల్ఫుకర్రలను దెచ్చెను. కాలము జరిగిపోవుచున్నను యీగోల్ఫుకర్రలసంచి యీకార్యాలయమునమూల నటులనే నిలిచిపోయెను. తరువాత నొకస్నేహితు డవి ఎరువు తీసుక వెళ్ళి తిరిగి వాటి నాయన గృహమున కప్పగించెను.

ఆయనలో గమనింపదగిన మరొక ముఖ్యవిషయ మేమనగా, నాయన వ్యంగ్యచిత్రకారులకు కొకంతట కొరుకుడుపడరు. ఆయన వేషభాషలలో నొక సామాన్యమైన యాంగ్లేయయువకునివలె నుందురు. సామాన్యమైన దుస్తులయినను వారువాటిని చాల నీటుగ ధరింతురు. ఆయన యాకారమునకాని, స్వభావమునకాని, వేషధారణమునకాని వైచిత్ర్యమేమియును గనుపింపదు. కనుకనే యీయన వ్యంగ్యచిత్రమును సృష్టింపవలెనన్న చిత్రకారు డతి నిపుణుడును, మేధాశాలియునై యుండవలెను.

# సామ్యవాదజన్మదాత కార్లమార్క్సు జీవితము

రచయిత:

గుంటుపల్లి రాజగోపాలము

"ఈ సంవత్సరము (1852) ఈస్టరుదినాల్లో మా చిన్న పుత్రికరైన ఫ్రాంసిక భయంకరమైన కంఠమాల రోగముతో బాధపడిచనిపోయింది. బాలిక చాలదినాలవరకు రోగముతో బాధపడింది. మేము దరిద్రతాచరమావస్థలో ఉన్నప్పుడు ఫ్రాంసిక చనిపోయింది. మా జర్మను సోదరులు మాకు సహాయముచేయలేకపోతూవుండిరి. ఆత్మవేదనతో దుఃఖితురాలనయిన నేను ఒక ఫ్రెంచిదేశీయునికడకు సహాయమునకై వెళ్ళాను. ఈ ఫ్రెంచిదేశీయుడు మాయింటికెదురుగానె ఉంటున్నాడు. తరచుగా మాయింటికి వస్తూండేవాడు. నేను వాని కీచయనీయదశను విన్నవించితిని. అతను సహానుభూతి చూపిస్తూ నాకు రెండుపౌండ్లిచ్చెను. ఈ ధనముతో మేము ఫ్రాంసికకు శవవస్త్రాన్ని కొన్నాము. ఆవస్త్రాన్ని కప్పుకొని ఫ్రాంసిక సమాధిలో శాశ్వతనిద్ర చెందింది." ఈస్వల్పాంశము సామ్యవాదులనాయకుడని చెప్పబడుతూవున్న వాని భార్య జీవితకథలోనిది. ఆనాయకుని పేరు కార్లమార్క్సు.

కార్లమార్క్సు 1818 సంవత్సరములో జర్మనీలోని ఒక చిన్నగ్రామములో జన్మించాడు. ఈయన తల్లి యహూదిజాతికి చెందినది. అయినను ఆమె క్రైస్తుమతాన్ని స్వీకరించి ఒక వకీలును వివాహమాడింది. కార్లమార్క్సు యీవకీలుపుత్రుడు. తండ్రి కార్లమార్క్సును తత్త్వజ్ఞానశాస్త్రమును, చట్టశాస్త్రమును చదివించడానికై బర్లిన్ విశ్వవిద్యాలయానికి పంపించాడు. కాని కార్లమార్క్సుకు యీ శాస్త్రంలో రుచి కలుగలేదు. కొన్నాళ్లు కవిత్వానికై ప్రయత్నించాడు. తరువాత తత్త్వజ్ఞానశాస్త్రాన్ని చదువ నారంభించాడు. సుప్రసిద్ధ పండితుడైన హేగలుయొక్క అనుయాయుడయ్యాడు. హేగలు రచించిన గ్రంథాలనేకదృష్టితో పఠించాడు. వారిసిద్ధాంతాలు రుచింపమి తిరస్కరించాడు. తండ్రి అనేకపర్యాయములు ఉత్తరములు వ్రాశాడు. కాని మనోవృత్తి కించిత్తయినను పరివర్తనము కాలేదు. కార్లమార్క్సు డాక్టరీడిగ్రీ పొందడానికి సిద్ధంగాఉన్న సమయానికే గొప్ప రాజనీతిజ్ఞుడైనాడు. డాక్టరీబిరుదు పొందబోయేముందు ఒక లేఖను వ్రాశాడు. దానిని చదివినపిదప డిగ్రీఆశ వదలుకొనేటంత ఘాటుగావుందని చదివినవారికి తెలియకపోదు.

1843 సంవత్సరములో కార్లమార్క్సు ఒక సుందరయువతిని పెండ్లాడెను. ఈయువతి ఒక ధనవంతుల కుటుంబానికి చెందినది. ఈమె ధనాఢ్యుని ప్రేమపాత్రురాలు కావడానికంటె నిర్ధనుడైనను, గుణవంతుడైన గ్రాడ్యుయేటు కార్లమార్క్సు సహచారిణి కావడమే శ్రేయస్కరమని తలంచింది. ఈ యువతి కార్లమార్క్సు వైవాహికజీవితాన్ని ఆనందదాయకముగా చేసింది. అనేకవిపత్సమయాల్లో కార్లమార్క్సు తన భార్యవల్ల ఉచితపరామర్శ సాహాయాలను పొందుతూండేవాడు. 1842 లో కార్లమార్క్సు తనరాజనీతిని ప్రకటించాడు. ఆసమయంలో జర్మనీస్థితి చాలా నీచంగావుంది. స్వేచ్ఛాచారులైన చక్రవర్తుల వత్తిడి ఉంటుండేది. కాని ప్రజలలో సామ్యవాదభావము అల్లుకుంది. తత్కా

లీన శాసనప్రణాళికను నిరోధించ మొదలుపెట్టారు. ప్రజలు యీవ్యాసాన్నిచూచి కార్లమార్క్సును "రహేనిష్ జీటింగు" అను పత్రికాసంపాదకునిగా చేశారు. పత్రికాసంపాదకుడైన తరువాత కార్ల మార్క్సు సర్కారుకు వ్యతిరేకంగా గొప్పగొప్ప వ్యాసాలను పత్రికలో ప్రకటించాడు. వానిని చూచుటతోడనే ప్రభుత్వమువా రుగ్రులయ్యారు. పోలీసులు వెంటబడినారు. స్వదేశములోనుండి తగినంత సేవ చేయలేనని తలచాడు. ఇందువల్ల పారిసుకు వెళ్లాడు. పారిసు ఆసమయంలో విజ్ఞానము, కళా, స్వతంత్రోపాసకులతో యాత్రాస్థానముగా తలువ బడుతూవుంది. పారిసువచ్చి జర్మనిరాజనీతిని తన ధ్యానంలో వున్నతస్థానాన్నుంచి "ఫేర్ వర్ట్స" అనే పత్రికను స్థాపించాడు. ఈపత్రికలో 'ప్రజా' రాజతంత్రసమాచారములను ప్రకటించేవాడు. ప్రశా సర్కారు, ఫ్రెంచి చక్రవర్తిఆయిన "లుయీఫీలిప్పు"కు ఈ పత్రికను నాశనము చెయ్యాలని కబురుపంపింది. 1845 జనవరిలో ఫ్రెంచిమంత్రి గీజెరోమార్క్సు రాజుగారి ఆజ్ఞతో కార్లమార్క్సును సకుటుంబసహితంగా వెళ్ళగొట్టించాడు.

ఫ్రాంసు రాజ్యాన్నుంచి బయలుదేరిన తరువాత కార్లమార్క్సు బ్రుసేల్సు వెళ్ళాడు. అచ్చట జర్మనీ వ్యాపారులతోను సామ్యవాదులతోను కలుసుకున్నాడు. జర్మని కూలీలసంఘాన్ని స్థాపించాడు. 'డ్యూట్చి బ్రుస్సెల్లర్ జీటిగ్' అనే పేరుగల పత్రికను ఆరంభించాడు. ఈపత్రిక జర్మనీనుండి తరుమగొట్టబడిన వ్యక్తులనుగురించి తరుచుగా వ్రాస్తుండేది. కూలీలకు అర్థశాస్త్రవిద్యనిచ్చే వ్యాసాలను అచ్చువేసేవాడు. ఫ్రాంసు, జర్మనీ ఉత్తమనాయకులకు ఈపత్రిక చాల వ్యవహారమును జరిపింది. సామ్యవాదులలో చెల్లాచెదరైన శక్తులను ఐక్యపరచింది. లండనులోవున్న "జర్మను కమ్యూనిస్టుక్లబ్" యొక్క ప్రధానకార్యాలయము బ్రుసేల్సుకు మార్చబడింది. కొద్దిదినాల తరువాత "కమ్యూనిస్టులీగ్" నొకదానిని స్థాపించాడు.

1848 ఫిబ్రవరి 24 కు సామ్యవాదులకు సూచనావళి అచ్చయివచ్చింది. దీనికితోడుగా పారిసులో విప్లవాగ్ని చెలరేగింది. ఫ్రెంచిశాసకుడైన లుయీఫిలిప్పు వేషముమార్చుకొని కాలికి బుద్ధిచెప్పాడు. మంత్రియైన గీజోకు విదేశాలకు వెళ్ళి శరణుతీసికొనవలసివచ్చింది. ఆస్థాయిసర్కారు యేర్పడింది. ప్రజాతంత్రఘోషణ చేయబడింది. జర్మనీశాసకులు కార్ల మార్క్సును బ్రుసేల్సునుండి వెడలగొట్టాలని, తలుస్తూవున్నారు. 1848 లో బెల్జియం కూలీలలో సామ్యవాదము చాలతీవ్రంగా ప్రాకిపోయింది. దాని వల్ల బెల్జియం ప్రభుత్వము చాల భయపడింది. మార్క్సు అరెస్టుచేయబడ్డాడు. వెంటనే బెల్జియం నుండి వెళ్ళిపోడానికి ఆజ్ఞ యియ్యబడింది.

కార్లమార్క్సు మరల జర్మనీ తిరిగి వచ్చాడు. కొన్నాళ్ళవరకు పారిస్‌లోవుండి జర్మనీలోని కోలన్ అనే తావున "రహేనిష్ గజెట్" అను పత్రికను ప్రకటింపజేశాడు. 1849 ఫిబ్రవరి 7-వ తారీఖుకు మార్క్సుపై రాజద్రోహపు అభియోగాన్ని మోపారు. కాని నిర్దోషులని నిశ్చయింపబడి విముక్తిగాంచబడ్డాడు. ఫిబ్రవరి 9 కి మరల యింకొకవిషయంలో యిలాగే జరిగింది. దీనిలోకూడ విముక్తిగావింపబడినాడు. ఈసంవత్సరములోనే డ్రెస్డను రాయిను ప్రాంతాల్లో విప్లవము జరిగింది. ప్రశాసర్కారు కార్లమార్క్సుయొక్క 'రహేనిష్ గజెటు' వున్నంత కాలము శాంతి యేర్పడదని తలచింది. మే 19 తేదీని ప్రభుత్వాజ్ఞచే బహిష్కారముచేయబడింది. పత్రికా అంతిమాంకములో "సెలవు" అనే శీర్షికమీద కవిత్వము ప్రకటనమైనది. దానిని చదివి పాఠకులు చకితులయ్యారు.

కార్లమార్క్సు జీవితములో సుఖశాంతుల నేవి లేనేలేవు. గజెట్ బహిష్కరింపబడిన తరువాత జన్మభూమిని విడిచాడు. మొదట పారిస్ వెళ్లాడు. అచ్చట చాల ఆపదలను అనుభవించవలసి వచ్చింది.

వాటిలో కొన్నిటిని ఆయన ధర్మపత్ని వ్రాసింది. ఒకచోట యిలావుంది "ఒక నెలవరకు మేము పారిస్‌లో వున్నాము. ఇచ్చట మాకు ఆశ్రయమే లేక పోయెను. ఒకరోజున ప్రాతఃకాలము భయంకరాకారముగల ఒక సార్జెంటువచ్చి 24 గంటలలో పారిస్‌నుంచి వెళ్లాలని ఆజ్ఞాపించాడు. ఇంటిలో వున్న స్వల్పసామగ్రితో మేము లండను ప్రయాణమైతిమి."

కార్లమార్క్సు జీవితాన్ని వ్రాసిన మిస్టర్. జె. స్పార్గో, మార్క్సు లండనుయాత్ర దరిద్రదేవతాహ్వానమని వ్రాశాడు. అచ్చట వారు కడుపునిండ భోజనముచేసి యెరుగరు. అప్పుడప్పుడు తమభాగపు రొట్టెలు పిల్లలకు యివ్వవలసివస్తూంటేది. దుఃఖములో పీడింపబడుతూ ఉన్నప్పటికి మార్క్సు యెప్పుడును అధీరుడు కాలేదు. ఆకలిచే పీడింపబడుతూ ఉన్నప్పటికి బ్రిటీషు మ్యూజియంకు వెళ్ళి అధ్యయనం చేస్తూఉండేవాడు. అప్పటిలో పత్రికలకు వ్యాసములు వ్రాసి తనజీవితాన్ని గడపవలసివచ్చింది. దరిద్రతావిముక్తిపొందడానికై ఒకసారి రైల్వేడిపార్టుమెంటులో ఒకక్లర్కు పదవికి అప్లికేషను పెట్టుకున్నాడు. కాని హస్తాక్షరములు సరిగాలేనందువల్ల అది స్వీకరింపబడలేదు. జర్మనీకుప్రసిద్ధదార్శనికుడును, విద్వాంసుడును, లేఖకుడువయిన కార్లమార్క్సు రెండుగదులను అద్దెకుతీసికొని ఉండెను. ఈ స్థలానికే వచ్చి గొప్పగొప్ప రాజనీతిజ్ఞులు పరామర్శ చేస్తూండేవారు. అప్పుడప్పుడు కార్లమార్క్సు ఈ గదుల అద్దెనే సమయానికి యివ్వలేక పోతూఉండేవాడు. మార్క్సుపత్ని మరొకచోట యిలా వ్రాసింది. "రహేనిష్‌గజెట్ పత్రిక ప్రభుత్వాజ్ఞచే బహిష్కరించేటప్పుడు ప్రెస్సులోని ఉద్యోగస్థులకు వేతనము చెల్లించుటతో మావద్దనున్న స్వల్పధనము ఖర్చుయిపోయింది. నేను యింటిఖర్చుకుగాను ఫ్రాంకుఫోర్టులో వెండిపాత్రను తాకట్టుపెట్టితిని. కోలోనులో ఉన్న సామానును అమ్మివేసితిని. లండనులో మేము 42డాలర్లు చెల్లించవలసిఉంది. ముగ్గురుబిడ్డలు పుట్టారు. 4-వ బిడ్డ పుట్టడానికి సిద్ధమైయుండెను. నేను చలివల్ల వ్యాకులురైన బిడ్డలను కౌగలించుకొని నేలమీద పరుంటిని. మావద్దనున్న ధనము ఖర్చయి పోయింది. నేను దుర్దినాలనుగురించి విచారించడములో మగ్నురాలనయి యుంటిని. ఈసమయంలో ఇంటియజమానివచ్చి అద్దెకై వత్తిడిచేసినాడు. అప్పుడు మావద్ద ఒకదమ్మిడీకూడ లేకపోయెను. యింటి యజమాని యిల్లు ఖాళీచేయమని చెప్పాడు. మరునాడు తీవ్రమయిన వర్షముకురియుచుండెను. తీవ్రమయిన చలివుండెను. అటువంటి సమయములో నాముగ్గురు అబోధబాలకులను యింటిలోనుంచి తీసికొని బయటికి బయలుదేరవలసివచ్చింది. మాసామాను యింటిబయటకు తీసివేయబడింది. మార్క్సు ఒకబండి కట్టించుకొని గదిని వెదకడానికి వెళ్లాడు. మేము యీవిపత్తులవల్ల వ్యాకులపడలేదు. నేను నన్ను అదృష్టవంతురాలనుగా తలుస్తూఉండేదానను. ఎందుకన అనేక విపత్తులను యెదుర్కొన్నప్పటికి నాప్రాణాధారమైన మార్క్సు నావెంట నేవుండెను."

మార్క్సు లండనులో బీదతనములో దినాలు గడిపేసమయములో అప్పుడప్పుడు 20 మొదలుకొని 50 వంతుల వడ్డీతో అప్పుతీసికొంటూఉండేవాడు. మార్క్సుపత్నివద్ద వెండిచంచాలు ఉండెను. మార్క్సు యీ చంచాలను అమ్మడానికి బజారుకు వెళ్లాడు. చంచాలమీద "హౌస్ ఆవ్ ఆర్గిల్" రాచకుటుంబానికి చెందిన ముద్రవుంది. దుకాణదారునికి మార్క్సుమీద అనుమానంకలిగింది. అతను మార్క్సును పోలీసువాళ్ళకు ఒప్పగించాడు. అనేక ప్రయత్నాలు చేసినతరువాత మార్క్సు వదలించుకొగలిగాడు. లండనులో అతిబీదతనంలో ఉండి కూలీల సభలో ఉపన్యసించడానికి యెప్పుడు ఒకదమ్మిడి కూడ తీసికొనలేదు. ఆయన బీదలసేవనే తన ధర్మంగా తలచాడు. జర్మనీమంత్రి బిస్మార్కు మార్క్సును తనపక్షంలోనికి యేవిధంగానైనా రప్పించాలని తలుస్తుండేవాడు. మార్క్సుకు బూచరు అనే మిత్రుడు ఉండేవాడు. అతను మొదట కూలీల పక్ష

పాతి. తరువాత సర్కారువారూపించిన ఆశలకు లొంగిపోయాడు. బూచరు మార్క్సుకు ఒకసారి ప్రభుత్వ పక్షాన ఒకవ్యాసమువ్రాసి ధనముపొందమని, సలహా వ్రాశాడు. ఇది జర్మనీమంత్రి బిస్మార్క్సు బూచరుల కుట్ర. కాని మార్క్సు తన సిద్ధాంతాలనుంచి కొంచెముకూడ మారలేదు. ఆయన ఆకలిచే చావడానికి సిద్ధంగావున్నాడు, కాని కూలీలపక్షాన్నుంచి విడిపోవడానికి యిష్టపడలేదు. కూలీలహితంకోసము 1864 లో కార్లమార్క్సు "ఇంటర్‌నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషను" అనేపేరుతో ఒక సంస్థను స్థాపించాడు. 1881 సంవత్సరములో మార్క్సు సహచారిణి జేనీ చనిపోయింది. భార్యావియోగమువల్ల దుఃఖితుడైన మార్క్సు పడకకుర్చీమీద పండుకొని యీప్రపంచాన్నివీడి 1883 సంవత్సరములో పరలోకయాత్ర చేశాడు. హైగేట్ సమాధిస్థలములో "మార్క్సు" ఆయనభార్య "జేనీ" చిరశాంతియుతులయ్యారు. తమజీవితమంతా యీ వీరాత్మలు రెండును పూంజీవాదముతో యుద్ధముచేస్తూ వుండినవి. ఈ ప్రపంచములో సామ్యవాదమనే పేరున్నంతవరకు ప్రజలు అతిశ్రద్ధతో, ప్రేమతో, కార్లమార్క్సు జేనీపేర్లు తలుస్తూనే వుంటారు.

అట్టి ధన్యుల జీవితాలు అతిపవిత్రాలు. చిరస్మరణీయాలు. ఇటువంటి వీరుల జీవితాలు చదివి పాఠకులు వారిమాదిరిగా ఆత్మలు దేశానికర్పించి ధన్యులుకావాలి. అప్పుడే దేశం ధన్యమవుతుంది. తాము ధన్యులవుతారు.

భారతదేశ సంస్థల ప్రోత్సహింపుడు

సల్పప్రీమియములు | ప్రత్యేక సౌకర్యములు | ఆధునిక పద్ధతులు.

1. 'ఏ' మొదలు 'జడ్' వరకుగల స్కీము, 2. బిడ్డల విద్యావివాహముల స్కీము, 3. సమిష్టి జీవితభీమా, 4 స్త్రీలభీమా, 5. యావజ్జీవితపు పింఛను ఏర్పాటు, 6. భార్యాభర్తల జాయింటు లైఫ్‌స్కీము ప్రత్యేకసౌకర్యము.

అదియు నిదియు అననేల? వీరువారననేల? ఎల్లరకును అందుబాటులోనున్న జీవిత భీమాపాలసీని పొంది మీపోష్యవర్గమును పోషింపుడు.

కంపెనీ ఆర్థికస్థితి గాంచనగును.
గవర్నమెంటు సెక్యూరిటీ రు 2 లక్షలు.
జీవితమూలనిధి రు 6 ,,
చెల్లించిన క్లెయిములు రు 14 ,,
1933-34 లో చేసిన వ్యాపారము రు 35 ,,

ధారాళమైన కమీషన్, వేతనములపై పలుకుబడి గల ఏజెంట్లు కావలెను.
ఇట్టి విశేషసౌకర్యములు కలవు కాన నేడే వివరములకు వ్రాయండి
సూపరింటెండెంటు
ది వీనస్ అస్యూరెన్సు కంపెనీ, (ఢిల్లీ)
The Venus Assurance Company Ltd., Delhi.
బ్రాంచి ఆఫీస్ : 22, సెకండులైను బీచ్, మదరాసు.
లేక మీకు సమీపమునగల ఏ బ్రాంచి ఆఫీసుకైన వ్రాసి తెలిసికోనుడు.

# కోపదారి మొగుడు

రచయిత:

వేదుమళ్ళ కామేశ్వరరావు, బి.ఏ., బి.ఇడి.

[ఇందువచ్చు పాత్రలు : శంకరశాస్త్రి స్కూళ్ళ డిప్టీఇనస్పెక్టరు—చిట్టెమ్మ అతని భార్య - ఆదెమ్మ అతని తల్లి - గోపాలరావు అతని సవతిఅన్నకొడుకు - జగన్నాధము అతని మేనమామ :]

౧

[శంకరశాస్త్రి, ఒకపెద్దమనిషి, గోపాలరావూ భోజనముచేస్తూవుంటారు—చిట్టెమ్మ చారు వెండిగిన్నెలోపోసి శంకరశాస్త్రి విస్తరిదగ్గర పెట్టును—శంకరశాస్త్రి చారు రుచి చూచును.]

శంకరశాస్త్రి—ఉప్పు ఇంట్లోలేదా యేమిటి? అయిపోతే లెమ్మని యేడవరాదూ? ఇంతమంది బంట్రోతులు తగలడుతూవుంటే, ఆమాత్రం చెప్పి తెప్పించలేక పోయావేం.

చిట్టెమ్మ—(మెల్లిగా) ఇంట్లో ఉప్పులేకేం బుట్టెడు ఉప్పుంది.

శంక—అయితే - ఉప్పుంటే యిలా తగలేశావూ చారు. నీఅమ్మకడుపు మాడ. (వెండిగిన్నె తన్నును.)

పెద్దమనిషి—అంత కోప్పడకండీ. పొరపాటు.

శంక—పొరపాటేమిటి దాని పిండం.

గోపాలరావు—నాకు చారుపొయ్యి, (చిట్టెమ్మ చారువడ్డించును, గోపాలరావు రుచిచూచును.)

చిట్టె—ఎలాగుంది ?

గోపా—(ఊరుకుండును)

శంక—ఎలాగుంది. నీశార్ధంలాగుంది, నీపిండాకుడులాగుంది. (కొట్టడానికి లేవబోతూవుంటే పెద్దమనిషి పట్టుకుని ఆపును.)

పెద్ద—కోప్పడకండి, కోప్పడకండి. ఏదో పొరపాటు.

శంక—పొరపాటా దీన్ని తగలెయ్యడం. (కంచెంబు నీళ్ళు చిట్టెమ్మమీద వంచును.)

పెద్ద—ఎంతపని!

గోపా—(తనలో) చారు కేంలోటొచ్చింది. ఈయన మొహం. నామట్టుకు బాగా నేవుంది.

శంక—(పెద్దమనిషితో) ఒక్కచారు మాటే చెప్పావనుకున్నారేమిటి? కూర ఎలా తగలేసిందో చూడండి? ఇప్పటికి లక్షాయాభైసార్లు చెప్పాను తిన్నగా వంటచేసి తగలెయ్ అని. ఇంకా ఎన్నిసార్లు చెప్పేది? చెప్పిచెప్పి నోరు పడిపోతూంది...... ఇప్పుడుకాదు నీపని.

పెద్ద—(తనలో) కూర కేం లోటొచ్చింది! నామట్టుకు బాగా నేవుందే!

శంక—ఇంత మజ్జిగ తగలెయ్యి. ఈ వెధవచారు ఆయనకుకూడా పోసి ఏడవాలేమిటి? మరెప్పుడూ మనింటికి రాడాబ్రాహ్మడు.

పెద్ద—ఎంతమాటన్నారు! (చిట్టెమ్మ మజ్జిగ వడ్డించును.)

శంక—అవతల చెంబులో నీళ్లెడిసేవా లేదా?

చిట్టె—(మెల్లిగా) పెట్టాను.

శంక—ఏడిశావు. గట్టిగా యేడవరాదూ? గొంతుగంతా ఏ యేట్లో కలిసిపోయింది? ఏడిసిన జాణతనం. (శంకరశాస్త్రి, పెద్దమనిషి లేచి కడుకున్నారు.)

చిట్టె—(గోపాలరావుతో) అక్కడే పెట్టాను, తాంబూలం, ఇచ్చెయ్యమ్మా.

గోపా—ఊఁ. (లేచి వెళ్లును.)

౨

[శంకరశాస్త్రి ఎంగిలివిస్తట్లో చిట్టెమ్మ వడ్డించుకుని భోంచేస్తూవుండును—ఆదెమ్మ పిండితింటూవుండును—శంకరశాస్త్రి వచ్చును.]

శంక—నేను నీకు తిన్నగా వంటచెయ్యమని చెప్పానా లేదా? ఆపెద్దమనిషివస్తాడని చెప్పావా? ఏం?...చెప్పు?...చెప్పవేం?

చిట్టె—ఊఁ.

శంక—మాటల్లో తగలడలేవూ?

ఆదెమ్మ—మళ్లా ఏమొచ్చిందిరా?

శంక—నీకేం తెలుసే ముసలి వెధవగోల......నిన్ను బాగా వంటచెయ్యమన్నానా, లేదా? ఇంకా ఎప్పుడు బుద్ధొస్తుంది నీకు? ముందుజన్మకేనా బుద్ధొస్తుందా? చెప్పు? చెప్పవేం? (బుర్రమీద మొత్తును. చిట్టెమ్మ ఒక్క అరుపుఅరిచి కింద పడిపోవును. శంకరశాస్త్రి వెళ్ళిపోవును. గోపాలరావు వచ్చును. కేకలేసుకుంటూ ఆదెమ్మ పిండి దగ్గరనుంచి లేచివచ్చును.)

ఆదె—అయ్యో! అయ్యో! అయ్యో! చంపేశాడమ్మా! ఇంకేం చేతునమ్మా! మాణిక్యంలాంటి పిల్లని వెధవముండాకొడుకు కెలాగ కొట్టేస్తాడమ్మా! పీడమ్మ కడుపుకాల.

గోపా—(చిట్టెమ్మ మొహంమీద నీళ్లుచల్లి ఆదెమ్మతో) మరేం ఫర్వాలేదులెండి. ప్రాణంపోలేదు. మూర్ఛపోయింది. అంతే.

ఆదె—బతికిందీ! నాయనా! బతికిందీ! (ఏడ్చును) పీడమ్మకడుపుకాలా! కటికె వెధవ! నాకు వొంట్లో ఓపికలేదు. డెబ్భైయేళ్లొచ్చాయి. లేస్తే కూచోలేను, కూచుంటే లేవలేను. ఏదో విసుక్కోక, గొణుక్కోక, రోజూ సాయింత్రం ఇన్ని ఏళ్ళోసుకుని నాకింత పిండిచేసి పెడుతుంది. కన్న కూతురేనా ఇలా చాకిరీ చెయ్యదు. ఈకాలపు కోడళ్ళ లాంటిదికాదు నాయనా! బహు బుద్ధిమంతురాలమ్మా!......అమ్మా! లేచావూ. నా వెర్రితల్లీ! (చిట్టెమ్మను కౌగలించుకుని ఏడ్చును.)

గోపా—అలాగు కొంచెంసేపు కూర్చోనియ్యండి. ఏమీ గొడవ చెయ్యకండి! మళ్లా ప్రాణాలు తిరిగొచ్చాయి......పిన్నీ!......పిన్నీ!

చిట్టె—ఊఁ.

౩

[శంకరశాస్త్రి కుర్చీమీద కూర్చుండును—చిట్టెమ్మ నిలుచుండును.]

శంక—మీఅమ్మదగ్గిరనుంచి నిన్న ఉత్తరంవచ్చింది.

చిట్టె—ఎప్పుడన్నారు?

శంక—'నిన్న' అని చెప్తే చెవులు లేవేమిటి?

చిట్టె—అయితే నాకిచ్చారుకారేం?

శంక—నీకొచ్చిన ఉత్తరాలన్నీ నీకే ఇయ్యాలి కామోసు! మహా నాయకురాలివి బయులుదేరావు!

చిట్టె—ఉత్తరంలో ఏముందో అదేనా చెప్పండి పోనీ. ఇంకా యాత్రలు చేస్తూందో, చేసొచ్చిందో?

శంక—ఈవూళ్లోదిగే కుని వెళుతుందిట.

చిట్టె—అయితే ఎప్పుడొస్తుంది?

శంక—ఇవాళేట.

చిట్టె—చెప్పారుకారేం!

శంక—అసలు చెప్పవచ్చిం దేమిటంటే, మీఅమ్మతో నువ్వుకూడా ప్రయాణమవాలి. నీకు మళ్లా బాగా బుద్ధొచ్చేవరకూ తీసుకురాను. అంతవరకూ నీపుట్టింట్లోనే వుంచేస్తా.

చిట్టె—(భయపడి) నాకు బాగా బుద్ధొచ్చిందిలెండి.

శంక—ఇంక నువ్వేన్నేడిసినాసరే, చచ్చినాసరే, నీపుట్టింట్లో పడి ఏడవవలసిందే.

చిట్టె—(తనలో) పంపవద్దని ఏడ్చినా లాభంలేదు. (కళ్ళొత్తుకుంటూ) నన్ను పంపించేస్తే మీకు వంటచేసి పెట్టేవాళ్ళెవళ్ళు? వేళకు భోజనముంటుందా? వంట చెయ్యడానికేనా నన్నుండనియ్యండి.

శంక—(కోపంతో) నిన్ను వెళ్ళమన్నప్పుడు నువ్వు వెళ్ళి తీరవలసిందే. నేను చెప్పిందేమాట. అలా జరిగి తీరాలి.

చిట్టె—అలాగే వెళ్తా. మరి మీతిండో?

శంక—నువ్వుచేసే తగలడితే నేగాని మాకు పిండాకుడు పుట్టదనుకుంటున్నావు కాబోలు. వెధవనిర్వాకం, వెధవగోడవ. హాయిగా కొన్నాళ్ళపాటేనా సుఖంగా పడివుంటాను!

చిట్టె—పిల్లల్ని నాతో తీసికెళతా.

శంక—పనికిరాదు. వద్దు. నీదగ్గరుంటే ఆ వెధవల కేమి సౌఖ్యం, ఇటువంటి వెధవతల్లి మమ్మల్ని కన్నదో అని ఏడవడమే కాని. ఫో, యింక. మాటలు సిద్ధంచేసుకో.

చి—ఇవన్నీ మావాళ్ళదగ్గిర చేరేస్తున్నాననుకుంటున్నా రేమిటి?

శంక—చేరేస్తున్నావో ఏమేడుస్తున్నావో! ప్రయాణానికి సిద్ధమవు. పాడుపీడ...

చి—ఈ వెధవపీడ లేకుండా ఆదేవుడైనా వదిల్చే వాడు కాడమ్మా.

శంక—నేను వదిల్చేస్తానులే. నోరుమూసుకో. ఫో, అవతలికి, ఫో.

౪

[తునిలో చిట్టెమ్మపుట్టిల్లు—చిట్టెమ్మ, గోపాలరావు ప్రవేశిస్తారు.]

చి—ఏమోయి గోపాలం! ఇదేమిటి ఇలాగు వచ్చేవావు?

గో—నీకు తెలియదేమిటి మా బాబుగుణం. నువ్వు వున్నా ఒక్కక్షణముండలేడు, నువ్వు లేకపోయినా ఒక్కక్షణముండలేడు.

చి—పిల్లలంతా క్షేమంగా వున్నారా? చిన్నవాడేడవడం లేదుకదా.

గో—సరి! ఏడుపేమిటి బొబ్బలెట్టేస్తున్నాడు. వాణ్ణి పట్టుకోడం ఎవరితరం కాకుండావుంది. 'అమ్మోయి! అమ్మోయి!' అని ఒకటే రాగాలు.

చి—(గోపాలరావుకు కనబడకుండా కళ్ళొత్తుకుని) పెద్దవాడు కులాసాగా వున్నాడా?

గో—ఆఁ, వాడే ఇంట్లో పనులన్నీ చూడడం. నేను హోటేలునుంచి భోజనం తీసుకురావడం, వాడు పిల్లలికి తిండి పెట్టడం. కుర్రవాడికేం తెలుస్తుంది పాపం! ఏదో తంటాలు పడుతున్నాడు. పోనీ అంటే అందులో నాకు లొంగేవాడొక్కడూ లేడు. అంతా నాన్నతంతే వెధవలు.

చి—హోటేలు తిండి పడదు బాబూ చిన్నపిల్లలికి. మన ప్రయాణమా? సాయంత్రం బండికి వెళదాం.

గో—ఔనుగాని, నేనొకమాట చెప్తావిను. తొందర పడకూడదు దేనికీ కూడా.

చి—ఏమిటో చెప్పు?

గో—మరి రెండురోజు లిక్కడే వుండిపో. అప్పుడు మాబాబయ్యకి బాగా రోగం కుదురుతుంది.

చి—మొగాళ్ళలో మనకి పంతమేమిటి వాయనా? ఒకొక్కళ్లు ఒకొక్కమోస్తరుగా వుంటారని వూరుకోవాలిగాని—

గో—అలాగుకాదు. ఆయనికి కొంచెం బుద్ధొస్తుంది. అదీ నేచెప్పేమాట.

చి—వాకూవస్తుంది!

గో—మరయితే వెళ్ళడమే అంటావు.

చి—ఊఁ, సాయంత్రం బండికి పోదాం. పిల్లలు పాపం బెంగపెట్టుకుంటారు.

గో—అయితే సరి అలాగే పోదాం.

౫

[జబ్బుచేత చిట్టెమ్మ మంచంమీద పడుక్కొని ఉండును, జగన్నాథం, గోపాలరావూ దగ్గిర ఉంటారు,]

జగ—అమ్మాయీ!

గో—లేపించకండి, నిద్ర పట్టిందేమో.

చి—లేదమ్మా! నిద్దరలేదు, మేలుకునేవున్నా.

జ—అమ్మాయీ!

చి---ఊఁ.

జ---నిన్నటికన్న ఒంట్లో తేలిగ్గా అనిపిస్తూందా ?

చి---ఊఁ. ఒకవేళా స్థిరుగా ఉంది.

గో---తేలిగ్గా ఉంటుదన్నాడు వైద్యుడు.

జ---వుఁ వుఁ. అయితే ఇంక తగ్గుకోస్తూందన్నమా టే.

చి---గోపాలం! బాబూ; పిల్లలు భోంచేశారో లేదో చూసిరా అమ్మా!

గో---అవ్వగారు! తంటాలు పడుతూంది. ఈపాటికి భోంచేసే వుంటారు.

చి---వంటమనిషిని కోప్పడవద్దని చెప్పమ్మా! పిల్లలు తెలియని వాళ్లు.

గో---వంటమనిషి కోప్పడేదేమిటి దాని తలకాయ్!

చి---అబ్బాయీ!

గో---వుఁ.

చి---మాతమ్ముణ్ణీ అమ్మనీ రమ్మని ఓ టెల్లిగ్రాఫుజేసి పెడుదూ.

గో---ఈమాత్రానికే.

చి---అలా కాదు. రమ్మను. పిల్లలిసేనా పంతరి స్తారు.

గో---అయితే వేస్తా.

చి---వెళ్ళిచ్చిరా, బాబూ! మొదట.

గో---వుఁ. వెళ్తున్నా.

౬

[చిట్టెమ్మ టైఫాయిడ్ జ్వరమువలన చని పోవును. శంకరశాస్త్రి, జగన్నాథం కూచుం టారు.]

శంక---వన్నిలాగ అర్ధ మధ్యంగా దగాచేసి వెళ్ళి పోతుందనుకోలేదోయి!

జగ---ఏదో దానిఋణం తీరిపోయింది, వెళిపోయిం ది. అది అదృష్టవంతురాలే.

శంక---కడుపులో ఇంత చిచ్చుపెట్టిపోతుందని కల లోనేనా అనుకోలేదు.

జగ---అంతా మాయాత్తు అనుకోడానికీ మానడా నికీ, పక్షం రోజాలేనా పట్టలేదు.

శంక---ఇంకా ఎంతో కాలముంటుంది. పిల్లలు పెద్ద వాళ్ళవుతారు. వాళ్ళకథలూ కార్యాలూ తనే చేయిస్తుంది. నేనున్నా లేకపోయినా తనేనా సుఖపడుతుం దనుకున్నానోయ్! (ఏడ్చును)

జగ---అంతటి నోములు నోచుకోందే. దానికేం సుఖంగానే వెళిపోయింది.

శంక---ఇంతట్లో వెళిపోతుందని తెలియలేదోయి నాకు!

జగ---మరణం చెప్పివస్తుందా ఏమిటి? అంతా మా య. ఆసూత్రధారు డెప్పటి కేంచేస్తాడో ఎవళ్ళం చెప్పలేము.

['కోపదారిమొగుడు' అను పేరుతో నూతనముగా ప్రచురింపబడిన అయిదంకాల సాంఘికనాటకమునుండి ఎత్తబడిన ఘట్టాలు:]



# ప్రవాసి

రచయిత:
అత్తిలి సూర్యనారాయణమూర్తి

నా మన మెరయుచున్నది; నళిన తరళ
నయన మోరగ నునిచి, మృణాళబాహు
లల్లన మెడ బెనచి, రాగలహరి దేల్చి
దేలు సఖ యీవసంతరాత్రిని లేక.

పచ్చచీర్గట్టి, వాడని వలపుమొగ్గ
లురసి యొలికించు దరహాసపరిమళాన
నమ్ము మానించి, ప్రియ ఝట్టి ఝుమ్ముఝుమ్ము
తేటిబల్కుల మాలతీదేవి పొంగులు.

హృదయమునపొంగి కలచు నా సొదను, తనగ
భీరహృది నాని జెప్పి బంపితిని నీకు;
వనధి చెలి జనినాడు నీవంక, అష్టె
ఘోరుమన్నాడు, నిన్నని హోరుమనడె!

ఈవు దోసిల్ల విరజిమ్మినావు, నావ
కదలుతఱి, నీవియోగదుఃఖాశ్రురాజి;
ప్రేమసూత్రాల వల బన్ని వేచినాను,
వట్టినిర్జీవముత్యాలె బట్టువడెను.

చక్కదిద్దిన తలకట్టునొక్కులపయి
వెలిగులాబీలు మల్లె జాజులసరములు
ప్రిదిలె, మలయానిలాహతి చెదరె, కెరట
ఫేనములుగాగ నక్షేరి ప్రేమజుట్టు.

నీదుయనురాగరసవల్లి, నేత్రసరసు
లంచులఁ మోవ నుబికి తానించుమించు
సగముపై భూమి మించె; తా సగము నేను
నీవునిలచిన స్థలులెమా నిలచియుంట.

మాట! వుండుండు, విధివిరామమ్ము లేక
నెగయజిమ్మకు జలక్రీడ లింక జాలు;
నీవు నావంక నేర్పునై నెట్టుజలము,
తరగనిచయమ్ము నావచ్చి తరుము నన్ను.

నాదునిట్టూర్పుగాలులే నాడు సూన
వృంతనేత్రాపులై శ్రమనంతవాపె;
బోటి! యీప్రవాసోద్భూతమేటి వేద
నాయుతాల్వేడిగాడ్పు లీనాడు గలచు.

కానలసినవాడుగదవె గాలిడింభ
కుండు, రివ్వనపరుగెత్తుచుండు, నేది
జెప్పిబంపిననీవు నాచెవిని వేయు
మగిడి నామాట నీకుజెప్పంగ తరలు.

ప్రాణకాంతా! యనెడిబల్కు పల్మరువిన
బడెడి, హృదయాంతరాళాన ప్రా-ణ-కాం-త
దీర్ఘ మమలమ్మునై యతిత్రియ్యనగుచు
యణువుయణువున రక్తాన గొణుగుచుంట.

తిరిగి జనుదెంచుదాక యాతీరమందె
నిలుతునన్నావు, జెప్పవో సుళువు రేల.
బయటివారలు వినకుండ, ప్రణయకథల;
నీకు పెరవాడుగాడు రత్నాకరుండు.

పగలు నీమావు బెండ తీవ్రప్రకాశ
మగుట, గన్మూసి వేగి, నిర్మలసుధాంశు
దృక్ప్రసారప్రసాదవిఘాతతాప
మానినై, తెప్పలల్లార్పమాని జూతు.

# పిల్లలు పుట్టడానికి మగవాని వీర్యం అవసరమా?

రచయిత:

జి. వెంకటరావు, బి. ఏ.

స్త్రీపురుషుల కలయికలేందే పిల్లలు పుట్టడం సాధ్యమేఅని ఇదివఱకు విన్నాం. ఈ పద్ధతిలో పురుషుని వీర్యాన్ని సంతానవాళము గుండా స్త్రీగర్భాశయములోకి ఎక్కించడం వల్ల స్త్రీగర్భాన్ని ధరిస్తుంది. ఇచ్చట గర్భధారణకు పురుషసంపర్కం అవసరంలేకుండా పోయింది కాని పురుషుని వీర్యంతో అవసరం లేకుండాపోలేదు. ఈపద్ధతి చాలామందికి విడ్డూరంగావున్నా కామశాస్త్ర వైద్యశాస్త్ర సంబంధమైన విజ్ఞానం కలవారికి అంత విడ్డూరంగావుండదు. ఆర్తవదోషములు ఏమిన్నీ లేని స్త్రీకి ఋతుకాలమున మగవానివీర్యమును పిచికారీచేసినా గర్భధారణ జరుగుతుందని ఆగ్రంథాల్లో స్పష్టంగా వ్రాయబడివుంది. కాబట్టి పైవిషయం అంతవింతఅయిందికాదు.

ఇంతకీ ఇప్పుడు కొంతవింతైనవిషయం ఏమిటంటే పురుషునిసంగమంతోనే కాకుండా వీర్యంతోకూడా అవసరంలేకుండానే స్త్రీ గర్భంధరించేవిధానం కనుగోబడడం. ఈ విధానంలో స్త్రీలలో కొన్నిగోళాల్ని స్రవింపజేయడంవల్ల స్త్రీలకు గర్భోత్పత్తి అవుతుంది. ఈసంగతిని పరిశోధించి తేల్చిన మహాశయుడు అమెరికాలోని హార్వర్డు యూనివర్సిటీకి చెందిన బైలాజికల్ యిన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసరుగావున్న డాక్టరు గ్రిగరీ పిన్కసుగారు. ఆడసీమకుందేళ్ళమీద ఆయన పరిశోధనలు చేశారు. మగసీమకుందేటి సంపర్కంకాని, దానివీర్యాన్ని ఉపయోగించడం కాని లేకుండానే ఆడసీమకుందేటికి గర్భోత్పత్తి కలిగించారు. ఇతర శాస్త్రవేత్తలు ఈ పరిశోధనాఫలితాల్ని అందుకొని తామున్నూ పరీక్షలుసాగించి స్త్రీలకుకూడా ఇల్లానే సంతానం కలిగించవచ్చునని తేల్చారు.

ఇంత పరిశోధనా సాగించి తలలు బద్దలు కొట్టుకొని ఈశాస్త్రవేత్తలు తేల్చిన సారాంశం ఏమిటంటే గర్భోత్పత్తికి కావలసిన పరికరాలన్నీ స్త్రీప్రకృతిలోనే ఇమిడిఉన్నాయని. ఇది ఎంతో నూతనవిషయంగా మన దేశంలో వార్తాపత్రికలన్నీ పేర్కొన్నాయి. మనవారు కొందరు పాశ్చాత్యుల ఈపరిశోధనాపటిమను భట్రాజులవలె పొగడ్డానికికూడా ప్రారంభించారు. గర్భోత్పత్తికి కావలసిన పరికరాలన్నీ స్త్రీప్రకృతిలోనే ఇమిడిఉన్నాయి అనడంలో ఈపాశ్చాత్యపరిశోధకులు కొత్తగా కనుగొన్నది ఏమిన్నీలేదు. రెండువేల సంవత్సరాలకి పూర్వమే మనవైద్యశాస్త్రవేత్తలు ఈవిషయాన్ని కనుగొని గ్రంథాల్లో వ్రాసిపెట్టి ఉంచారు. హిందూదేశపు శస్త్రవైద్యుల్లో శిఖామణి అనతగ్గ సుశ్రుతాచార్యులవారు తామురచించిన ఆయుర్వేదతంత్రంలో శారీరస్థానంలో * పురుషసం

* సంస్కృతమున రచియింపబడిన సుశ్రుతుని వైద్యగ్రంథములోని శారీరస్థానము తెనుగు తాత్పర్యముతో ముద్రితమైయున్నది. శరీరతత్వజ్ఞానము మఱియు పెక్కు మర్మములు ఎఱుంగగోరువారు ఎల్లరు చదువదగిన ఉత్తమగ్రంథము. డెమ్మి సైజున 225 పుటలు. వెల 2-8-0. దొరకుచోటు: పిడుగు వెంకటకృష్ణారావుపంతులు, 2/40 పెద్దినాయునివీధి, మద్రాసు.

పర్కంకాని పురుషవీర్యముకాని అవసరం లేకుండా స్త్రీ గర్భం ధరింపవచ్చునని వ్రాసి ఉన్నారు. సుశ్రుతశారీరం - ద్వితీయాధ్యాయం - పుట 39-చూడుడు:

"శ్లో॥ యదానార్యావుపేయాతాం వృషస్యన్త్యౌకథఞ్చన। ముఞ్చన్త్యౌ శుక్ర మన్యోన్య మనస్థి స్తత్ర జాయతే॥

తా॥ అతికామపీడితులగు నిరువురు స్త్రీలు సురతాపేక్షకలవారై దృఢమైన పరస్పరయోనిసంబంధమువలన వీర్యమును స్రవింపంజేసినయెడల వారలకు అస్థివిహీనమాంసపిండము జనించును."

ఇదే విషయాన్ని పదిహేనో శతాబ్దివాడైన భావమిశ్రుడు అను వైద్యశాస్త్రవేత్త తాను రచించిన భావప్రకాశమనే గ్రంథంలో విస్తరించి చెప్పివున్నాడు. చిత్తగించండి :

"ఇద్దరు వాజీకృతలగు స్త్రీలు అతికష్టముచే మైథునమునకు తలబడినయెడల అన్యోన్యము శుక్రమును విడిచిపెట్టెడువారై గర్భవతులు అగుదురు. పిదప వారికి స్వల్పములు కోమలములునగు ఎముకలుగల శిశువుపుట్టును. ఇచట శుక్రమును విడుచుట యనగా స్వాభావికముగ కామోద్రేకము కలిగినప్పుడు స్త్రీలకు అంతిమధాతువగు శుక్రముగూడ ప్రవర్తించును. ఇట్టిశుక్రము స్త్రీద్వయసంఘర్షణచే ప్రచలితమై తత్సమీపస్థమగు ఆర్తవములో గలిసి గర్భమగుచున్నదని తెలియవలయును."

పురుషసంపర్కాన్ని ఎఱక్కుండానూ, పురుషునివీర్యాన్ని దగ్గిరకు రానీయకుండానూ ఇద్దరుస్త్రీలు అన్యోన్యసహాయంవల్ల గర్భం ధరించవచ్చునని ఈ వైద్యశాస్త్రకారు లిద్దరూ ఘంటాపథంగా చెపుతున్నారు. అయితే ఈ సందర్భంలో పుట్టేపిల్లల్నిగూర్చి వ్రాయబడ్డ పైవాక్యాలవల్ల ఒకసందేహంకలగడానికి అవకాశంవుంది. ఇట్లాపుట్టేవారు అస్థివిహీనమాంసపిండాలుగా వుంటారని సుశ్రుతుడు, స్వల్పములు కోమలములు అయిన ఎముకలుగల శిశువులై ఉంటారని భావమిశ్రుడు వ్రాసినదాన్నిబట్టి స్త్రీకి స్త్రీసంపర్కంవల్ల పూర్తి మనుష్యాకారంగల బిడ్డ పుట్టనేపుట్టదా అనే సందేహం కలుగుతుంది.

కాని ఈ సందేహానికి ఎంతమాత్రమున్నూ అవకాశంలేకుండా భావమిశ్రుడు స్త్రీవల్ల స్త్రీకి పూర్తి మనుష్యాకారంగల బిడ్డ పుట్టగలదనిన్నీ చెప్పిఉన్నాడు. చిత్తగించండి:

"ఋతుకాలములయందు స్త్రీతో పురుషునివలె మరియొక స్త్రీ మైథునముచేయ నుద్యమించి స్వయోనిఘర్షణము చేయుచో అచట ఆమెకు పురుషచేష్టలు కలిగిన కన్య పుట్టును."

పురుషసంగమంకాని పురుషవీర్యస్పర్శకాని లేకుండానే ఇచ్చట ఇద్దరు వృషస్యంతులైన స్త్రీలు పరస్పరయోనిసంఘర్షణచే గర్భవతులవుతున్నారు. ఇచ్చట రెండో స్త్రీ అవసరం కనిపిస్తూవుంది. ఈ రెండో స్త్రీ అవసరంకూడా లేకుండా ఒకే వక స్త్రీ గర్భం ధరించే విధానంకూడావుందని మన ప్రాచీనాయుర్వేదవైద్యశాస్త్రవేత్తలు కనుగొనివున్నారు. సుశ్రుతాచార్యులవారు ఈ విషయమై తమ శారీరస్థానము ద్వితీయాధ్యాయంలో చెప్పినవాక్యాలు చిత్తగించండి :

"శ్లో॥ ఋతుస్నాతాతుయానారీ స్వప్నే మైథునమావహేత్। ఆర్తవంవాయురాదాయ కుక్షౌ గర్భం కరోతిహి। మాసిమాసి వివర్ధేత గర్భిణ్యా గర్భలక్షణమ్। కలలం జాయతే తస్యా వర్జితం పైతృకైర్గుణైః ॥

తా॥ ఋతుస్నానదివసము మొదలు పండ్రెండు దివసములలో నేనియుండైన మైథునము చేయఁబడినటుల స్వప్నమును గాంచెడి స్త్రీయొక్క యార్తవమును వాతము గ్రహించి కుక్షియందు గర్భాకారముగ జేయును. పిదప స్త్రీకి ప్రతిమాసమునందును క్రమముగ గర్భలక్షణములు వృద్ధియై కేశములు, రోమ

ములు, నఖములు, సిరలు, స్నాయువులు, ధమనులు అను పితృసంబంధగుణవిహీనమైన మాంసపిండము జనించును. దానినే కలల మనియెదరు.”

ఈకలలోత్పత్తి ఒకవిధమగు రోగమే కాని గర్భోత్పత్తికి కావలసిన పరికరాలన్నీ స్త్రీప్రకృతిలోనే ఇమిడివున్నాయి అనే సిద్ధాంతానికే బలం కలిగించే విషయంకాదని కొందరు వాదించవచ్చు. కాని అట్లా వాదించేవారు కలలోత్పత్తికూడా ఒకవిధమైన గర్భోత్పత్తియే అని తెలుసుకోవలసివుంది. ఇట్లు స్వప్నములో గర్భముధరించిన స్త్రీకిన్నీ మామూలుగా గర్భంధరించిన స్త్రీకివలెనే చనుమొనలు నలుపెక్కడం, నూగారు పొడసూపడం, వేవిళ్లుకలగడం మొదలైనవి ఉంటాయి. కొంచెము ప్రసవవేదనకూడా కలిగితేనేగాని పిండం బయటికిరాదు. కాబట్టి ఈకలలోత్పత్తిన్నీ, ఇద్దరుస్త్రీలు పరస్పరయోనిసంఘర్షణచే గర్భంధరించడమున్నూ గర్భోత్పత్తికి కావలసిన పరికరాలన్నీ స్త్రీప్రకృతిలోనే ఇమిడిఉన్నాయి అనిన్నీ, పిల్లలు పుట్టడానికి మగవానివీర్యం అవసరంలేదనిన్నీ అనడానికి తిరుగులేని తార్కాణాలు.

ఏతావతా చివర చెప్పేది ఏమిటంటే: ఇపుడు ఈపాశ్చాత్యపరిశోధకులు ఏదో కొత్తగా కనుగొని సిద్ధాంతంచేశామనే విషయం మన శాస్త్రవేత్తలు కొన్నివేల సంవత్సరాలకి పూర్వమే కనుగొని సిద్ధాంతంచేశారని. పాతబడ్డంచేత మనం ఇప్పు డావిషయాల్ని మరిచిపోయాం. ఆవిషయాల్ని మనం మరిచిపోవడంచేత వాటినే ఇంకోరూపంతో ప్రదర్శిస్తే మనకెంతో విడ్డూరంగావుంది, ఆలా ప్రదర్శిస్తూవున్న పాశ్చాత్య పరిశోధకుల్ని ప్రస్తుతించడంలో మనకు మామూలు నాలుకలు చాలకుండా వున్నాయి.

౩౨-వ పేజీలోని 'చంద్రమౌళి చిరమనోరథం' కథకు తరువాయి.

టాను. అనాగాధప్రేమ విఫలమై పోవటానికి వీల్లేదు. ఇప్పుడున్న యీధైర్యం యీస్వాతంత్ర్యం మన కాలేజిల్లోనే వుంటే యిద్దరం లేచిపోయి పెళ్ళిచేసుకు సుఖంగా వుండేవాళ్లం, నీకిన్ని కష్టాలూ రాకపోయేవి. నిన్నెవరికో యిచ్చి మీవాళ్లు పెళ్లిచెయ్యనున్నారన్నవార్త విని నేనారోజున యెంత ఖేదపడ్డాననుకున్నావ్!'

'అవును, అందుకనే ఆయన చచ్చిపోయాడు, నీయేడుపే కొట్టింది కాబోలు. నాకు వైధవ్యం చుట్టుకుంది. దేవుడాఅని ఆవైధవ్య నివారణకోసం మళ్ళీ నీదగ్గరకే రావాలిసొచ్చింది.'

'అయితే యిప్పుడు నిన్నింకో యువకుడు ప్రేమించి విరహవేదన వలని దుఃఖం అనుభవిస్తూంటే, మళ్లీ నీకు వైధవ్యం చుట్టుకోదు గదా!'

'అమ్మో' అని మనోహరం రెండుచేతులను చంద్రమౌళిమెడపై వేసి వంచి తనవక్షాని కదుముకుంటుంది: 'నామౌళికే అపాయం! అమ్మో నేబతికుండగా రానిస్తానా.'

'నాచిరమనోరథం నేడుగదా తీరింది' అన్నాడు చంద్రమౌళి.

'అవును నీచిరమనోసూయ యెప్పుడు తీరుతుందో, అప్పుడే నీచిరమనోరథంకూడా తీరుతుందని నేననుకునేవున్నాను.' అందిమనోహరం.

ఇద్దరూ శయ్యపైనుండి లేచారు. తమ బాహువులతో ఒండొరుల నడుములచుట్టి బిగించి రెండడుగులు ముందుకువేశారు. కెవ్వుమని పసికుర్రని యేడ్పు. తీగపొదచాటునుండి వచ్చి వ్యక్తి వారికడ్డంగా నుంచున్నాడు. బుజముపై పిల్లవాడు! ఎవరావ్యక్తి? శివయ్యగారే!

మనోహరం, చంద్రమౌళి నివ్వెరపడి తెల్లబోయారు.

# చంద్రమౌళి చిరమనోరథం

రచయిత:

రెండుచింతల నరసింహశాస్త్రి

౧

చంద్రమౌళి మనోహరాన్ని మొట్టమొదటిసారి చూడటం, పరాశరుడుగారి కొడుకు పెళ్ళిలో మంగళహారతిపళ్లెంపుచ్చుకుని పాట పాడుతూంటేను. వెలిగించిన కర్పూరపు వెలుగులో తళతళ్లాడే ఆమె ముఖమును, భోషాణం పక్కను చీకట్లో కూర్చున్న చంద్రమౌళిచూసి ఉస్సురని నిట్టూర్పు విడిచాడు. చక్కగా దువ్వుకున్న శిరఃకేశములను వేళ్లుజొనిపి చిందరవందరచేసి ముఖమ్మీద పడేటట్లు చేసికొన్నాడు. ఆ అపూర్వసంఘటనం అతని మనస్సులో ఐతిహాసికసాదృశ్యాలను తళుక్కుమని మెరపించి మరపించినది. నఖశిఖపర్యంతం అతనిలో చలనం కలిగింది. అదివరకల్లా పేరుకున్నమాంద్యం మంచుగడ్డ కరుగునట్లు కరిగిపోతోంది. కాని కూర్చున్నచోటినుంచి కదలలేదు. ఆమెగాత్రమునుండి వెడలు పాట వెల్లువలు అతన్ని ఉన్మత్తుని చేసేశాయి. ఇతర కోలాహలమేమీ అతనికి తెలియడంలేదు. పాటపాడి మనోహరం ఇవతలికివచ్చింది. ఆమె పైటచెరగు చంద్రమౌళికి తాకితీరింది. ఆ పరిమళవాయువీచి అతనిలో మన్మథాగ్నిని రగులజేసింది.

ఇక అక్కడ కూర్చోలేకపోయాడు. తన మలినదృష్టులతో మనోహరాన్ని చూడకూడదనుకున్నాడు. పెళ్ళిపందిరిదాటి వీథి వెలుగులోకి వచ్చాడు.

౨

వేసంకాలపుసెలవ లయిపోయినతర్వాత చంద్రమౌళి స్కూలుఫైనలు క్లాసులో చేరాడు. ఆశ్చర్యం, మనోహరం తనకు సహాధ్యాయిని—ఆక్లాసే, ఆడివిజనే! ఆమెకింకా పదిహేనేళ్ళయినా నిండాయో లేదో! కాని ఇంకా పెళ్ళికాలేదు. వాళ్ళతాతయ్యగారెంత గాలించినా తగినసంబంధమే దొరకలేదు. ఆయన వన్నీ గొంతెమ్మకోరికలు. తనమనుమరాలికి కాబోయేవరుడు భాగ్యవంతుడు కావాలి, రూపవంతుడుకావాలి, విద్యావంతుడు కావాలి, అన్ని సల్లక్షణాలూవుండాలంటాడు. అటువంటివాడు మళ్ళీ తమశాఖలోనే దొరకాలంటాడు. ఎక్కడో అసంభవం మనిషి. తిరగ్గాతిరగ్గా పల్నాటి తాలూకాలో వొక సంబంధం దొరికింది. ముఖ్యమైన లోపం వొకటీతప్ప తక్కినవన్నీ బాగానేవున్నాయి. రూపంలోపం. అయితేమటుకేం!బి.యె.,బి.ఎల్. ప్యాసయాడు. ప్రాక్టీసుచేస్తున్నాడు. పిత్రార్జితం కావలసినంత ఆస్తివుంది. దానిమీద సంవత్సరాదాయం దాదాపు అయిదువేలు. ఇంకోఉపలోపం. అతనికీ కాబోయేది రెండో పెళ్ళి. నిస్సంతుగా గతించిన మొదటి భార్యతాలూకు రెండువేల కీమ్మతుగల నగలున్నాయి. అన్నలూ తమ్ముళ్లూ ఎవళ్లూలేరు. ఇద్దరు విధవతోబుట్టువు లున్నారు. వారిద్దరి పేర బ్యాంకులో చెరొక నాలుగువేలూ ఉ

న్నాయి. పెళ్ళికొడుక్కి ముఫ్ఫైఏళ్లుంటాయి. తల్లీదండ్రీ వృద్ధులు.

తనమనమరాలికీసంబంధం చేస్తిమట్టాయినా బతికి బావుంటే యీఆస్తికంతా కాబోయే వారసు డెవరు? మనోహరంకొడుకు. శివయ్యగారు — మనోహరంతాతయ్య— ఈసంబంధంవిని ఉప్పొంగిపోయాడు. నిపుణులైన మధ్యవర్తులద్వారా సంబంధం కుదుర్చుకుని తన అల్లుడుక్కూడా తెలియకుండానే తాంబూలాలిచ్చి పుచ్చుకున్నాడు. ముహూర్తంకూడా స్థిరపరిచారు. ఇక పదిహేనురోజులికి మనోహరం ఇంకొకళ్ళపిల్లయిపోతుంది.

ఈశుభవార్త మనోహరంచెవుల బడ్డది. ఆమె కేదో వింతసంతోషం కలుగజేసింది. పెళ్ళిపేరు చెప్పేటప్పటికి సిగ్గొచ్చింది. అదివరకల్లా బాల్యవివాహాలనుగురించీ స్త్రీపునర్వివాహాలను గురించీ వాళ్ళ తాతయ్యగారితో నిర్భయంగా మాట్లాడే మనోహరానికి ఇప్పుడు 'పురుషుడు' అంటేనేసిగ్గు. క్లాసులో వున్నంతసేపూ, నవ్యసాహిత్యగోష్ఠిలో వున్నంతసేపూ, తన సహాధ్యాయులను చూస్తున్నంతసేపూ ఆమెహృదయంలో కలిగే పొంగులు వేరు. ఇంటికిరాగానే వాళ్ళమ్మమ్మచెప్పే మాటలూ, వాళ్ళతాతయ్యచేసే ఉద్బోధనలూ విన్నంతసేపూ ఆమెహృదయంలో కలిగే క్రుంగుపాటువేరు. మొదటిది ఆమెకు అద్వితీయానందాన్ని కలుగజేస్తోంది. రెండోది దుస్సాధ్యమైన ఒక లక్ష్యమ్మీదికి ఆమె దృష్టిని మరలుస్తోంది. నవనాగరికతాముఖద్వారమును చేరనున్న తరుణమున దీపములార్పి త్రోవతప్పింప చూచుచున్నారు. మహాంధకారమున బడద్రోయనున్నారు. ఎవరు? ఆమె కాప్తులైనవారే, ఆమె పురోభివృద్ధి నాకాంక్షించువారే. సంఘపు కట్టుబాట్లకు బద్ధులై తమకుతాము హానితెచ్చుకొనువారే.

3

చంద్రమౌళికి ఆరోజున వచ్చినలేఖ, అది శుభలేఖ. మనోహరంపెళ్ళికి పిలుపు. దాన్ని చూసి చంద్రమౌళి మోదఖేదమిళితముగ్ధ బాష్పాంబుల గార్చి ఆరోజుగోజల్లా 'మనోహరం! మనోహరం!' అని పలవరించాడు.

రెండోపెళ్ళి కాబట్టి ఒకరోజులోనే కానిచ్చేద్దాం అన్నారు మగపెళ్ళివారు. ఊఁ, మరీ మంచిదన్నారు శివయ్యగారు. మేళతాళాలతో పెళ్ళి మహావైభవంగా జరిగిపోతోంది. మిస్ మనోహరం మిసెస్ వెంకట్రామయ్య అయింది.

ఆహ్వానింపబడిన నలుగురు సహాధ్యాయులూ విందుకు వెడుతూ చంద్రమౌళిని పిల్చారు. 'రానండీ, రాలేను, తలనొప్పిగావుంది కొంచెం' అన్నాడు. ఎక్కడో సినిక్ లాగా వున్నాడురా అని నవ్వుకుంటూ వెళ్ళిపోయారు మిత్రులు ఫలహారాలకీ వాటికీ.

రాత్రి వూరేగింపు. పూలపల్లకీ. మనోహరం, మనోహరం పక్కను వరుడు పల్నాటి వెంకట్రామయ్య, బి.ఎ.,బి.ఎల్. వీధిలోసాగి వస్తోంది పెళ్ళివారిపార్టీ. డాబామీద ఈజీ ఛెయిర్లో నడుమరవాల్చిన చంద్రమౌళి చూశాడు. మెట్లుదిగి కిందికివచ్చాడు. వాళ్ళగుమ్మాని కెదురుగానే ఆపారు పల్లకీ. అరుగుమీద మంచిపొజిషన్ చూసుకు నుంచున్నాడు. తనవం కొకసారైనా, చూస్తుందేమో మనోహరం అని తహతహలాడాడు. మనోహరందృష్టులు చంద్రమౌళికోసం వెతికే వుంటాయి. కాని ఆ 'సిగ్గుదొంతరలతెరల' లో నుండి కనుక్కోడం కష్టం. తనమాటే మర్చిపోయిందనుకున్నాడు చంద్రమౌళి. పెళ్ళివారు ముందుకు నడిచారు. పల్లకీసాగింది.

గ్యాసులైట్ల వెలుగులూ ముందుకు ప్రాకిపోయినాయి. చంద్రమౌళికి మిగిలిందల్లా చీకటి, కారుచీకటి. లోప లోకశూన్యం, వెలుప లోక శూన్యం.

౪

పెళ్ళి హడావిడి మూలంగా మనోహరం క్లాసుపాఠాలలో చాలా వెనకబడిపోయింది. గ్రూపు మరీ అగాధంకింద వుంది. ఒకచెంప సెలెక్షన్లు వస్తున్నాయి. ట్యూషను చెప్పించుకుంటేనేగాని ఆల్జీబ్రా జ్యామెట్రీలు బుర్రకెక్కేటట్టుగాలేవు. కాని లెక్కలమేష్టరు వట్టి పెంకిమనిషి, పరీక్షలముందు ట్యూషనెందుకు చెప్పించుకుంటారో ఆయనకు తెలుసు, కాబట్టి అల్లాంటివేమీ ఆయన వొప్పుకోడు. ఇక మనోహరానికి మార్గాంతరమేమిటి? వెంటనే ఆమెదృష్టికి చంద్రమౌళి గోచరించాడు. ఈసమయంలో అతని సహాయమపేక్షిస్తే బాగానేవుంటుందనుకుంది. కాని అతడు తనయెడ సుముఖుడుగావున్నట్టు లేదే! తనపెళ్ళికి రావలిసినదిగా శుభలేఖ పంపినా వచ్చినజాడే కనబడదే! అటువంటివాడు తను కభురు పంపిస్తే ఇప్పుడుమటుకు వస్తాడా? ప్రియులహృదయములు పరస్పరవిశ్వాసములను సందేహించునుగదా!

చంద్రమౌళి చెల్లెలు వాళ్ళింటి కాడుకోటానికి రాగా ఆపిల్లచేతి కోచీటీ రాసిచ్చి 'పరిగెత్తికెళ్ళి దీన్ని మీ అన్నయ్యకియ్యి' అని చెప్పి పంపింది ఆమె.

అదివెళ్ళి 'అన్నయ్యోయ్! ఇద్గో చీటీ. మరే మరే మనోరం, వాళ్ళమనోరం ఇమ్మంది!' అని చంద్రమౌళి కిచ్చింది. చంద్రమౌళి చూసి చదువుకున్నాడు. —"మధ్యాహ్నం మూడు గంటలకు నువ్వు మాయింటి కొకసారి రావాలి. తప్పకుండా రావాలి.

మనోహరం"—అని వుంది.

చంద్రమౌళి ఆశ్చర్యచకితుడయాడు. మనోహరం తనకిల్లా కభురు పంపిస్తుందని కలలోకూడా అతనెన్నడూ అనుకోలేదు. కాని అంతలో అతనికి భయమేసింది. వివాహితయగు నొకబాలతో పల్లే పట్నమూ కాని అవ్వాళ్ళ్ పట్టపగలు ఇంటర్వ్యూల! పెద్దవాళ్లు విన్నా చూసినా వీళ్ళప్రాణాలుంటాయా? అందులో వాళ్లింటిదగ్గరా కల్సుకోడం! ఏమి టీధైర్యం! ఏమి టీసాహసం!

చీటీ ఇంకోసారి చదువుకున్నాడు. అతనికేమీ తోచలేదు. 'ఈ అవకాశాన్ని పోగొట్టుకుంటే నువ్వొట్టిమూఢుడవుసుమా, మందమతివిసుమా' అని అతని అంతరాత్మ మాత్రం ఉద్ఘోషించి చెబుతోంది. 'సరే కానీ ఇంకా రెండుగంటల కాలముందిగదా; మూడింటిక్కదా రమ్మంది' అని లోపలఅనుకుని పోయి పడుకున్నాడు. పడుకుని ఆలోచన మొదలుపెట్టాడు. 'సరే, వెడతాం, వెళ్ళి ఏం మాట్లాడుతాం? అసలు పనేమిటో! అసభ్యంగా ప్రవర్తిస్తామేమో!' అతనిహృదయం రెపరెపా కొట్టుకుంది కూడాను. స్త్రీ పరిచయం అతనికి తక్కువకూడాను. స్త్రీస్వభావం అతనికి అపూర్వవిదితం కూడాను.

మూడుగంటలకు బయల్దేరి వాళ్లింటికేసి వెళ్లాడు. వీధివైపు కిటికీదగ్గర లోపలప్రక్కను నుంచుని మనోహరం తలదువ్వుకుంటోంది. గోడప్రక్కనుంచి నడచివస్తున్న చంద్రమౌళి నిచూసి పిల్చి 'ఇదిగోచూడు, నీదగ్గర డిడక్షన్సుకి కీవుందిగాదూ, అదొకసారి పంపిద్దూ!' అంది.

'ఆ, అల్లాగే, ఇందుకేనా రమ్మంది?' అన్నాడు చంద్రమౌళి.

'ఊఁ, ఇందుకే' అంది కోల్డుగా మనోహరం. చంద్రమౌళి నిలువునా నీరయిపోయి గిరుక్కున వెనక్కితిరిగి వెళ్ళిపోయాడు.

కొండంతనుకుంటే గోరంతయిందిట !

ఈ ఆశాభంగం చంద్రమౌళిని నిరాశా సముద్రంలో అట్టడుక్కి ముంచింది. కాని అతని దృష్టిలో మనోహరంవిలువ అంతకంతకెక్కువవుతోంది. ఆమెయందలి ప్రేమ, కాంక్ష నానాటికి గాఢతరము లవుతున్నాయి. ఎంతసేపూ మనోహరంరూపమే కళ్ళకు కనబడుతోంది. ఈ అలభ్యవస్తువాంఛ అతన్ని అంతకంతకు దీనుణ్ణి చేస్తోంది. ఏవేళప్పుడు చూసినా దిగాలుమని చూస్తూ ఏదో ఆలోచిస్తూవుంటాడు. ప్రతి పరీక్షలోనూ ఫస్టు మార్కులువచ్చే చంద్రమౌళికి సెలెక్షన్సులో ఒకమాదిరిగా వచ్చాయి. మనోహరంతోటి సహవాసదోషం అని మిత్రులు చాటుచాటుల అనుకున్నారు. కాని పాపం అల్లాంటి సహవాసమే లేదు. అదేవుంటే మనోహరంతోపాటు పరీక్షతప్పటానిక్కూడా అతడు సంసిద్ధుడుగానే వున్నాడు.

పరీక్షకు పంపబడినవారి లిస్టు స్కూలు వరాండాలో కట్టారు. అందులో మనోహరం పేరు లేదు. ఎంత లేడీస్టూడెంటయినా మార్కులు మరీ అధ్వాన్నంగా డిజిట్సులోవస్తే వాళ్లుమటుకేంచేస్తారు. ఈ డిటెన్షన్ మనోహరం తాతయ్యగారికి చాలా సంతోషం కలుగజేసింది. పెళ్ళయింది, దానితో చదువూ అయిందనుకున్నారు, ఊరుకున్నారు. కాని మనోహరం కాలం వృథాపుచ్చటం లేదు. హార్మనీమీద సంగీతంపాడుతోంది. క్రొత్తక్రొత్త హిందూస్తానీపాటలూ మట్లూ పాడటంకూడా నేర్చుకుంది. ఆవీథనే వెళ్లు చంద్రమౌళి కప్పుడప్పుడీమృదుమధురగానం వినవస్తూవుంటుంది. ఆనా డతనికి చదువువట్టిది. ఆ ఆవేశరాగాలాపనలో లీనమై అతడు ఏవేవో తియ్యతియ్యని తలపులు తలుస్తూ నిద్రపోతాడు. కలవరిస్తాడు. పలవరిస్తాడు. ఈ విధంగా అతనిహృదయం అంతకంతకు సున్నితమై ఏమాత్రపు కష్టాన్నీ సహించలేక పోయేవాడు.

మనోహరం చదువు చాలించింతర్వాత చంద్రమౌళి కామెదర్శనమే కరువైపోయింది. వాళ్ళింటికి వెళ్టానికా తగిన ధైర్యంలేదు. ఎక్కడన్నా కనబడ్డా పలకరించడాని కభిమానం. ఏంచేస్తాడు? ఎల్లా నిర్వహిస్తాడీప్రణయయాత్ర ?

అవ్వాళ అది మార్చి రెండో తారీఖు. ప్రెపరేషన్ హాలీడేజ్ ఇచ్చారు. ఒకసారి స్వగ్రామానికి వెళ్ళొద్దామని బయల్దేరాడు చంద్రమౌళి. చేత షూట్ కేసుపుచ్చుకుని రైలు స్టేషనుకు వచ్చాడు. అదివరకే రైలొచ్చి ఆగి వెళ్టానికి సిద్ధంగావుంది. అదరాబిదరా టిక్కట్టుకొని ప్లాట్‌ఫారంమీద ఈచివర్నుంచి ఆచివరకోసారి వెళ్ళిమళ్ళీ వెనక్కి రావడంలో అతనికళ్లబడ్డది మనోహరం. ఇంటరుక్లాసు కంపార్టుమెంటులో కూర్చుండి 'హిందూ' చూస్తూండగాను. ఆపెట్టెలో ఏడెండేళ్ళ కుర్రాడు—మనోహరం తమ్ముడులా వుంది—ఒకడుతప్ప ఇంకెవళ్లూ లేరు. 'దైవసంఘటనం. దిసీజ్ దీ బెస్టాపర్చ్యూనిటీ' అని లోపలనుకుని, ధైర్యం తెచ్చుకుని 'మనోహరం!' అన్నాడు ఇంగ్లీషుఫణితిలో.

'ఓ, అర్యూకమింగిన్ దిస్ ట్రైన్' అంది మనోహరం చిన్నచిరునవ్వుతో.

'యెస్ అయామ్. హవ్ ఫార్ డుయూగో?' అని తిరిగి ప్రశ్నించాడు చంద్రమౌళి.

'టు మసూల' అంది మనోహరం.

రైలు కదిలింది.

'గెటిన్ గెటిన్' అంది మనోహరం.

చంద్రమౌళి చటుక్కున పెట్లోఎక్కాడు.

౬

రెండుస్టేషన్లు దాటేదాకా మనోహరం తమ్ముడు ఇటూఅటూ గంతులువేస్తూ ఈ కిటికీలోంచీ తొంగిచూడా ఆకిటికీలోంచీ తొంగిచూడా. కాని తర్వాత మంచినిద్దరొచ్చింది, బల్లమీద పడుకున్నాడు.

మనోహరం చేతిలోని 'హిందూ' ఒక షీటు అడిగిపుచ్చుకుని చంద్రమౌళి చూడటం ప్రారంభించాడు. దాన్నిటుతిప్పా అటుతిప్పా. ఆఖరుకి హెడ్డింగులమీదకూడ అతనిదృష్టి నిలవలేదు. ఉండిఉండీ మనోహరాన్ని ఒక ప్రశ్న వేస్తూవస్తాడు. ఆమె ముక్కకుముక్క సమాధానంచెప్పి ఊరుకుండేది. వారి సంభాషణ ఎక్కడికక్కడ తెగిపోతూవచ్చింది. మనోహరంయొక్క యీకోల్డునెస్ చంద్రమౌళికి చాలాబాధ కలుగజేసింది. ఈమార్పామెలో పెళ్ళయింతరవాతనే వచ్చిందని లోపలనుకున్నాడు. కానీ యేమైనాసరే తన చిరమనోవ్యాధి ఆనాటితో తీరిపోవాలనుకున్నాడు. అటోఇటో తేలిపోవాలనుకున్నాడు. "విన్నావ్ మనోహరం, సులోచనకి ముఫైయారేళ్లట. షి వాన్ట్సు టు మ్యారీ నాట!" అన్నాడ ఫెక్టెడ్గాను.

"ఉఁ" అంది మనోహరం యాబ్సెంటు మైండెడ్గాను.

ఈసంభాషణ కామెహృదయం చాలా తహతహ పడుతున్నా ఆమెమనస్సు కొంచెం క్షోభిస్తూనేవుంది. సాంప్రదాయపు మూఢప్రవృత్తిలోబడి, పెండ్లిముచ్చటలక్రింద మోటుదేరి నిర్గతప్రణయమైన ఆమె మనస్సుకి పరయువజనునితో, ఎంత పరిచితుడైనను, మాట్లాడుట కొంచెం కంటకంగానే వుంది. మనస్సు, హృదయం, శీలం నిర్మలంగా వుంచుకుంటేసరి మాట్లాడినంత మాత్రంతో మరేం తప్పులేదు. అని తనలోతనకు సమాధానం. సంభాషణలోకి దిగిన తరువాత వెంటవెంటనే కలుగు నావేశములను ప్రతిఘటించుట మానుషముననగునా? భగవత్ప్రేరితములైన యీ ఆవేశములను నిరోధించుట దుస్సాధ్యము కాదా? పాపముకాదా? అమానుషముకాదా? అని మరొక అంతర్బోధ. ఏమైనాసరే నీతికి స్టికప్ అయిఉండాలని నిశ్చయించుకుంది. చంద్రమౌళి సౌజన్యమునెడ నామెకు తగని నమ్మకం. తనమానానికిభంగంరాదని ఆమెకు తగనిధైర్యం. కాని మన్మథరాజ్యంలో నీతి నియమాలూ వివేకవిచక్షణలూ వుంటాయా? ఉండేదల్లా ఒకటే—స్త్రీపురుష పరస్పరవాంఛ!

ఇంకోరెండు స్టేషన్లుదాటాయి. చంద్రమౌళి దిగవలసిన స్టేషనుకూడా దాటింది రైలు. మర్చిపోయాడో లేకపోతే మనోహరంతోకూడా బందరే వెళ్ళదల్చుకున్నాడో! న్యూస్ పేపరుషీట్లు ఇచ్చి పుచ్చుకోటంలో పరస్పరకరస్పర్శ జరిగింది. మనోహరం, శీలం భద్రపరచుకోటంకోసం తనవాలు చూపులనందే కుంచించుకుందిగాని, అప్రయత్నంగా కలిగిన గగుర్పాటు కేంచేస్తుంది? దేహమున పొడము ముచ్చెమట కేంచేస్తుంది? కంఠంలో కలుగు గద్గదిక కేంచేస్తుంది? ఆ సమయంలో తనకు కలుగు వలపుకోరికను మొదలంటా త్రుంచివేస్తోందే! అది శిశుహత్యతో సమానంకాదా? జీవాత్మను పీడించుటకాదా? మనఃకార్కశ్యంకాదా?

చంద్రమౌళి కేమీతోచలేదు. ఏం మాట్లాటానికీ కంపించిపోతున్నాడు. ఇంత విముఖంగా ఇంతగుండెనిబ్బరంతోవున్న జవ్వనిని తనబిగికౌగిటజేర్చుట కేది వెరవు? ఇట్టి య

మూల్యావకాశము పోతే మళ్ళీ ఎప్పుడైనా వస్తుందా? తనమనోవాంఛ ఇప్పుడు బహిర్గతం చెయ్యలేకపోతే, ఇప్పుడు సఫలీకృతం కాకపోతే తనకు జన్మజన్మాలకైనా ప్రణయ సిద్ధి అనేది వుంటుందా?

మనోహరంతమ్ముడు. నిద్దరపోతూనే వున్నాడు. ఆమె, పత్రిక చదవట మయిపోయి మణిచి చేతపుచ్చుకుంది. తీవ్రమతియైవుంది. ఎక్కడా తొణుకూ బెణుకూ లేకుండా కూర్చుంది. ఆమెకెదురుగానే చంద్రమౌళి కూర్చున్నాడు. మనోహరం చీరకుచ్చెళ్లు అతని పాదాలమీద నడయాడుతున్నాయి. ఇంగ్లీషూ తెలుగూ మిశ్రమంగా వాళ్లు మాట్లాడుతున్న మాటలు చాలా వింతగావున్నాయి.

చంద్రమౌళి తెగించి మనోహరం వక్షముపై చేయాన్చి, "నిన్ను నేను ప్రేమిస్తున్నాను" అని దీనంగా అన్నాడు విప్పారిన మోముతో.

ఒక అరనిమిషం అతనివంక రెప్పవాల్పకుండాచూసి అప్పుడతని చేయి తొలగించి పట్టుకుని, "మౌళీ! కూడదిది, నేను పరకాంతనుకానా?" అని జాలితో అంది మనోహరం.

"కావు నీవు పరకాంతవుకావు. నీహృదయం నీది. దానిని నీయిష్టమొచ్చినవారి కర్పింపగలవు. నీకు స్వతంత్రేచ్ఛగలదు." అని నొక్కినొక్కి పలికాడు చంద్రమౌళి.

"నాకు పెళ్ళికాకుండావుంటే పోనీ అల్లాగే అనుకునేదాన్ని. ఇప్పుడు నన్నొకయువకుని కిచ్చివేసింతర్వాత తదధీనంలో వున్నదాని నన్నమాటే. అతని కిష్టముకాని పనిని, నిన్ను ప్రేమించుట నీతోరమించుట అనేదాన్ని, చాటునగదా అని నేనుచేస్తానా? చేస్తే అది భర్తృద్రోహంకాదా? అందుకు నాఅంతరాత్మ అంగీకరించదు. ఈ నాయింద్రియలౌల్యము ను ప్రతిఘటించుట నావిధి. భర్తయెదుట ఒకమాదిరిగా నటించి చాటునొకమాదిరిగా నేను ప్రవర్తించలేను. నీభావములు విశాలములైన నౌగాక! అట్టి యౌదార్యము నాకింకా అలవడలేదు. నేను నీప్రేమకు పాత్రురాలను కాను. నన్నుమర్చిపో" అంది మనోహరం.

ఈ కాఠిన్యం ఈ శ్రీరంగనీతులు చంద్రమౌళికి వొళ్లుమండజేసినాయి. "నా కదంతా తెలియదు. నువ్విప్పుడు నాచిరమనోరథం సఫలం చెయ్యవలెను. నీయౌవనమాధుర్యాన్ని నేనెన్నాళ్ళనుంచో ఆశిస్తున్నాను. నన్నీ పెట్టిలో నువ్వొక్కమన్నప్పుడే నాకోర్కె ఈ రోజున తప్పక సిద్ధిస్తుందనుకున్నాను. మావూరుస్టేషనులో దిగకుండా నీతోపాటొచ్చేస్తున్నాను. ఈసారొచ్చేది బందరుస్టేషనే కూడాను; ఏంచెప్పావు నాకు? నన్నిక వేధించకు. ఈసారికూడా నన్ను తిరస్కరించావంటే నేనిక బతకను. ఈరైల్లోంచీ వురికి ఇదిగో ఆవచ్చే రాతితూముమీద పడి తలపగిలి చచ్చిపోతాను." అన్నాడు చంద్రమౌళి.

"అయ్యో పిచ్చివాడా! తొందరపడితే కోరికలు సిద్ధిస్తాయా? దేనికైనా తగినకాలం రావాలిగదా! ఇంకారెండేళ్లుపోతే నీభార్యే వస్తుందనుకుంటాలే! అప్పుడు మావంటి వాళ్ల వంక చూడవలసినఅవసరమేవుండదు నీకు" అని 'తమ్ముడూ! తమ్ముడూ! లే లే బందరొచ్చాం' అని పడుకున్న కుర్రాణ్ణి లేపబోతోంది.

చంద్రమౌళి ఇక సౌజన్యం పనికిరాదనుకున్నాడు, శుష్కసంభాషణతో కాలమంతా పాడుచేసికొన్నందుకు తన్నుదాను లోపలతిట్టుకుని, లేచి నిలబడ్డ మనోహరాన్ని తనహస్తవల్లరులతో పెనవేసి దగ్గరకు లాక్కుని గట్టి

గా ముద్దు పెట్టుకున్నాడు. మనోహరం ఉః, ఆః అంటూనే విడిపించుకొనుటకు పెనుగులాడుచున్న దానివలె తనయురము నెదురొత్తుచు వెనక్కులాగికొనుచు, సాగుచు, చుంబితాధరయై చురచుర చూచుచు ప్రియుని కేల వెనకకు నెట్టివేసెను. ఆనెట్టుకు వెళ్లి వెళ్లి చంద్రమౌళి అటువైపు తలుపుదగ్గర కూలబడ్డాడు. మొగచేతికి దెబ్బతగిలి నరం జివ్వుమనిలాగింది ఆ చప్పుడికి మనోహరం తమ్ముడులేచి రంగస్థలం పరికించి చూశాడు. ఆపిల్లవాని నిష్కల్మషాంతరంగమున వింతవింత భావాలు మొదటిసారి అప్పుడే అంకురించినాయి. మనోహరం, తమ్ముణ్ణి దిగమని, తానూదిగి యిద్దరూ చకచకా నడచి వెళ్లిపోయారు.

చంద్రమౌళి ఆమెవెళ్లిన జాడంబటే చూస్తూ రైల్లోనే అయిదునిమిషాలు కూర్చున్నాడు. తర్వాత నెమ్మదిగా దిగి ఎక్కడికో వెళ్లిపోయాడు.

౭

మనోహరం ఇప్పుడత్తారింటో కాపరం చేస్తోంది. ఆమెజీవితం ఒకేమాదిరిగా నడుస్తోంది. తెల్లారా పొద్దూకా యెడతెగకుండా యీకాపరం రెండేళ్లు చేసింది. రెండేళ్ల క్రితం ఆమెను చూసి మళ్లీ ఇప్పుడు చూసేవాళ్లకి ఆమెలో గలిగిన విపరీతపు మార్పు సులభంగా కనపడుతుంది. ఆమెకుగాని ఆమె ననువర్తించియున్నవారికి గాని అది తెలియదు.

భర్త పెద్దచదువు చదివాడన్నమాటే గాని నవ్యత అనేది ఏకోశాన్నీ కనబట్టంలేదు. పిల్లిమీద ఎలిక ఎలికమీద పిల్లి ఎక్కిస్తూ ఎదటివాళ్లను తికమకలు పెట్టే లక్షణాలు ఆయన్లో చాలావున్నాయి. లోకంలో నెగ్గటానిక్కావలిసిన పితలాట ముంది గాని. లోకాతీతమయిన ఆనందాన్ని పొందుటకు తగిన విశాలహృదయం, ఉన్నతాశయములు ఎక్కడాలేవు, ఇక విధవాడబిడ్డల ఇన్ఫ్లుయెన్సు మరీ అధ్వాన్నంగావుంది. వాళ్ళ అరుపులు వాళ్ళ ధూముధాములు మనోహరానికి అసహ్యంగావున్నాయి. కాని ఏంచేస్తుంది? వాళ్లయెదుట తనభర్తే నోరెత్త లేడు. తనచేత వాళ్లేమీ పనిచేయించరు, అలయనివ్వరు, సొలయనివ్వరు; కాని తనకోరికలకు నిరోధం కలిగిస్తారు- తనభర్తకు తనకు అన్యోన్యం పొసగనివ్వరు- అసలు మొగుడు చెప్పినమాట వినేవాడైతే వీళ్లందరిగోలా యెందుకు ? హార్మనీమీద సంగీతంపాడేటప్పుడుతప్ప యేఘడియల్లోనూ ఆమె కాయింటో సంతోషం కలుగకుండావుంది- ఒక్కొకరోజున తనవిద్యార్థినీజీవితము తలపునకు వచ్చినపుడుమాత్రే మామెముఖము తేటబారుతుంది. వీధంబటే వెళ్లు కాలేజీవిద్యార్థులను చూసినప్పు డామెహృదయంలో ఎదో చిర పరిచితమైన ఆవేశం కలుగుతుంది- అట్టి క్షణాల్లో ఆమె అప్పటి తనదుస్థితిని గ్రహింపగలుగుతుంది- గ్రహించి ఏంచేయగలదు? ఆ అనిష్టపుకాపరాన్ని అల్లాగే సహించి, అలవాటుచేసికొని కాలంవెళ్ళబుచ్చుతోంది. అప్పటికీ వాళ్ల తాతయ్యగారు నాలుగైదు నెలలకోసారి పుట్టింటికి తీసుకొస్తూనే వుంటారు. వచ్చింతర్వాత మళ్ళీ అత్తారింటికి వెళ్లాలంటే మనోహరాని కెంతో కష్టంగావుండేది. క్రొత్త కాపరమవటంచేత అల్లాగే వుంటుంది అని వాళ్లమ్మమ్మ తాతయ్య అనుకుంటూ వుండేవారు అంతేకాని అత్తారింటో పరిస్థితులు మనోహరం మృదుహృదయాని కేవిధంగావో త్రిడి కలుగజేస్తోందీ వాళ్ల కేం తెలుస్తుంది!

మనోహరం ఇప్పుడు ఆరోనెల గర్భిణి. వాళ్ల తాతయ్యగారు పురిటికి తీసుకువచ్చారు.

రోజులు సుఖంగానే గడిచిపోతున్నాయి. కాని నిర్వ్యాపారంగా వుంటంచేత ఏమీతోచటం లేదు. వెనకటి స్నేహితురాండ్రెవళ్ల కాపురాలకి వాళ్లు వెళ్టంచేత ఆమె కొవ్వూళ్లో అంతా కొత్తవాళ్లయిపోయారు. ఎరుగున్న వాళ్లే కనబట్టంలేదు. హైస్కూల్లో పట్టీలు కొడుతున్న మునుపటి తనసహాధ్యాయులు తమయింటిముందు పచార్లు చేస్తూండటం చూస్తే మనోహరానికి సరదావేసేది. వెనకటిరోజులు జ్ఞాపకమొచ్చేవి. ఇల్లా రెణ్ణెల్లు గడిచాయి. తొమ్మిదోనెల వచ్చింది. వచ్చిన రెండోరోజో మూడోరోజో అత్తారింటివద్ద నుంచి వుత్తరంవచ్చింది: తనభర్త వెంకట్రామయ్యకు టైఫాయిడ్ జ్వరం వచ్చిందనీ ఇంతవరకు పదికటిక లంకణాలనీ, డాక్టరు మరేం ఫర్వాలేదు నిమ్మళిస్తుంది అని చెబుతున్నాడనీ రాశారు. మనోహరాని కీవార్త చాలా కంగారూ భయం కలుగజేసింది. ఇల్లాంటి పిడుగులాంటి వార్తలామె యెన్నడూ వినలేదు. కాని జీవితం యెల్లప్పుడూ ఒక మాదిరిగా సాగివస్తుందా? అనుభవాలు అనేక రకాలుగా వస్తూంటాయి. వాటి నెదుర్కొని కరుకుదేరి నెగ్గుకురాగలవాడే ఈ ప్రపంచకంలో చచ్చేదాకా గట్టిగా నిలుస్తాడు. వాటికిలొంగి క్రుంగిపోయేవాడు మధ్యలోనే నశిస్తాడు. ఈలోకంలో నెగ్గాలంటే న్యాయాన్యాయాలతో పనిలేకుండా వుండాలి. ఇది వ్యక్తినిగురించేకాదు. న్యాయాన్ని పరిపాలింపవలసిన ఒక ప్రభుత్వం తాను ఏర్పరచిన శాసనాలను తానే ఒకప్పుడు అతిక్రమిస్తుంది. అడ్డగోలుగా పశుబలం ప్రయోగిస్తుంది. అల్లాకాకుండా ముక్కుకు సూటిగా పోయిందా ఆప్రభుత్వం పడుకోవలసిందే.

కాబట్టి న్యాయమే కావాలనేవాడు ఏనదీ తీరాన్నో ఏ అరణ్యప్రాంతాల్నో ఒక ఆశ్రమం ఏర్పరచుకుని ఉన్నదాంతో సంతృప్తిపడి తన ఉపాసన సాగించుకోవలసిందే. కొన్నాళ్లుపోయింతర్వాత ఆయన గొప్పతనాన్ని లోకం గ్రహించి తన్ను ఆహ్వానిస్తే ఆ గౌరవంపొందటానికి వెళ్ళవలసినవాడేగాని అల్లా కాకుండా తనంతటతాను లోకంలోకి వచ్చాడా అణగద్రొక్కి పారేస్తారు. లోకంతీరు ఇల్లావుంటుంది. ఈతీరుకే 'లౌక్యం' అనిపేరు పెట్టారు మనవాళ్లు. ఈలౌక్యంలో మూడుపాళ్లు 'అన్యాయం.' ఆనాలుగోపాలు ఈ అన్యాయాన్ని న్యాయంగా కనబడచేసే 'లౌక్యం'.

ఇక పాపపుణ్యాలసంగతీ యమలోకం సంగతీ పుస్తకాల్లో రాసి వుండటమేగాని చూసి వచ్చినవాడెవడూ లేడుగదా! తన ప్రాణం పోయింతర్వాత ఏంజరిగేదీ జీవికి బ్రతికుండగా తెలియదుగదా! తెలియనిదాన్నిగురించి దుగ్ధెందుకని లౌకికుని వేదాంతం!

ఉత్తరం అందిననాటి సాయంత్రపు రైలుకి శివయ్యగారు బయల్దేరి మనోహరం అత్తారింటికి వెళ్లారు- వెళ్లినవెంటనే తనభర్త కెలా వున్నదీ ఉత్తరం రాయమని మనోహరం వాళ్ళమ్మచేత మరీమరీ చెప్పించింది- అలాగేనని చెప్పి ఆయన వెళ్లాడు- వెళ్లి మూడురోజులైంది- నాలుగురోజులైంది- వారం రోజులు గడిచాయి- కాని అక్కడనుంచీ జాబేలేదు- ఇక్కడ వీళ్ళకు కంగారెక్కువైంది- ఇరుగుపొరుగు వాళ్లెంత ధైర్యంచెప్పినా వాళ్ళకు గుండె నిబ్బరం చిక్కలా- అమర్నాడు ఉత్తరంవచ్చినా రాకపోయినాకూడా మనోహరం, ఆమె తల్లీదండ్రీ ముత్తవ్వా బయల్దేరి వెళ్టానికి నిశ్చయించుకున్నారు. ఆరాత్రి ఎవరికీ నిద్దరపట్టలేదు- కునుకుపట్టిన కాసేపూ అన్నీ పీడకలలే!

ఎల్లాయితేనేం తెల్లవారింది. పదిగంటలైంది. పోస్టుబవాను మనోహరం తండ్రిపేర టెలిగ్రాంతీసుకొచ్చాడు. అదివుచ్చుకు విప్పుతూంటే మనోహరంతండ్రికి చేతులు వణికాయి. ఆటెలిగ్రాం శివయ్యగారే యిప్పించారు. వివరంగా లేదు. 'అందరూ వెంటనే బయల్దేరి రావలిసింది' అని వుంది. అదివరకే ప్రయాణానికి సన్నద్ధులయి వుంటంచేత ఏమీ జాగుచెయ్యకుండా పదకొండుగంటల బండీకి బయల్దేరి సాయంత్రం నాలుగ్గంటలకు గుంటూరు చేరుకున్నారు.

వాడిన మొహాలతో నవమాసాలూ నిండిన మనోహరాన్ని వెంటబెట్టుకుని వాళ్లూ వియ్యాలారింటికి చేరుకునేటప్పటికి వెంకట్రామయ్యని భూశయనంచేశారు.

౮

భర్త చనిపోయిన పదిహేనురోజులికి మనోహరానికి మగశిశు వుదయించాడు. శిశూదయంతో, మనోహరాన్ని పీల్చి పిప్పి చేయుచున్న భర్తృమరణదుఃఖం కొంత శమించిందికాని, వైధవ్యమంటే భయమెక్కువవుతోంది. అత్తగారూ మామగారూ బతిమాలుకోగా, మనోహరాన్ని చంటిబిడ్డనూ అక్కడే వుంచటానికి నిశ్చయించుకున్నాడు శివయ్యగారు. "మాకులదీపకుడు వాడేనండీ యిహ. ఇంతమాత్రపు అంకురం భూమిమీద పడేసిపోయాడు మానాయన. బతికి బట్టకట్టి పెద్దవాడై తే వాణ్ణి చూసుకునన్నా యీ పుత్రశోకం మర్చిపోతాం" అన్నారు మనోహరంఅత్తమామలు.

"అమ్మో్య, శివయ్యమామగారూ! ఈ ఆస్తిఅంతా ఎవళ్ళపాలుగానండీ. మీ అమ్మాయిని మీరు తీసుకుపోతే మాగతేంకాను. ఇప్పటికే సగంచచ్చివున్నాం, ఆపిల్లయినా మాతోపాటింటో చనుమానంగా వుంటున్న పిల్లగాని, పెళసరిగొట్టు పిల్లగనుకనా. మీ మనమడికేమీ ఫరవాలేదు. వాడిహ మావాడే అనుకుని వెళ్ళండి. కంట్లో పాపల్లే కాపాడతాం." అన్నారు ఆడబిడ్డలు.

మనోహరం అత్తారింటోనే దిగడింది. వాళ్లతాతయ్యగారు "కడుపులో యీదుఃఖం అట్టేపెట్టుకోకమ్మా, ఎంతమందికి రాలేదు ఇల్లాంటి కష్టం. వాళ్లంతా సుఖంగా బతికటం లేదా? భగవంతుడు నీకిచ్చిన యీనలకను చూసుకుని కష్టం మర్చిపో. ఉన్నదాంతోనే తృప్తిపడాలి నేనూ మీ అమ్మమ్మా నెల నెలకూ వస్తూనేవుంటాంలే. మనోవ్యాధిపెట్టుకోకు" అని మరీమరీ చెప్పి స్వగ్రామానికి వెళ్లారు.

ఇహ మనోహరం జీవితంలో క్రొత్తప్రకరణం ప్రారంభమైంది. గాయపడిన తన బ్రతుక్కి సలపరింత యెక్కువైంది. ఎదో కోల్పోయిన వస్తువుకోసం ఆమెకళ్లు వెతకటం మొదలుపెట్టాయి. ఆడబిడ్డలూ అత్తమామలూ తన్ను ఇదివరక్కంటే ఎంతో ఆదరంగానే చూస్తున్నారు. పసిబిడ్డను ఇహ సరేసరి. ఈగ వాల్నివ్వరు. తల్లికంటే యెక్కువగా వాళ్లే సమస్తపోషణలూ చేస్తున్నారు. ఆబిడ్డనెత్తుకోటానికిగాని ఆఖరుకి ముద్దెట్టుకోటానికిగాని మనోహరానికి అవకాశం దొరక్కుండావుంది. ఆమెకు ప్రపంచకమంటే యెంత విరక్తిపుట్టిందో అబిడ్డయందుకూడా ప్రేమనేదిపోయి అంతకంతకు విరక్తి యేర్పడుతోంది. ఇహ అబిడ్డ వాళ్ళబిడ్డయిపోయినట్టే. ఇల్లా అర్నెల్లు గడిచాయి. మనోహరం హృదయమిప్పుడు దేనికోసమో పరితపిస్తోంది. ఆమె కళ్లు దేనికోసమో వెతుకుతున్నాయి. అంతకంతకు దైన్యమేర్పడుతోంది. హృదయం

విశాలమవుతోంది. కష్టసహనంతోపాటు స్వతంత్రాలోచనకూడా అలవడుతోంది ఆమెకు. ఎందుకనంటే కష్టంసహించలేనివాడు సద్యస్సుఖాన్నే అపేక్షించి సంఘాదరణకు పాత్రుడు కాగోరి గ్రుడ్డిగా ఆసంఘనియమములనే అనుసరించును, కావున స్వతంత్రాలోచనకు అవసరముండదు.

మనోహరం ఇప్పుడు తనకాలాన్నంతా కావ్యపఠనానికి వినియోగిస్తోంది. స్కూల్లో చదువుతున్నప్పుడు కొన్నాళ్లు సాధికచేసిన కవిత్వాన్ని మళ్ళీ మొదలుపెట్టింది. ఇదివరకల్లా ప్రాచీనకవుల కృతులు మాత్రమే చదివిందిగాని ఆధునికకవిత్వం రుచిచూడలేదు. బస్తీకాపర మవటంచేత దిన వార మాస పత్రికలందుబాటులోవుంటున్నాయి. వాటిని చూస్తూండటం మూలంగా ఆమెలో నవవికాసోదయమవుతోంది. ఆమె భావాలు పరిపక్వదశకు వస్తున్నాయి. స్వార్థమనేదిపోయి ఔదార్యమేర్పడుతోంది. క్రూరమైన స్వార్థముతోకూడుకున్న హైందవ దాంపత్యధర్మములనామె యిప్పుడు ఖండిస్తోంది. ప్రేమ అనేది సర్వవ్యాప్తమై ఉండాలంటోంది. ప్రేమను కోరినవాళ్ల కల్లా యివ్వాలంటోంది. సంఘాన్ని ధిక్కరించాలంటోంది.

ఈ ఉద్రేకావేశాలే ఆమె పద్యాల్లోనూ కనబడుతున్నాయి. వ్రాతలోవున్న ఈధైర్యం మళ్ళీవాక్కులోలేదు. అత్తమామల అధీనంలోనుండి తొలగి స్వతంత్రురాలవుకమ్మని ఆమె అంతరాత్మ యెంతఉద్బోధన చేస్తున్నా, ఆమె ఒక్కమాటకూడా ఎదిర్చి పలుకలేకపోయేది. విజ్ఞానముచే నామె యిపుడొక నిండుమనిషి. ప్రేమతత్వమిప్పుడు బాగాగుర్తెరిగినది. ప్రపంచకమెంత క్రూరమైనదో ఆమెకిప్పుడు తెలుస్తోంది. వెనుకటి అనుభవాలిప్పుడు స్మృతికి వస్తున్నాయి. ఆనాడురైల్లో ...తనయధరముపై ...చంద్రమౌళి... ఉంచిన...ఆచుంబనముద్ర ... ఇప్పు డలలాడుతోంది. ఒకసారి తనముఖాన్ని అద్దంలో చూసుకుంది. మూడేళ్ళక్రిందటి తనముఖాన్ని ఒకసారి తలచుకుంది, కన్నీరుగార్చింది. ధైర్యం తెచ్చుకుంది. మళ్ళీ చంద్రమౌళి స్మృతికి తగిలాడు. చదువుదామని ఏదోపుస్తకం తెరిచింది. కాని యేపుటతీసిచూసినా ఆమెకళ్ళకు చంద్రమౌళి కనబడుతున్నాడు. మర్చిపోవాలని ప్రయత్నంచేసింది. మర్చిపో లేకపోయింది. ఈ విధంగా ఇంకోమూడునెల్లు గడిచాయి. ఆమెలో అంతకంతకు దుఃఖం, కోపం పుంజీభూతమయి ప్రళయచిహ్నాలు కనబడుతున్నాయి. ఒక్కసారి యీసంసారబంధాలు తెంచుకుపోయేటట్టుగావుంది చూస్తే. ...ఆసంచిక పంపినవారిపేరు దానిమీద లేదు; అది చెన్నపురినుంచి వచ్చింది. పోస్టుజవాను తీసుకొచ్చి గుమ్మంలోనుంచున్న మనోహరంచేతి కిచ్చిపోయాడు. ఆమె దానిని విప్పిచూసింది. అదొకనూతన మాసపత్రిక. సంపాదకుడు: మ. చంద్రమౌళి. అందులో అన్నికథలూ, పద్యాలూ, నాటికలూ, ఇంకా ఇతరసారస్వతవ్యాసాలూను. మనోహరం అవన్నీశ్రద్ధగా చదివింది. ఆమెలో ఒకనూతనపరివర్తనం కలిగింది. సంపాదకుడు చంద్రమౌళి. అతనురాసిన "హైందవదాంపత్యం—స్వార్థప్రేమ" అనేవ్యాసం నాలుగుసార్లు చదివింది. ఆమెహృదయం మారుమ్రోగింది. తలపంకించింది. "ఊఁ"అంది. మనస్సులో ఏదో నిశ్చయించుకుంది. పత్రికపేరు చిరునామా కాయితంమీద రాసుకుంది. ["విశ్వంభర", సంపాదకుడు : మ. చంద్రమౌళి, మైలాపూర్, మద్రాసు.] కాయితంమడిచి జాగర్తచేసుకుంది. "చంద్రమౌళి పత్రికాసంపాదకు

డయాడూ" అని తనలో తను అనుకుంది. ఆ రోజు సాయంత్రమే, అదివర కెన్నాళ్ళకిందో పెట్లో పెట్టి దాచినచీరలు నాలుగూ బయటికి తీసింది. మూడింటిని సూట్ కేసులో సద్దింది. ఒకటి బల్లమీద పెట్టింది. తన రెండు వేల రూపాయిల నగలూ గుడ్డసంచీలో పెట్టికట్టి సూట్ కేసులో పెట్టింది. పెట్టికి తాళం వేసింది ఇదంతా తనగదిలోనే; ఎవళ్ళూచూడకుండాను. రాత్రి భోంచేసి మామూలుప్రకారం పోయిపడుకుంది. ఒంటిగంటకు మెలకువ వచ్చింది. కలంకాయితం తీసుకు నిల్లా రాసింది.

"శ్రీమామగారికి :—

ఇది మీకు నాఅంత్యసందేశం. నాస్వాతంత్ర్యాన్నిన్నాళ్టికైనా నేనుపయోగించుకోగలుగుతున్నందుకు నాతోపాటు మీరుకూడా సంతోషించాలి. మీయింట నాబిడ్డను వదలిపెట్టి వెడుతున్నాను. మీరుకోరినట్లు వాణ్ణి మీగృహదీపకుడే కానియ్యండి. వాడు బుద్ధి ఎరిగినప్పుడు తనకు తండ్రిలేనట్టే తల్లీ లేదని భావించుకుంటాడు. ఈనాపలాయనము ప్రేమాన్వేషణముకొరకని సిగ్గువిడిచి చెప్పటకు సాహసించుచున్నాను. నాకొరకు మీరు వెతుకుట నిష్ప్రయోజనము, నిరర్థకమూను. నా రెండు వేల రూపాయిలనగలూ నాతో తీసుకుపోతున్నాను. ఎక్కడికిపోతున్నానో నాకే తెలియదు. కాని యెక్కడో ఒకచోట సుఖంగా జీవించియే యుంటానని మాత్రం మీకు అభయమిస్తున్నాను. హేయమైన ఆత్మహత్య చేసుకుంటానని మాత్రం మీరెన్నడూ అనుకోవద్దు. ఒక వేళ మీరు నన్ను వెతికి తీసుకువచ్చినా నేనిక్కడుండేదాన్నిగాను. నాజీవితాశయ సాఫల్యమునకైయే ఈయాత్రమీద వెడుతున్నాను. ఈసంగతులే మావాళ్ళకు తెలియజెయ్యండి. నాబిడ్డనుమాత్రం మీరు జాగ్రత్తగా కాపాడుకోండి. నేవెడుతున్నాను."

అపుత్తరం తీసికెళ్ళి తనమామగారు రోజూ చూచుకునే పంచాంగంలో మణిచిపెట్టింది. ఇంటో అందరూ మంచిగాఢనిద్రలోవున్నారు. తనగదిలోకి తిరిగివచ్చింది. తలదువ్వుకుంది. భర్తపోయింతర్వాత తెగించి ఆపని చెయ్యటానికి అదేమొదలు. బల్లమీది గులాబీరంగు చీరకట్టుకుంది. రైక తొడిగింది. విడిచిన తెల్ల మల్లు ముక్కలుముక్కలుగా చించి అక్కడ పోగువెట్టింది. ఒకసారి అద్దంలో చూసుకుంది. ఒకసారి గడియారంవంక చూసింది. మూడుగంటలైంది. ఆ బహుళపక్షరాత్రి అప్పుడే చంద్రోదయమైంది. విద్యుద్దీపాలార్పారు. సూట్ కేసు చేతబుచ్చుకుంది. మెల్లిగా గదిలోంచి సావిట్లోకి వచ్చింది. సావిట్లోంచి నడవలోకి వచ్చింది. నడవతలుపుతీసి బయటికివచ్చి మళ్ళీ తలుపుదగ్గరగావేసింది. మెట్లుదిగి వీథిలోకి వచ్చింది. చకచకానడిచి రైలుస్టేషనుకెళ్ళింది.

౬

విశ్వంభరలో ఇప్పుడు మనోహరంపేరట ప్రేమగీతాలు పడుతున్నాయి. అవి చెన్నపురి వాసనలు వెదజల్లుతున్నాయి. కవితాలోకంలో ఆమెపేరు తరచు వినవస్తోంది. పట్నాల్లోనే కాకుండా పల్లెటూళ్ళల్లోకూడా మనోహరం ఆధునికాంధ్రకవయిత్రులలో అగ్రగణ్యయనుమాట అందరిచెవుల్లోనూ పడుతోంది. ఆమెపద్యాలు ప్రచురించటంమూలంగా 'విశ్వంభర'కు దేశంలో వ్యాప్తిగలిగి చందాదారులు విరివిగాచేరుతున్నారు. విమర్శకులు ఆమెపద్యాల్లోకల నవ్యత, సారస్యం ఇతరపత్రికల ముఖంగా లోకానికి తెలియజేస్తున్నారు.

అవ్వాళ అది జనవరి అయిదోతేదీ. సెంట్రలుస్టేషన్లో వాల్టేరుపాసెంజరు వచ్చిఆగింది. సాయంత్రం నాలుగున్నరకు కుడిచేతిలో "విశ్వంభర" జనవరి సంచికను పుచ్చుకుని ఎడం

చేత్తో ఎడంబుజానికే మూడేళ్ల కుర్రాణ్ణెత్తుకుని ఒక వ్యక్తి రైల్లోంచి దిగాడు. బస్సులో ఎక్కి మైలాపూరుకి టిక్కట్టు పుచ్చుకున్నాడు. ఆమనిషికి గడ్డంమాసింది. ప్రయాణపు బడలిక ముఖంలో కనబడుతోంది. ఎంతో దీనంగా వున్నాడు. కోటుతొడుక్కున్నాడు. గుండీలు పెట్టుకోలేదు. పట్నానికొక్కత్తమనిషి అని అతని చూపుల్నిబట్టే తెలుసుకోవచ్చు.

మైలాపూరులో కారుదిగి వీళ్లనీ వాళ్లనీ అడిగి తెలిసికొని "విశ్వంభర" కార్యాలయం చేరుకున్నాడు. కాని అప్పటికే రాత్రి ఏడు గంట లవటంచేత మూసేసుంది. అక్కడో పెద్దమనిషుంటే ఆయన్ని "ఇదిగో చూడండి ఈవిశ్వంభర పత్రిక సంపాదకుడు మ. చంద్రమౌళిగారట. వారినివాసమెక్కడో చెప్పగలరా?" అని అడిగాడు. ఆపెద్దమనిషి చాలా మంచివాడు, నిదానస్థుడు కాబట్టి ఈవ్యక్తిని వెంటబెట్టుకొని "శారదాభవనం" దగ్గిరికి తీసుకువెళ్లాడు. "ఇదేనండి చంద్రమౌళిగారి వాసగృహం" అని చెప్పి వెళ్లిపోయాడు. వీధి గేటు దగ్గరగా వేసుంది. వాకిట్లో బంట్రోతు కునికిపాట్లు పడుతున్నాడు. వాడితో చెప్పేదేమిటని అగంతుకుడు చప్పుడు చేయకుండా గేటు తీసుకు లోపలికి ప్రవేశించాడు. బుజంమీద పిల్లాడు బుజంమీదే నిద్రపోతున్నాడు.

గేటు దగ్గిర్నుంచి మందిరద్వారం దగ్గిరికి తీసుకువెళ్లే దారి కిరుప్రక్కలా పూలతోటలున్నాయి. నైట్‌క్వీన్ వాసనలు వెదజల్లుతోంది. భవనంలో విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. ఆవరణలో ప్రవేశించిన వ్యక్తి ముందుకు పదిగజాల మేర నడిచాడు. అక్కడాగాడు. అతన్ని ఆపిన దొక మనోహరదృశ్యం. దారి కెడంచేతివైపున పూలతోటలో అశోకవృక్షంకింద, ఎలిక్ట్రిక్ బల్బుల కాంతిలో, మెరుస్తూ తళతళ్లాడుతూ యిద్దరు నవనాగరికులు ఒకపురుషుడు, ఒక స్త్రీ. స్త్రీ ఒకమృదుధవళశయ్యపై పడుకునివుంది, ఆమెప్రక్కనే ఆపురుషుడు కూర్చున్నాడు—ఒకచేయామెను దాటవేసి, రెండవచేతితో ఆమె కోమలహస్తమునుబట్టి, ఆమె చిరునవ్వుమోముపై దృష్టి నిలిపి, ఆమెతో ఏదో మాట్లాడుతున్నాడు—ఆదృశ్యంచూసి ఆగంతుకుడు చకితుడయాడు. అవి అతనికి పరిచితముఖములే. "కానీ ఏం మాట్లాడుతున్నారో విందాం, రానేవచ్చాం గదా, ఇంతలో తొందరెందుకు!" అనుకుని పూలచెట్లచాటులనుండి నాలుగడుగులు పక్కపక్కలనే నడిచి తీగపొదచాటున ఒదిగి నుంచున్నాడు.

"మనోహరం! మనమిద్దరం మళ్లీ యీ జన్మలో కలుసుకోగలుగుతాం, ఇల్లాసుఖిస్తాం అని నే నెన్నడూ అనుకోలేదు స్మా."

"అవును, ఎల్లాఅనుకుంటాం? జీవితంలో వచ్చే అనుభవాలు మనతో చెప్పివస్తాయి గనుకనా. నాభర్త పోతాడు; నాకింత చిన్న వయస్సులోనే వైధవ్యంవొస్తుంది అని, అంతమంది దైవజ్ఞశిఖామణులతో మా తాతయ్య ఆలోచించాడుగదా, ఒక్కడైనా చెప్పగలిగాడా? అందాకా యెందుకు, మౌళీ! ఇప్పుడింత సుఖంగా వున్నాంగదా, రేపొద్దున యేం అవాంతరమొస్తుందో నువ్వుచెప్పగలవా? అందుకనే, ఎప్పటికి తగిన యెత్తు అప్పటికివేస్తూ తననెత్తిమీద పడవలసినవిగూడా నమ్మకంగా ఇంకోడినెత్తిమీదికి తోస్తూ కాలంగడుపుకు వచ్చేవాడే ఈలోకంలో సుఖపడతాడనుకుంటాను."

"అసలీప్రపంచకంలో నిన్ను ప్రేమించిన వాళ్ళలో మొట్టమొదటివాడను నేనేఅనుకుం

కొరవకు ఈసంచికలో ౩౦-వ పేజీ చూడుడు.

# కాఫీ గ్రాడ్యుయేటు పెట్టిన తొలి తద్దినం

రచయిత :

భావరాజు నరసింహారావు

అసలు యీతద్దినాలు పెట్టడమన్నా, పెట్టేవాళ్ళన్నా నాకు ఆదోవిధంగా ఉంటుంది. తద్దినం పెట్టామంటే మనపితృదేవతలు యీభోక్తలద్వారా—హోటల్ నుంచి 'టిఫిన్ కారియర్'తో తెప్పించుకు తిన్నట్టు--తృప్తిపడుతున్నారని వాళ్ళనమ్మకం. వాళ్ళ పేరు చెప్పుకుని మనం సుష్టుగా పండులాగు తినడానికి తద్దినంపెట్టడమా? పదిమంది బ్రాహ్మలకు అన్నదానంచెయ్యడం మంచిదంటారూ? కావచ్చు కాని పదివేలు వడ్డీకి తిప్పుతున్న బ్రాహ్మలకు పంచభక్ష్య పరమాన్నాలతో పదిమందికి భోజనంపెట్టేకన్నా ఆడబ్బులో నిరుపేదలకు నూరుమందికి కడుపు నిండాఅన్నము పెట్టవచ్చునే! ఇల్లా వితండవాదంచేస్తావనే, మావాళ్ళంతా నన్ను ఏబ్రహ్మసమాజంవాడో, కిరస్తానివాడో అయిపోతాడని అనుకుంటూంటారు.

ఇలాటి పరిస్థితుల్లో నేనే తద్దినంపెట్టవలసొచ్చింది- నేను పట్నంలో చదువుకుంటూండగానే మాఅమ్మ చనిపోయింది. నాచదువు పూర్తయి యిల్లు చేరేవరకు మానాన్నగారే చేస్తూండేవారు ఆకర్మకాండ అంతా. ఈసారి తద్దినం నేనుపెత్తేనేగాని వీల్లేదన్నారు పెద్దలు—ముఖ్యంగా మానాన్న. మూర్ఖిస్తే మరియాదగా ఉండదని అంగీకరించాను.

మొహంకడుక్కోగానే 'అధునికామృతధారలు' (కాఫీ) పుచ్చుకుంటేనేగాని ఆత్మారాముడి ఆరాటం కుదుటపడదు. తద్దినం రేపనగాను, తద్దినంనాడు కూడా రాత్రిళ్లు భోజనం చెయ్యనివ్వరు సరికదా, పడుకునేటప్పుడు ఒక్కకప్పు 'ఓవల్టిన్'నా పుచ్చుకోనివ్వడానికి ఒప్పుకోరుట పితృదేవతలు. ముందు మన ఆత్మారాముడు—అంటే యీ భౌతికశరీరం—స్వస్థతగా ఉంటేనే కాదండీ మనం నాలుగుకాలాల పాటు బట్టకట్టి, పది తద్దినాలు పెట్టడం!

మాటవరసకు చెప్తున్నా. ఓమాటు మాఅత్తవారింటికి వెళ్లాను. (అసలు 'పీబెర్రీ'పొడుంలేకుండా పొలిమేరదాటను—యింతకూ గ్రహచారం కొంది...) వాళ్ళింటో కాఫీతాగే—కాదు పుచ్చుకునే—'మోడరన్ జెంటిల్మనే' లేడు. పైగా ఆప్రాంతాల్లో కాఫీదొరకదు. (అంటే యీసంగతి కొన్నిసంవత్సరాలనాటిది—యిప్పుడు అయ్యరుహోటలు లేని ఊళ్లే లేవుగా ఆంధ్రదేశంలో!) పోనీ వెంటనే తిరిగివచ్చేద్దామంటే పెద్దది అత్తగారు చిన్నబుచ్చుకుంటుంది. అసలు కారణం...మీతో అబద్ధమెందుకు? చేసిన పాపం చెప్తేపోతుంది—(చెప్పినాపోదంటేమాత్రం చిక్కువస్తుంది)-మావాణిని అంతత్వరలో విడిచి రాలేకపోయాను. మధ్యాన్నందాకా అల్లాగే నాదుగా ఉండి మళ్ళీ మూడుగంటల కాఫీవేళయ్యేసరికి...ఏమైందనుకున్నారూ?...భీకరు భూకంపంలాటిదేదో శరీరంలో పుట్టి నోటమాటలేకుండా కొయ్యబారిపోయాను. ఆరోగానికి కాఫీయేగాని యింకేయింజక్షన్లుగాని, ఉమాపతి (హోమియోపతిక్) మాత్రలుగాని పనిచెయ్యవు. ఏదోచేసి నన్ను మళ్ళీ మీకు, మావాణికి ఒప్పచెప్పిన మాఅత్తగారికి మిక్కిలి కృతజ్ఞులం. అవకాశంచూసుకుని ఆవిడ లక్షవత్తుల నోము సందర్భంలోనన్నా ఆవిడ షష్టిపూర్తి మహోత్సవం జరిపితే ఋణవిముక్తి కలుగుతుంది.

అసలు యీ దిక్కుమాలిన కాఫీ ఆవిక్టోరియా హాస్టల్లో అలవాటైంది. అంతకుముందు శుభ్రంగా చద్దన్నం తిన్నరోజుల్లో యింతకంటె వెయ్యిరెట్లు ఆరోగ్యంగా ఉండేది. ఇంతకూ మగవాణ్ణయి పుట్టడంలో ఆవిడ తద్దినంకాదుగాని నాతద్దినమయ్యేలాగుంది.

ఎల్లాగూ తప్పదని నిశ్చయించి బ్రాహ్మల్ని తొమ్మిదిగంటలకే రమ్మని గట్టిగా చెప్పాను. (మరి అలా అంటేనే గాని యే పదకొండుగంటలకో గాని రారుగా!) పదిగంటలకల్లా ఎలాగో వంటపూర్తిచేసి 'వంట ఆలస్యంలేదం'ది మావాణి. ఏంలాభం? అనుకున్నంత పనీ జరిగింది! బ్రాహ్మలు విపులేరు. అయ్యరు దేవాలయంలో.........ఏవన్నా......కక్కుర్తి పడ్డారేమో! బైటికివెళ్తే నేనుకూడా అంతపని చేస్తావని మానాన్నగారు నాకు కాపలా.

గడియారంచూస్తూ యీదొంగముండావాళ్లు యింకారాలేదు కొత్తవాళ్ళని మాట్లాడితే మంచిదంటూండగా బ్రాహ్మలొచ్చారు పన్నెండింటికి. వాళ్ళని పథాచేసి సాంబారుచేసేటంత హంగామాచేసి గబగబా స్నానంచేసి తడిపొడి బట్టలతోనే (ఎండాకాలంలోనన్నా పోయిందికాదు మాఅమ్మ) ఉపక్రమించాం.

ఎరుగున్నారుగా బస్తీబ్రాహ్మల మంత్రాలవేగం! 'ఓం కేశవాయిస్వాహా' దగ్గరనుంచి ఒక్క పొడుం పిసరుతో 'హరేశ్రీకృష్ణాయనమః' దగ్గరకు ఒక్కటే కప్పుగంతు. అలాగే అరగంటలో మెల్బోర్న్ ఎయిర్ రేస్ స్పీడ్‌తో భోక్తాభోజనఘట్టందగ్గర కాసేపు ఆగి బొగ్గువేసుకుని, పిండప్రదానస్టేషను చేరాం. ఇంతవరకూ 'మమ' అనుకోవటం, 'జంధ్యం' తిప్పటం మినహాగా మిగతా పనంతా బ్రాహ్మణే చేశాడు.

దొడ్లోనుంచుని మళ్ళీ ఒక్కపొడుంపట్టులాగి పిలకదులుపుకుంటూ "ఆఁ! మీనాన్నగారి పేరేవిటండీ మర్చిపోయాను" అన్నాడు బ్రాహ్మడు. దేనికోననుకుని 'రామారావుగారు'ని చెప్పాను. 'సరే! సరే! మొదటపిండం పుచ్చుకోండ'న్నాడు. బ్రతుకు జీవుడా ఏమోననుకున్నా బ్రాహ్మడు బహుమంచివాడనుకుంటూ మొదలుపెట్టాను భోజనం. ఇంతలో ఏదో మంత్రంపూర్తిచేసి 'రెండోది పుచ్చుకోండ'న్నాడు. "ఊ" అన్నాను. మళ్ళీ యింకోమంత్రం పూర్తిచేసి 'మూడోది' అన్నాడు. నాకు చెడ్డకోపం వచ్చి "మొదటిదంటే ఆకలిమీద తొందరగా వెళ్ళింది గాని యింత పెద్దముద్ద అంతతొందరగా ఎల్లా తింటాననుకున్నారయ్యా?" అన్నాను. నాకేకలువిని మానాన్నవచ్చారు సాలిట్లోంచి. ఇదంతా వంటింట్లోంచి చూచి గాజుల్ని వాణి విరగబడినవ్వుతోంది.

పాపం బ్రాహ్మడు తెల్లబోయి 'అయ్యా! మీ అల్లుడుగారికి అనుభవంలేనట్లే ఉందే? నేను యథాశాస్త్రీయంగా 'యజమానస్యపితుః......' అని మంత్రంచెప్తూంటే...వాటిని భోంచేస్తున్నారు చూశారా!' అని నామీద నేరారోపణచేశాడు.

ఇంతకూ నేచేసిన నేరమేమిటట—'తద్దినాలకి పిండాలు రసీదులంట. నేనారసీదుల్నే......'

'అల్లుడుకాదు నీపిండాకూడూ కాదు. బతికున్నవాడికి నాకే తద్దినంపెట్టిస్తూ, వాడితప్పులు దిద్దుతున్నావా? అప్రాచ్యపు......' అని నాలుగు...లో బ్రాహ్మడికి స్వస్తిచెప్పి, 'ఎన్నిచదివినా ప్రపంచజ్ఞానంలేని—పశువు'నని నాకక్షింతలువేసి యథావిధిగా మర్నాడు తద్దినంపెట్టించారు దగ్గిరుండి.

అంతే, మళ్లా మాయింట్లో ఏశుభాశుభాలు వచ్చినా ఆబ్రాహ్మడు రాకపోగా ఆయన ఎరుకలో ఉన్నవాళ్ళను కూడా మాగడప తొక్కనివ్వలేదు.

నిజానికి మానాన్నగారు అగ్గిరాముడు కాకపోతే-మాకాలేజీలో తద్దినాలగోలేమీ చెప్పద్దే నాకెలా తెలుస్తుంది చెప్పండి? మన ఆంధ్రాయూనివర్సిటీవారన్నా యీ తద్దినాల ప్రాక్టికల్ కోర్సును పెట్టకపోవడం చాలా శోచనీయమైన విషయం. పోనీ నేనుమాత్రం తెలివితక్కువ ఉంటనా! ఏదో రెండు అక్షరాలు సంపాయించుకున్నానా? అయినా యిదే మొదటిదికాబట్టి...అటువంటివాణ్ణి నన్ను పట్టుకుని—అందులో వాణి ఎదట—పోనీ యేహిందీలోనన్నా యింగ్లీషులోనన్నా కాకుండా, 'ప్రపంచజ్ఞానంలేని......' అంటే, నాకు, పైకేమీ అనలేకపోయినా, గర్రగా ఉండదూ? ఇదే ఏ బెంగాలీవాడో ఐతే ఊరుకుంటాడూ? అనకూడదుగాని, తండ్రయ్యేది, తాతయ్యేది—.

# జంతువులలో
# అన్యోన్యసహకారము: అనాథశిశురక్షణము

రచయిత:

ఓరుమళ్ల విశ్వనాథము

జీవితమహాసమరములో జంతువులు ఒండొంటికి చాల సహాయముగా నుండగలవు. అందుకొరకై యవి యనేకవిధములుగా ఆకస్మిక తాత్కాలిక మైత్రులు చేసికొనుచుండును. మరియు నాపదలోనున్న తమ బంధుకోటికి శక్తికొలది సహాయము చేయుచుండును. మందగాను జంతువుల కన్నిటికిని తమతమ స్వీయక్షేమ మెంతముఖ్యమో, తమ మంద యొక్క క్షేమముకూడ యంతముఖ్యమే.

స్థిరనివాసము లేర్పరచుకొని, కలసి నివసించు జంతువులు తమ కితరులనుండి యేదైన హానికలుగు సూచనలు కనబడగానే, తత్క్షణము తమయంతఃకలహములు మరచిపోయి, యేకమై శత్రువు నెదుర్కొనును; గుంపులు గుంపులుగాచేరి తిరుగాడు జంతువులు తమ దిక్కునకు శత్రువు వచ్చుచున్నట్లు తోచగనే తమ మిత్రబృందములకు తప్పక తెలియజేయుచుండును.

సమానశత్రువువలని భయమువలన నొకే గుంపులోని జంతువులన్నియు కలియుట మాత్రమేకాదు; వేర్వేరు జాతులలోని జంతువులుకూడ మందలుమందలుగా చేరుచున్నవి. దీనికి కారణమేమన: ప్రతిజాతికిని ఒక ప్రత్యేకగుణవిశేషముకలదు. కనుక యిట్టి వివిధజాతులును తమలో మైత్రివల్ల నాశనమునుండి తప్పించుకొనుట కెక్కువ వీలుకలదు.

లేళ్లు, అడవిగాడిదలు, జిరాఫీలు తమతమ ప్రత్యేకగుణములయొక్క సమిష్టి లాభమును పొందుటకై యొండొరుల జట్టులలోనుండును- లేడికి చాల బాగుగా పసిపట్టుగుణముకలదు; మామూలు పరిస్థితులలో నది చాలదూరమునుండియే శత్రువులరాకను పసిపట్టగలదు. అడవిగాడిదకు చాల తీక్ష్ణమైనచూపు, వినికిడియుగలవు. జిరాఫీ పొడవుగానుండుటవల్ల నలుదిక్కులు చూచి కనిపెట్టగలదు; కాని దానిధ్వని యవ్యక్తముగుటవల్ల తనభీతిని యితర జిరాఫీలకు తనంతట తాను తెలుపలేదు, అడవిగాడిదచేత నేలపై పాదధ్వని చేయించియు, ముప్పునకు సూచనగా నరపించియు మాత్రమే తెలుపగలదు-

అన్యోన్యలాభములపై యాధారపడిన కొన్ని కొన్ని స్నేహములు చాల వింతగా నుండును- దీనికి నిదర్శనము మొసలికిని, ఉల్లంకిపిట్టకును కలమైత్రియే- ఉల్లంకిపిట్ట మొసలినోటిలోనికి నిర్భయముగాపోయి దాని దంతములయొద్ద చేరిన క్రిములను తినివేయును- మొసలి యాపిట్టయొక్క రాకను చూడగనే తననోటిని తెరచియుంచుటయే కాక, ఆపిట్ట మరల వెళ్ళిపోవువరకు తననోరు

మూతపడకుండ జాగ్రతపడును- ఈపిట్టతప్ప మరేజీవియు మొసలి యందుబాటులో క్షేమముగా నుండజాలదు-

ఇట్టి సేవనే ఒకజాతి తెల్లకొంగ (క్యాటిల్ ఎగ్రెట్) గేదెలు మొదలగు పశువులకు చేయును- ఇది పశువులపై వ్రాలి వాటి శరీరముమీఁది గోమారులను తీసి తినివేయును- ఉల్లంకిచేయుచున్నంత హానికరమైన పని చేయకున్నను, యిది పశువులకు నమూల్యమైన సేవచేయుచున్నది-

జంతువుల మందలలో సాధారణముగ రెండుమూడు తల్లులుచేరి, మైత్రికల్పించుకొని, తమపిల్లలు కలసిమెలసి యాడుకొనుటకు వీలుకలుగ జేయుచుండును- ఈవిధానము వలన తల్లులు సంరక్షణవిధులను సరిగా నెరవేర్చుటకు వీలగును- ఎట్లనగా : అవి కలిసి తమ పిల్లలు విపరీతముగా నల్లరిచేయకుండ వాటిని అదుపాజ్ఞలలో నుంచగలుగును- గేదెలు ఇంతకంటె మరియొకమెట్టు పైకెక్కినవి- చీకటిపడగనే యవి కలసి రాత్రించరములైన క్రూరమృగములవలన హాని లేకుండ తమపిల్లలను రక్షించుకొనును-

ప్రతితల్లియు ప్రత్యేకముగ తనపిల్లలను రక్షించుకొనదు; అనేక తల్లిజంతువులు తమ తమ పిల్లలతోచేరి పిల్లలను మధ్యనుంచి, వాటి చుట్టును వలయాకారముగ తాముండును- అట్లు తమ పిల్లలవైపు తోకలుంచి, తమ కొమ్ములను శత్రువులవైపునకు త్రిప్పి యవి నిలచినపుడు ఆకలిగొన్న సింహములుకూడ భయపడి వాటికి దూరముగా నుండును-

జంతుశాలలలో నున్నవికాక స్వేచ్ఛగల జంతువులన్నియు నవసరమగునప్పుడు తమ జాతి జంతువులకు చేదోడుగనుండును- అవి చేయుసేవయు, అవిచూపు దయయు అపారము, అత్యాశ్చర్యకరము- అన్నిజాతుల జంతువులును తమకుటుంబములోని యేవ్యక్తికైనను కలిగిన గాయమును నాకి శుభ్రము చేయును- సింహము మొదలగునవి తమ కుటుంబములోని యశక్తములైన వ్యక్తులకు నాహారముకూడ దెచ్చియిచ్చును-

ఏనుగులుకూడ గాయపడిన తమ సహచరునికి సహాయముచేయుట కలదు- ఒక మంద యీదుచున్నప్పుడు ఏపిల్లయేనుగైనను అలసిపోయినయెడల దానికి సహాయముచేసి యది మునిగిపోకుండ తక్కినవి కాపాడును-

'బీవరు' అనునొక (నేలను నీటనుతిరిగెడి) చతుష్పాదజంతువు చాలయౌదార్యముకలది. బాలెంతరైన 'బీవరు'న కెచ్చటనైన తల్లిలేని మరియొక 'బీవరు' శిశువు కనబడిన యెడల తక్షణ మా శిశువును తీసికొనిపోయి తలపిల్లలతోపాటు పాలిచ్చి పెంచును-

జంతుశాలలలో మాత్ర మనేకవిధములైన మైత్రులు జరుగును- కాని వాటివల్ల కేవల సహచరత్వముతప్ప వేరువిధమైన యన్యోన్య లాభము లేదు- కాని యేకాకులైన స్త్రీజంతువు లనాథశిశువులను పెంచుకొనుట మున్నగు సత్కార్యములుచేయును- అప్పుడప్పుడు మాత్రము బలవంతమైన జంతువు బలహీనమైనదానితో మైత్రిజరుపుట మున్నగు మనస్సు కరగించు మైత్రులు కాన్పించును.

[డెయిలీస్కెచ్ : 25-వ ఏప్రిల్ 1935 సంచికలో హెలెన్. ఎమ్. ఫైడ్‌బోరక్ అను ఆంగ్లేయుని యొక్క "Animals that arrange Child-Welfare centres" అను వ్యాసముయొక్క స్వేచ్ఛానువాదము.]

# మనుచరిత్రము రాయల ప్రబంధయుగ ఆదికావ్యముకాదు

రచయిత :

దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి

పారిజాతాపహరణ మనుచరిత్రముల పౌర్వాపర్యములను చారిత్రక కావ్యసాధనములతో చర్చించుట ఈవ్యాస ప్రధానోద్దేశము. కాని, ప్రస్తుతము సరియైన కాలనిర్ణయము చేయజాలను. ప్రారంభమున పారిజాతాపహరణ మనుచరిత్రముల కాలనిర్ణయపూర్వ చరిత్రములను సింహావలోకనము గావింతము.

క. మనుచరిత్రమున రాయచూరుముట్టడి లేదా?

"కళింగ దిగ్విజయయాత్రలోఁ బెద్దనాది కవులు రాయలవెంటనుండిరని కుమార ధూర్జటి కావ్యమునందుఁ జెప్పఁబడినది. కటకదిగ్విజయమునకుఁబూర్వము పారిజాతాపహరణమును, ద్వితీయ కళింగదిగ్విజయానంతరమున మనుచరిత్రమును వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. ఈ రెండు కావ్యములలోని యీ క్రింది పద్యములఁ జూడనగును :—

గీ॥ బలనికాయంబు కాలిమట్టులనడంచుఁ
గటకమును నింక ననుచు నుత్కలమహీశుఁ
డనుదినమ్మును వెఱచు నెవ్వనికి నతఁడు
రాజమాత్రుండె శ్రీకృష్ణరాయవిభుడు॥
పారి. 1-28

మాడెములు చేరిల్చె నొడ్డాది మసి యొనర్చెఁ
గటకపురిగాల్చె గజరాజు కలఁగి పరవ...మను.1-32
అస్తోకోత్కలరాట్పురీహరణ ... ... మను 2-79.

"కావున 'మనుచరిత్రము' శా. శ. 1441 (క్రీ.శ. 1519) తరువాత వ్రాయఁబడియుండును. శా.శ. 1442 లో నిచ్చిన కోకటము శాసనమునందు 'ఆంధ్రకవితాపితామహ' అను బిరుదు లేదు. శా.శ. 1442 లో నిచ్చిన అన్నూరి శాసనమందు నీబిరుద ముదాహరింపఁబడినది. ఇట్టి గొప్ప బిరుదు అదివఱకేయున్నయెడల పెద్దన దానినికోకటముశాసనమందుఁ దప్పక ఉదాహరించి యుండును. అందుచేఁ గృష్ణరాయుఁడు కళింగదిగ్విజయయాత్ర పూర్తి చేసికొని వచ్చిన తరువాత ననగా శా. శ. 1441 ప్రాంతమున 'ఆంధ్రభాషాపితామహ' (ఆంధ్రకవితాపితామహ కాబోలు?) యను బిరుదు పెద్దనకిచ్చియుండును" [1] అని కలదు.

కళింగదేశదిగ్విజయానంతరము మనుచరిత్రలో మరియొక దండయాత్ర కలదో? లేదో? పరిశీలింతము :—

చెనటి పగఱప్రతాపంబు చిచ్చులార్చు
కరణి గడిదేశములు చొచ్చికలఁచి యలచు
మూరురాయర గండాంక వీరకృష్ణ
రాయ భూభృద్భయంకరప్రబలధాటి॥ [2]

అని కలదు.

ఈ 'చెనటి పగఱ ప్రతాపంబు' గల గడిదేశంబు లేవై యుండునో కనుగొందము:—

చెనటి పగఱ-దుష్టులైన శత్రులు అనగా మహమ్మదీయులని మరియొకచోట వ్యాఖ్యానములో పేర్కొనఁబడినది :—

'కర్పరదళవిరామా' [3]

కర్పర—ధూర్తులయిన తురకలయొక్క, దళ-దండుయొక్క, విరామా-నిలుపుదలగల

1 ఆంధ్ర విజ్ఞానసర్వస్వము. 3 సం॥పుట: 1640-1641 ముఖ్యసంపాదకుడు శ్రీ కె. వి లక్ష్మణరావు గారు. ఎం. ఎ. 2 స్వారోచిష మనుచరిత్రము. 1అ. 42.పద్యము. 3 మను. 6 అ. 1 పద్యము.

వాఁడా, (తురకల దండు నణఁచినవాఁడాయ నుట) అని కలదు. మరియు ఆ కాలమునందలి కలబరిగ మహమ్మదీయుల దండగములు వారు చచ్చినపిమ్మట స్వర్గములోఁగూడ మానలేదని ఆముక్తమాల్యదలోని పద్యము వలన తెలియుచున్నది.

సనకాదిదివిజమస్కరిఫాలగోపీచం
దనపుండ్రవల్లికల్ నాకి నాకి
సెలసీ హాహా హూహూవుల దండియల తంత్రి
ద్రెవ్వ సింగిణులుగాఁ దివిచి తివిచి
సప్తర్షికృత వియజ్ఝర వాలుకాలింగ
సమితి ముచ్చెల కాళ్ళఁ జమరి చమరి
రంభాప్రధానాప్సరఃపృథుకూరోజ కుం
భంబు లెచ్చటఁ గన్నఁబట్టిపట్టి
తిరుగు హరిపురి సురతరు సురల మరగి
బహుళ హళహళి భృత కలబరిగ నగర
నగర పురవర పదిభృథ జవన యవన
పృతన భవదసి వనిఁజెగి కృష్ణరాయ" 4
అని కలదు.

ఇఁక గడిదేశములు మహమ్మదీయులవో? కావో? పరీక్షింతము:—

'సంకుల సంరంభ సైన్యనాయకుండగు సంకులనాయకుం గటాక్షించి చంచత్ప్రతాపంబు మెఱయ రయంబున విజాపురంబు గడి దుర్గంబులచాయం జనుదెంచు సమయంబున" 5 అని కలదు. దీనిలోని విజాపురమును (బీజపూరు నామాంతరము) ఆదిల్‌షా యను నవాబు పాలించుచుండెను. మనుచరిత్రములో 'గడిదేశములు' అనియుండఁగా 'గడిదుర్గము'ను ప్రమాణముగాఁజూపిన ప్రయోజనమేమి యని సంశయింప వచ్చును. దుర్గములను శాసనములలో సీమలు (కొండవీటిసీమ మొదలైనవి)అనియు ప్రయోగించి యున్నారు— సీమ దేశపర్యాయ వాచకమని మెఱుఁగని వారుండరు. బిజాపురము సమీపములో "అదవని, ముదుగల్లు, రాచూరు మొదలయిన మహాస్థలంబులు" కలవని కృష్ణరాయవిజయములోఁగలదు. కావున మనుచరిత్రములోని గడిదేశముల 'ప్రబలధాటి' రాయచూరు ముట్టడి యనిస్పష్టము. దీనినిగూడ బీజపూరు సుల్తాను పాలించుచుండెను. కావున ఆముక్తమాల్యదలోని తురకల దుశ్చేష్టలు వీరికిని అన్వయించును. ఈ యుద్ధములో కృష్ణరాయలు స్వయముగా సేనలను నడిపినట్లు 'సేనాగ్రగ కృష్ణరాయ' - 'అనీకాగ్ర కృష్ణరాయ' అని ఆముక్తమాల్యదలోను గలదు.

## ౬. కలుబరిగె ముట్టడి 'గడి దేశముల ప్రబలధాటి' కాదు.

ఈ గడిదేశముల 'ప్రబలధాటి' రాయల కలుబరిగె యుద్ధయాత్రగా తలఁచుటకు అవకాశము లేదు... 'కలబరగీకటకక్షితిరక్షక'6 అని పెద్దన స్పష్టముగా పేర్కొని యున్నాఁడు. మరియు 'యవనక్షోణీధవస్థాపనా మందీభూతకటాక్ష' 7 అనియు మనుచరిత్రమున గలదు.

కావున "మనుచరిత్రలోఁ కృష్ణరాయలు రాయచూరును ముట్టడించి, ఏడిల్ షాను జయించిన సంగతి నుదాహరింపక పోవుటయు ను రాయలు బీజపూరు సుల్తాను దేశముమీదనుదండెత్తి కలబరగి సాగరు మొదలగు పట్టణములను గైకొని తురుష్కులను జయించిన సంగతి చెప్పియుండకపోవుట" 8 అను ఆక్షేపణకు అవకాశము లేదు. మరియు "ద్వితీయ కళింగ దిగ్విజయానంతరమున మనుచరిత్రమును వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది" అను సిద్ధాంతము నాధారముగా గొని కాల నిర్ణయముచేయ సాధ్యముగాదు. ఆముక్త

4 ఆముక్త- 1ఆ 41. 5 కృష్ణరాయ విజయము. 8ఆ. 6 మను 2ఆ 81. 7 మను 8ఆ 142.
8 శీర్ణకర్ణాటక రాజ్యచరిత్రము. 214 పుట. శ్రీయుత చిలుకూరి వీరభద్రరావు గారు.

మాల్యదా పారిజాతాపహరణములలో లేని మరికొన్ని దండయాత్రలు మనుచరిత్రములో గలవు. కాని వీని సత్యాసత్యచరిత్రమింకను నిర్ణయము కాలేదు. "మఱియు కృష్ణరాయని దాడి దక్కనును దాటలేదని తదీయ చరిత్ర కారులు వ్రాసినను అందులకు 'బంగాళాంగ కళింగభూప సుభటాభ్రశ్రేణిఝంఝానిలా' అను మనుచరిత్ర గతరాయ విశేషణ భంజకము" 9 అని కలదు. కాని "అఙ్గవఙ్గకళిఙ్గాద్యైరాజభిస్సేవ్యతేచయః" 10 అని విరూపాక్ష భూదాన శాసనములో గలదు. ఈ శాసనము రాయల పట్టాభిషేక కాలమున చెక్కింపఁబడినది గావున వీరితో రాయలు ప్రత్యేకించి యుద్ధములు గావించెనని తలచుటకు వీలులేదు. ఈ అంగ వంగములతో పాటు మరికొన్ని దేశములు చేర్చిన ఇంకొకపద్యము గలదు. దానిని వెనుక తెలిపెదను.

చారిత్రకముగా కొంతపరిశోధనజరిగిన యుద్ధవృత్తాంతమున మనుచరిత్రములోగలదు. ఇది ఆముక్తమాల్యదా పారిజాతములలో లేదు.

ఉదయాచలేంద్రంబు మొదలు సెవ్వని కుమా
రతకుఁగ్రౌంచాచలరాజమయ్యె
నావాడపతి శకంధర సింధురాఢ్యతు
లరిగాపులెవ్వాని ఖరతరాసి
కాపంచగౌడ ధాత్రీపదం బెవ్వాని
కసివారుగా సేగునట్టి బయలు॥ 11

అని కలదు.

ఈ "పద్యము కృష్ణరాయని యుత్తర (నర్మదకుత్తర) దిగ్విజయ యాత్రను సూచించుచున్నదని యర్థముచేసికొనవచ్చును. "ఆ పంచగౌడ" దేశమనఁగా నర్మదకునుత్తరమున నున్న హిందూదేశమనియు సాధారణముగా నర్థముచేయువచ్చును" 12 అని కలదు.

"ఇందలి 'శకంధర శబ్దము' శికిందర్ అని పారసీకశబ్దమునకు సంస్కృతరూపమని నా తాత్పర్యము. కృష్ణరాయలకాలమున గుజరాతు రాజ్యము పై శికిందర్ అను నవాబుండెను. పెద్దనచేఁ బేర్కొనఁబడు గౌరవముంగన్న శకంధరు డీతఁడేయగునేని, రాయలు గుజరాతుమీఁదికి క్రీ.శ. 1526-లో వెళ్లినని చెప్పుటయేగాక ఆయేఁడు ఫిబ్రవరి మార్చి ఏప్రల్ ఈ మూఁడునెలలలో నెప్పుడో యొకప్పుడు వెళ్లెననికూడ చెప్పవచ్చును ఎందుకనఁ నీతఁడు మూఁడునెలలే రాజ్యముచేసెను. ఈ కాలము మన మిదివరకూహించిన కాలముతో సరిపోలేదు. ఈ రెండు కాలములలో నేది సరియైనో పరిశోధింపవలెను." 13 అని కలదు. కాని 'శక' దేశము మనుచరిత్రమున గలదు. ఇదియే శకంధర దేశమైయుండునా ?

కుకురుకాశకురు కరూశ కోసలాంధ్రసింధు
బాహ్లిక శకాంగవంగ సింహళేశ కన్యకామణి
ప్రకరపాణి ఘటితరత్నపాదుకా కలాచికా
ముకుర పీఠికా కరండముఖ్య రాజ్యలాంఛనా॥14

అని కలదు.

ఈ దేశపురాజులనందరను రాయలు యెప్పుడు జయించి వారి కుమార్తెలచేత పాదుకలు, తమ్మపడగ, అద్దము, తాంబూలపు అడపము మోయునియమించెనో తెలియుటలేదు. రాయల పట్టాభిషేక కాలమునాటికి పూర్వము ఉన్న అంగ వంగ కళింగ దేశములతో పాటు వీనిని జయించెనో లేక అతిశయోక్త్యలంకారమైయుండునో? ప్రాజ్ఞులు నిర్ణయించవలెను.

౯. పారిజాతమున

కళింగ దిగ్విజయము పూర్ణముగా లేదా?

పారిజాతాపహరణమున గల చారిత్రకాం

---

9 ఆముక్త మాల్యద 1ఆ 42 సంజీవినీవ్యాఖ్యానము. బ్రహ్మశ్రీ వే. వెంకటరాయశాస్త్రిగారు. 10 ఆముక్తకీర్తానుబంధము. 147 పుట. 11 మను 1-11. 12 లక్ష్మణరాయ వ్యాసావళి-47 పుట. 13 లక్ష్మణరాయవ్యాసావళి. 46 పుట. 14 మను 1-33

శములను చర్చించినగాని. ఈ రెండు కావ్యముల పూర్వాపరములు గుర్తింపఁ జాలము. ముందు దీనికాలనిర్ణయ పూర్వచరిత్ర పరిశోధింతము.

"ఈ శాసన (1515 ధరణికోట) కాలము నాటికి శ్రీ కృష్ణదేవరాయలు (కొండవీటి విజయానంతరము కృష్ణానదీతీరమందున్నాడని తెలియుచున్నది.) తులాపురుషదానము చేసినట్లు తెలియుచున్నది.

తిమ్మనార్యుఁడుగూడ పంచమాశ్వాసమున రాయలను "మౌక్తిక తులాభారప్రదానోన్నతా!" అని వర్ణించియున్నాడు. కాబట్టి తిమ్మనార్యుని వర్ణనలు ధరణికోట శాసన కాలమునాటికి సరిపడుచున్నవి.

'పైన వివరింపఁబడినట్లు ఎత్తుగీతలో ("కటకమును నింక ననుచు నుత్కలమహీశుఁడను దినమ్మును వెఱచు నెవ్వనికి") రాయలు కటకముపై దండెత్త నిశ్చయించుకొన్నట్లు తెలియుచున్నది. ... ...

"చామర్లకోట కైఫీయతులో కొండవీటికి విచ్చేసి దుర్గము చుట్టువార నడచప్పరములు పెట్టించి దుర్గము లగ్గలు విడిపించి ...

అక్కడనుండి విద్యానగరమునకు విజయము చేసి శా. శ. 1438 అగు నేటి యువనామ సంవత్సరమున కళింగదేశమును జయించవలెనని విచ్చేసి కర్ణాటదేశము విడిచి ... ..."

అని యున్నందున పైని నాయూహలకు బలమిచ్చుచున్నది. కావున తిమ్మనార్యుఁడు తన కావ్యమును యువసంవత్సర శ్రావణమాసమునకును మాఖ మాసమునకును మధ్య ("క్రీ.శ. 1515 సంవత్సరము అక్టోబరు నెల ప్రాంతమున") రచించి దానిని రాయల కంకితమిచ్చి యుండును. కొండవీటివిజయము రాయలపరిపాలనకాలముయొక్క చరిత్రకు నూతన యుగమును కల్పించుచున్నది. అట్టి దిగ్విజయమును సూచించుటకు తిమ్మన తనకావ్యమును రచించి వెంటనే రాయల కంకితమిచ్చి యుండును" అని "పారిజాతాపహరణ రచనా కాలము"15 అను వ్యాసమున గలదు.

ధరణికోటముట్టడి తర్వాత జరిగిన కొండపల్లి మొదలయిన దుర్గముల యుద్ధవృత్తాంతము పారిజాతాపహరణమున వర్ణింపలేదేమో పరిశీలింతము :—

కూటములైదరంగ గొండవీడగలించె
    బెల్లముకొండ యచ్చెల్లఁజేసె
దేవరకొండ యుద్వృత్తి భంగముసేసె
    జల్లిపల్లె సమగ్ర శక్తిఁగూల్చెఁ
కినుకవిూఱ ననంతగిరి క్రిందుపడఁ జేసెఁ
    గంబంబుమెట్టు గ్రక్కునఁగదల్చె
... ... ...
కటకమును నింక ననుచు నుత్కలమహీశుఁ
డనుదినమ్మును వెఱచు నెవ్వనికి ॥ 16

అని కలదు.

వీనిలో కొన్ని చిన్న కంచి శాసనములో వర్ణింపబడినవి :—

The second series of the king's conquests were taken with a view to subdue the country of Kalinga. He started again to Bezwada, laid seige to the fort of Kondapalli and captured alive the Oriya chiefs........... and others who were assembled within that fort and promising them pardon proceeded further storming the Telingana forts of Ananthagiri, Und drakonda, Jallipalli, Kondikonda, Ka ppaluvayi, Nallakonda, Kambammettu, Kanakagiri, Sankagiri and other fortresses on the way and marched to Simhadri and after erecting a pillar of victory at Pottunur in the very

15 1925 జూలై భారతి. 35 - 36 - 37 పుట. శ్రీయుత కుందూరి ఈశ్వరదత్తు గారు బి. ఏ.
16 పారిజాతాపహరణము. 1 ఆ 23.

heart of the Kalinga country he performed certain Mahadanas ... ... and thence returned to Vijayanagara (via) Rajahmundry. The king then made a religious tour in the south and halting at Conjeevaram......" 17 అని కలదు.

ఈ చిన్నకంచిశాసనములో కొండపల్లి ముట్టడిఅనంతరము తెలింగాణము(ప్రస్తుతము హైదరాబాదు రాజ్యము)లో రాయలు ప్రవేశించి అనంతగిరి, జల్లిపల్లి, కంభంమెట్టులను (మరికొన్ని కోటలును) జయించినట్లు కలదు. మరియు తెలింగాణపు యుద్ధానంతరము రాయలు సింహాద్రికివచ్చి కళింగదేశ మధ్యప్రదేశమైన పొట్నూరికడ విజయస్తంభము నాటించి రాజమంద్రిమీదుగా విజయనగరమునకు వెళ్లెను. అచ్చటనుండి దక్షిణదేశతీర్థయాత్రలుగావించుటకు బయలుదేరి మార్గమధ్యమున చిన్నకంచిలో ఆగి మరికొన్ని మహాదానములు గావించెను. కావున శా.శ. ౧౪౩౮ పుష్యమాసపు కంచి శాసనమందలి వర్ణనలు అన్నియు "కటకము నింకననుచు" అను పారిజాతపద్యభాగమునకు పూర్వము జరిగినట్లు శాసనప్రమాణము గలదు. కనుక కొండవీటియుద్ధానంతరము వేయించిన(క్రీ.శ. ౧౫౧౫ ధరణికోట) శాసనకాలము నాటికి పారిజా[illegible]ము రచింపబడి రాయునికంకితమీయబడిన[illegible] తలంచుటకు అవకాశము లేదు.

మ[illegible]నులు క్రేళ్ళె నొడ్డాడి మసిరొమవర్ప
గ[illegible]పురి గాల్పె గజరాజుగలఁగిపఱచఁ ...

అని [illegible]నుచరిత్రమున గలదు. ఈవృత్తాంతమును పారిజాతాపహరణకర్త క్రిందిపద్యములో పూర్తిగావించినాడు.

నెలకొని కృష్ణరాయ ధర
ణీవిభుఁ డుత్కలభూమిపాలుతో
గలన నెదిర్చి హా స్తికర
కాండతతుల్యపకంపుఁబాములై
మలసినచోటఁ గూడిన స
మగ్రయశోవసనంబు గప్పి తా
వలవగఁజేసె భూసతిని
వర్యవిధిజ్ఞుఁడు గావఁజేర్చునే॥ 18

కళింగదేశ దిగ్విజయము పూర్తి గానిచో తిమ్మనార్యుఁడు "సమగ్రయశోవసనంబు గప్పి తా వలవగఁజేసె భూసతిని" అని వ్యర్థముగా బ్రయోగించునా! ఈకవి అట్టివాడుగాడు. ఈ పద్యముక్రింద "ఉదయాద్రి వేగ నత్యుద్ధతి సాధించె"19 అని రాయల పూర్వ దిగ్విజయ ప్రారంభమును కవివర్ణించినాఁడు, గాన నొక అవృత్తి కళింగ దిగ్విజయము పూర్తిగా వర్ణించినాడనియె తలంచవలసి యుండును. ఒక వేళకొండవీటియుద్ధము క్రింద యీ 'నెలకొని' పద్యము చేర్చబడినది గాన దీనిని ఆ ప్రాంతపు యుద్ధమను కొందమన్నను వీలు లేదు. ఉదయగిరివద్ద గజపతిని రాయలు తరిమిన వృత్తాంతమునుకవి "వీరరుద్రపర్వతవజ్రీ" అనుబిరుదముగా మార్చి చెప్పుటయే గాక ఆ యుద్ధమును గూడ వర్ణించియున్నాడు.

విదళితకాళింగమదా
స్పదసింధురకుంభరత్నశర్కరిలారా
దుదయగిరి కొండవీటి
పదవీస్థలమండలీకభాస్కరబిరుదా॥ 20

అనియును గలదు.

విదళిత – పదమునకు "కొండవీటిపర్యంతం విరుగం బొడిచిన" అను శాసనార్థము ఊహించవచ్చును. "గజపతివిభాడ" అను శాసన బిరుదమునకుగూడ 'తన్ని తరుమఁబడినవాడు' అనియే అర్థము చెప్పవలసి యుండును.—

మరియు

'ఉత్కల భూమీధవదర్పహరణభుజసార'

17 474 ఆఫ్ 1919. మద్రాసు ఎపిగ్రఫీ రిపోర్టు. 18 పారి 1ఆ 22. 19 పారి 1ఆ 28. 20 పారి 3ఆ 60.

'కటకేశసింధురమందరకుధరా'

అనియుఁ పారిజాతాపహరణమున గలవు.

కావున ఇది కళింగవిజయమే గాని అన్యము గాదు.

౬. పారిజాతము రాయచూరు ముట్టడికి
తర్వాత వ్రాయఁబడ లేదా?

పారిజాతమున కళింగ విజయానంతరము జరిగిన 'రాయచూరు' మహమ్మదీయ దండయాత్ర వర్ణింపఁబడకపోయినను, దానితరువాత పారిజాతము వ్రాయబడినటుల ఊహించుటకు అవకాశముగల చారిత్రకభవనమును కవి వర్ణించియున్నాడు.—

'భువనవిజయాఖ్య సంస
నవరత్నవిభాప్రభాతవలినాస్త' 21

అని కలదు.

'గడిదేశము'ల "ప్రబలధాటి" (రాయచూరు ముట్టడి)ని వర్ణించిన మనుచరిత్రములోను యీ సభాభవనము వర్ణింపఁబడినది.

"భువనవిజయాఖ్య సంస
ద్భవనస్థితసింహపీఠం బ్రాజ్ఞుల గోష్ఠిగ
గవితామధురిమ డెందము
దవులంగొలువుండిసదయతగ వసుబల్కెన్ 22

అని కలదు.

మే 1520 రాయచూరు ముట్టడికితర్వాతను, సెప్టెంబరు 1520 నవరాత్రుత్సవములకు మధ్యను రాయులఆస్థానమునకు పోర్చుగీసు రాయబారిగా వచ్చిన క్రిష్టావాడీఫిగరిడో'తో గూడ నుండిన డామింగో పేయస్ అనువాడు రాయని రాజ్యవైభవమును కండ్లారచూచి వ్రాసిన ముఖ్యచరిత్రములో "విజయభవనము' అను సభావృత్తాంతము వర్ణింపఁ బడినది. పేయస్(పోర్చుగీసు చరిత్రకారుఁడు) సభాభవనముకట్టుటకు కళింగయుద్ధవిజయమే ముఖ్య కారణముగా వ్రాసినాఁడు.

"This house called the house of victory as it was made when the king came back from the war against Orya" 23

కావున కళింగపూర్వదిగ్విజయానంతరము కట్టబడిన 'విజయభవనము' కవులు వర్ణించిన 'భువనవిజయము' అగునో? కాదో? నిర్ణయింప వలసియున్నది.

ఈరాజు ఒరియాయుద్ధమునుజయించి తిరిగి వచ్చినపిమ్మట ఈభవనము కట్టబడినది. కావున, దీనిని 'విజయభవనము' అనిపిలచెదరు, అని (పోర్చుగీసు) పేయసు వ్రాసియున్నాడు. దీని కనుగుణ్యముగా పారిజాతములో తిమ్మన రాయచూరు ముట్టడిని ప్రస్తావించక రాయల కళింగదేశదిగ్విజయయాత్ర వర్ణనములో తన కావ్యమును పూర్తిగావించినాడు. కావున పేయసు వ్రాసిన 'విజయభవనము'ను తిమ్మన వర్ణించిన 'భువనవిజయాఖ్యము'ను ఒక్కటై యుండవచ్చునని మనమూహింపవచ్చును! అయినను సాధకబాధకములతో ఈసభాభవన నిర్మాణము ఎప్పుడు పూర్తియైనదో? రాయలు దానిలో గృహప్రవేశ మెపుడు గావించెనో? పరిశీలింతము :—

ఇదిసింహాచల దంభకేసరిపదా
ద్దీష్టార్చనాపుణ్యల
బ్ధదురట్టంకణపొట్టునూరివిజస్తం
భోపలోట్టంకితాం
కద్యధేష్టాత్మకృష్ణరాయనృపసం
జ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యదనాశ్వాసకవరంబు నాలవదివ్యా
ద్యంబై మహింబొల్పుగన్ ॥ అని కలదు.

---

21 పారి- 5ఆ 108. 22 మను 1అ- 13. 23 Forgotten Empire pp. 263. ఈ గ్రంథమును మద్రాసు కెనమెరా గ్రంథాలయమునుండి నేను కోరినంతనే రప్పించి యిచ్చిన నెల్లూరు ప్రాగ్దిపుయూనియను గ్రంథాలయాధికారులకు కృతజ్ఞుడను.

ఈ పొట్టునూరి స్తంభాక్షరములపై మక్కువగల రాయలు తన కావ్యములో పేయి నుచెప్పిన 'విజయభవనము'నుగాని, తన ఆస్థానకవులు పేర్కొనిన 'భువనవిజయాఖ్యము'నుగాని పేర్కొనియుండలేదు. ఈ విజయభవన నిర్మాణము కళింగదేశ యుద్ధానంతరము పూర్తియైనచో, రాయలు తన ఆముక్తమాల్యద పంచమాశ్వాసములో తప్పక వ్రాసియుండియుండును. రాయల ఆస్థానకవులు ముక్కుతిమ్మన పెద్దనార్యులను, విదేశీయుడు (సమకాలికుడు) అయిన పేయసును ఆకర్షించిన సభాభవనమును రాయలు తన కావ్యములో పేర్కొనక పోవుటకు ప్రబలకారణముండి తీరవలయును. రాయచూరు ముట్టడికి పూర్వము సభాభవనము పూర్తిగాలేదని గాని లేక రాయచూరు ముట్టడికి పిమ్మటకట్టిన మరియొక దానినిగాగాని ఊహించక తప్పదు. సర్వభూవలయదిగ్విజయానంతరము కట్టబడినననేగాని, సంస్కృతనామమునుబట్టి దీనిని 'భువనవిజయము' అని పిలుచుటకు వీలులేదు. 'ఏకచ్ఛత్రిత సర్వభూవలయు' అని తిమ్మనార్యుడును,—'హిందూరాజ్యరమాధురంధరా' అని పెద్దనార్యుడును రాయని సంబోధించియున్నారు. కాన పేయసు వర్ణించిన సభాభవనముగాక యిది మరియొక 'భువనవిజయ' మైయుండవచ్చునని తలంచుటకును అవకాశము గలదు. రాయచూరుముట్టడికంటె రాయల అన్యయుద్ధములు శాసనచారిత్రక ప్రసిద్ధములుగావు గాన ప్రస్తుతము ఈ ఊహ సరి అయినది కాదనవచ్చును. ఆముక్తమాల్యద పంచమ షష్ఠాశ్వాసములలో 'కెంబావి' 'నైరామన' యవనయుద్ధములను రాయచూరు ముట్టడిగా చారిత్రకులు నిర్ణయించిరియున్నారు. గ్రంథసమాప్తిలో:—

భుజవీర్య ధుర్యజయ। పన్నాహోర్వీకృతి వాద్య త్కృతిశేశేశ్వర కృష్ణరాయ॥

...ఆశ్వాసము సప్తమంబు. అని కలదు.

ఈ ఆశ్వాసములో నైనను రాయలు భువనవిజయాఖ్యమును వర్ణించియుండలేదు. కావున భువనవిజయాఖ్యమును రాయలు కళింగ దిగ్విజయానంతరము వచ్చిన తత్క్షణమె కట్ట ఆజ్ఞాపించి పని ప్రారంభింపచేసినను రాయచూరు దండయాత్రకు పూర్వము పూర్తిగాలేదని ఊహించవచ్చును.

తిమ్మనార్యుడు కళింగ విజయమును వర్ణించియు తత్పూర్వము జరిగిన కలుబరిగెయవన యుద్ధములను పేర్కొనియుండలేదు. కాని కృష్ణరాయనితండ్రి నరసింహరాయలను వర్ణించునపుడు 'యవనాదివివిధదేశాధినాదుల' జయించినట్లు నుడివియున్నాడు.

రాయల యుద్ధములను వర్ణించునపుడు చివరకు యవనశబ్దమైనను ఉచ్చరింపలేదు. అంతమాత్రమున కలుబరిగె యుద్ధము లేదనగలమా ? కావున పారిజాతాపహరణములో రాయచూరు ముట్టడి లేకపోయినను భువనవిజయాఖ్యవృత్తాంతము కలదు. కాన తిమ్మనార్యుడు క్రీ. శ. 1520 రాయచూరు యుద్ధమును రాయల పెద్దనల తోపాటు వర్ణించినవాడగుచున్నాడు. రాయచూరు ముట్టడి యనంతరము రాయల ఆస్థానమునకు వచ్చి ఆయన చరిత్రమును వ్రాసిన పేయసుగూడ రాయచూరిముట్టడివ్రాయ లేదు. తిమ్మనార్యుడు గూడ పేయసువంటి చరిత్రకారుడు యేల కాగూడదు ?

రాయచూరుముట్టడికి పూర్వము పారిజాతము రచింపబడలేదని ఆముక్తమాల్యద ప్రతికూలముగానుండుటయేగాక, యితర కావ్యములును కడపటికి పెద్దనయు ప్రతికూలురుగానున్నారు. కృష్ణరాయవిజయములో రాయలు ఉమ్మత్తూరు శివసముద్రముల ప్రథమదండ

యాత్రానంతరము 'అనువని, ముదిగల్లు, రాచూరు మొదలగు స్థలంబుల నిజబలంబులుంచి' అని కలుబరిగికి మూరుగా (చరిత్రనిర్ణయమునకు వ్యతిరేకముగా) రాయచూరు ప్రథమ మహమ్మదీయదండయాత్రగా వర్ణించియున్నాడు. మరల కళింగవిజయానంతరము గజపతితో రాయలు సంధిగావించుకొని అతని కుమార్తెను వివాహమైనపిమ్మట 'కలుబరిగి కోటలగ్గలకు నెక్కి కార్యమొనరించి జయలక్ష్మిగాంచి'అని ద్వితీయ మహమ్మదీయయాత్రను కుమారధూర్జటి వర్ణించియున్నాడు.

"అచటనుండి తనరాజ్యమునగల్గు నౌ అపురీలు
మంచి దేవస్థలంబు లీక్షించ నెంచి........"24

మరియు శైవవైష్ణవ దేవస్థలములను తీర్థములను సేవించి స్వరాజధానికివచ్చినపిమ్మట 'మనుచరితాది 'కృతులందినట్లు వ్రాసియున్నాడు:—

'బంధురకవీంద్ర కృతులలో ప్రౌఢిగన్నమ
నుచరిత్రాది కృతులందిమహిమ చెలంగి...' 25

అని 'కృష్ణరాయ విజయము'లో కలదు. కనుక మనుచరిత్ర పారిజాతములు కుమారధూర్జటి పేర్కొనిన రెండు మహమ్మదీయ దండయాత్రలు అనగా రాయచూరు ముట్టడికి తర్వాతనెప్పుడో రచించి రాయలకంకిత మిచ్చియుండి యుండవలెను. పెద్దనయు 'గడిదేశముల.....ప్రబలధాటిని' వర్ణించియున్నాడు. ఇదిమహమ్మదీయ దండయాత్రయని ముందె తెల్పియున్నాను.

సమాప్తము

ఇంతెందులకు పెద్దన మనుచరిత్రము వ్రాయుటకు పూర్వము కనీసము ఒక్కకవికావ్యమైనను రాయలకంకితమీయబడెను అను నంశమును పెద్దన్న వ్రాసియున్నాడు:—

"కుండలిపతిశయన కర్ణకుండలిత
రసాఖండకవికావ్య" 26

దీనికి '(శ్రీ)విష్ణువున కంకితముగాను తత్కర్ణానందముగాను గవులచే బెక్కు కావ్యములు సేయించినవాడా.' అని వావిళ్ల వ్యాఖ్యానభావముగలదు. ఈ అభిప్రాయము 'బంధుర ప్రబంధకృతులలో ప్రౌఢిగన్న మనుచరిత్రాదికృతులందిె' అను కుమారధూర్జటి అభిప్రాయముతో నేకీభవించుచున్నది. కాని పెద్దనకు పూర్వము బహుకావ్యములు రచించియుండుట సత్యమైననో 'సహస్రశీర్షమ్ పురుషమ్' అని కొనియాడబడిన విశ్వరూపుని 'కర్ణకుండలితములు'గా చెప్పి, సత్యముతోపాటు అతిశయోక్త్యలంకారమును పోషించియుండియుండవచ్చును. కావున 'కర్ణకుండలిత' అను సమాసభాగము రెండు అనుసంఖ్యావాచకముగా కవి ప్రయోగించినాడనియే తలంచుటసమంజసము. కావున పెద్దనకంటె పూర్వము యిద్దరు కవుల కావ్యములు కలవని తలంచుటన్యాయము. 'హరివంశము'లోని పారిజాతవృత్తాంతమును తిమ్మనార్యుడు 'ముద్దుపలుకులు'గా రచించియున్నాడు. కావున పెద్దన్న పేర్కొనిన యిద్దరు కవులలో పారిజాతాపహరణకర్త ఒకడై తీరవలెను. పెద్దన్న తానురచించుచున్న 'హరిగుణోజ్జ్వల మణినిధియైన' మార్కండేయపురాణములోని స్వారోచిషమనుసంభవమును ఒక కావ్యముగాను రాయని ఆస్థాన అష్టదిగ్గజములలో ఎవరో ఒకరురచించిన కావ్యముమరి ఒకదానినిగాను పెద్దన్న మనుచరిత్రలో సూచించియుండగూడదా?' అని ప్రశ్నించుటకును వీలులేదు. పెద్దన్న తాను మనుచరిత్రము వ్రాయుచు అంతకుపూర్వము వ్రాయబడినట్లు చెప్పియుండగూడదు. అష్టదిగ్గజములలో తిమ్మన్న పెద్దన్నలుతప్ప తమ కావ్యములను రాయలకంకితమిచ్చిన మరియొక ఆంధ్రకవి లేదు. ఈ

24 కృష్ణ. 4-140. 25 కృష్ణ. 4-142. 26 మను 1 ఆ 82.

అష్టకవుల కావ్యములలో అధిక భాగము అన్య ప్రభువుల కంకితమీయబడినవి. ఒకటిమాత్రము కాళహస్తీశ్వరున కంకితమీయబడినది. దానిలో రాయల ప్రస్తాపమే లేదు. కావున పెద్దన్న పేర్కొనిన రెండవ కావ్యము కన్నడ గ్రంథమైయుండనోవును? అట్లైనచో, కన్నడ భారత శాంతిపర్వము రాయనిఆజ్ఞ ప్రకారము 'పదవాక్యప్రమాణప్రజ్ఞాతిశయుడు' అను బిరుదుగల 'తిమ్మన్న' రచించిన 'కృష్ణరాయభారతము' అయియుండును. 27 (ఇంక కొందరు కన్నడకవులుండినను పాటలు సంగీతసూర్యోదయాదిగ్రంథముల వ్రాసినవారేగాని 'రసాఖండకావ్యము'ను రచించినవారు లేరు) ఈ కావ్యమును తిమ్మన్న వెంకటేశ్వరునకు అంకితమిచ్చినను, రాయల సత్కారముతో వ్రాసితినని చెప్పుచు దానిలో రాయని వంశవృత్తాంతమును వివరించియున్నాడు. కాన పెద్దన పేర్కొనిన 'కర్ణకుండలితరసాఖండకవికావ్యముల'లో ౨కటి తెలుగు తిమ్మన్న పారిజాతాపహరణము (దీనికి సందేహము లేదు), మరి యొకటి కన్నడపు తిమ్మన్న కృష్ణరాయభారతమై యుండనోవును?

మరియు వెనుక నేను వ్రాసినట్లు పారిజాతమున లేని 'నావాడపతి శకంధర సింధురాశ్యత్ములు' దిగ్విజయ బాధకమును గలదు, కనుక పెద్దన్న తిసకావ్యమును ఈపద్యములో నుద్దేశించలేదనియే ఊహించవచ్చును. ఒకవేళ వాదమునకు పెద్దన్న మనుచరిత్రమును, ఈ ఉభయకావ్యములో ఒకటిగా ఉద్దేశించినాడని అంగీకరించినను తిమ్మన్న పారిజాతము ప్రథమకావ్యమై యుండకతప్పదు.—

'భువనవిజయాఖ్య సంసన్నవరత్నప్రభావిభాతినలినాప్త'అను పద్యములో 'నవరత్న' అను వాక్యము తిమ్మనార్యుడు కృష్ణరాయని 'భువనవిజయ' ఆస్థానమునకు తాను నూతన కవినని సూచించుటకే(శబ్దశక్తి మూలధ్వనిగా) పారిజాతమున ప్రయోగించియున్నాడు. మరి రాయని ఆస్థానములో తెనుగు 'అష్టదిగ్గజములు' (ఒకరిద్దరు తక్కువైనను) కలవుగాని, 'నవరత్నములు' అనగా తొమ్మిదిమంది కవులు లేరు. కాని, వసంతోత్సవమునకు రాయల ఆస్థానమునకు వచ్చిపోవు కవులున్నారు:—

"ప్రతిసంవత్సర వసంతోత్సవ
సతతాగత సుకవి నికర గుంభితకావ్య
స్మృతి రోమాంచ విశంకిత
చతురాంతఃపుర వధూప్రసాదవరసికా!" 28

అని కలదు. ఇందులోని 'గుంభిత కావ్యములు' అన్యకవికావ్యములు గావా? అని సంశయము కలుగవచ్చును. కాని అట్లు అర్థము చేయుటకు వీలులేదు- గుంభితము అనగా— దండగా కూర్పఁబడినది, రహస్యమైనది, చిక్కనూట అని అర్థములు నిఘంటువులలో గలవు. ఇవి కనుక ఆశుకవితావధానములు జరుపుటగానో, లేక సమస్యాపూరణముగనో, కవి యుద్దేశించినాడు కాని అంకితకావ్యములను అర్థములో ప్రయోగించలేదు.

మరియు పారిజాతాపహరణపద్యపాదము ఈమణ్మాత్రముగూడ మార్పుగావింపక మనుచరిత్ర కందపద్యప్రథమచరణములో (పారిజాత కందపద్యప్రథమచరణములోవలె) 'భువనవిజయాఖ్యసంస'త్తుగా పెద్దన ఉల్లేఖించియున్నాడు. కనుక ఆయన పారిజాతమును కంఠతః చదివియుండవచ్చునని మన మూహింపవచ్చును. ఇంకను ఇట్టి పోలికలేమైనగలవేమో పాఠకులు శ్రద్ధగై కొని పరిశీలింతురుగాక యని ప్రార్థన. రాయల ఆస్థాన ప్రథమ కావ్యకుసుమమైన పారిజాతము ఇతోధికపరిమళములను యెల్లప్పుడు వెదజల్లుచుండునుగాక!

27 1925- భారతి-55. 28 పారి - 1 ఆ 139.

# వజ్రాయుధము

## కలరారోగనివారిణి

కడుపునొప్పి,

విరేచనములు,

వాంతులు,

సమస్త అజీర్ణములు

పోగొట్టును.

సీసా 1-కి రు. 0-4-0

సమస్త ఆయుర్వేద ఔషధములు మావద్ద దొరకును. కేటలాగు ఉచితము.

## మృత్యుంజయ ఫార్మసి

గాంధినగర్, బెజవాడ.

---

## ఆంధ్రజ్యోతి

మౌల్మేన్—వారపత్రిక

సాలుచందా రు 3. విడిపత్రిక 9 పైసలు.

బర్మాలోని 1,60,000 ఆంధ్రుల క్షేమానికి పాటుబడుచున్న వారపత్రిక. ఇందు కార్మిక, సాంఘిక, రాజకీయ, వాణిజ్య విషయములు నిష్పాక్షికముగ చర్చించబడును. దీనికి బర్మా అంతటను ప్రచారము గలదు. వర్తకు లిందు తమ ఫరకులను ప్రకటించిన మంచి లాభమును పొందగలరు. వివరములకు :

ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

185, లోవర్ మెయిన్ రోడ్డు,

మౌల్మేన్-అని వ్రాయుడు.

---

బిడ్డలఆరోగ్యబలమునకు

## స్వామీస్ 'బాలజీవన్' (రిజష్టర్డు)

అమృతమువంటిది.

బిడ్డలయొక్క అన్ని వ్యాధులను తొలగించి నూతనజీవనము యిచ్చునట్టి అమృతతుల్యమగు ద్రావకము. బిడ్డల అజీర్ణము, కడుపునొప్పి, జ్వరము, విరేచనములు, వాంతులు, జలుబు, కఫము, మొదలగు సర్వవ్యాధులను తొలగించి ఆరోగ్యమొసగును.

వెల ఔన్సు సీసా రు. 0-6-0.

4 ఔన్సుల సీసా రు. 1-4-0.

---

కాల్పులు, నరకులు, నొప్పులకు

## 'సీతమలామా' (రిజష్టర్డు)

సంజీవివంటిది.

అన్ని చర్మవ్యాధులకు పైన వ్రాయుటకుపయోగించు ఓషధీమలామా. కాల్పులమందుగా ప్రఖ్యాతిగాంచినది. మూలవ్యాధిని, ముఖముపై మొటిమలను తొలగించును.

వెల ½ ఔన్సు సీసా రు. 0-6-0.

2 ఔన్సుల సీసా రు. 1-4-0.

---

మావద్ద ఇంకను పెక్కు ప్రశస్తమైన ఔషధములు గలవు. మా ప్రత్యేక ఔషధ కేటలాగునకు వ్రాయుడు.

ఏజంట్లుగా నుండగోరువారు మాకు వ్రాసిన వివరములు తెలుపగలము.

## అశ్వినీకుమార ఫార్మశీ

నర్సాపురం, పశ్చిమగోదావరి జిల్లా.

# "ఆంధ్రభూమి" పుస్తకపీఠము

### ౧౫౬. గోలకొండపత్రిక పదునొకండవ సంవత్సరాది సంచిక :

నిజాము రాష్ట్రమున నివసించుచున్న ఆంధ్రుల నభ్యుద్ధరించుటకై విశేషకృషి గావించుచున్న గోలకొండపత్రిక పదునొకండవ సంవత్సరాదిసంచికను అందుకొనుటకు ఆనందింతుల మగుచున్నాము. ఈసంచికయందలి వ్యాసములన్నియు విషయగౌరవము, రచనాసౌష్టవము కలిగియున్నవి. పూజ్యస్థానము శ్రీపసురూముల నృసింహశర్మగారు (బి.ఏ., ఎల్.ఎల్.బి) వ్రాసిన 'ఆధునిక రాజకీయ మతములు' అనువ్యాసమునకీయబడినది. శ్రీమాడపాటి హనుమంతరావుగారు రచియించిన 'ప్రజలభాషలో న్యాయవిచారణ' అను వ్యాసము నిజాము రాష్ట్రములోని ఆంధ్రులను పీడించుచున్న ఒక గొప్పసమస్యను గూర్చినదియైయున్నది. శ్రీబొడ్డు బాపిరాజుగారి 'చిరంజీవి' అనుపద్యవ్యాసము ప్రౌఢముగానున్నది. శ్రీకురుగంటి సీతారామయ్యగారు (ఎం.ఏ.) రచియించిన 'తంజావూరు నాయకరాజాస్థానకవయిత్రులు కొందఱు' అనువ్యాసము ప్రత్యేకము ప్రశంసింప దగియున్నది. శ్రీరాయప్రోలు సుబ్బారావుగారి 'తెనుఁగుమాన్యము' అనుపద్యవ్యాసము 'ప్రసన్నాంధ్రమున'నొప్పుచు దేశభక్తి నుద్దీపింపజేయుచున్నది. శ్రీసురవరము ప్రతాపరెడ్డిగారు (బి.ఏ.,బి.ఎల్) వ్రాసినవ్యాసము 'హిందూశాస్త్రమందు స్త్రీలస్థానము' సంస్కరణాభిలాషగల వారెల్లరును చదువదగియున్నది. శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు వ్రాసిన 'స్త్రీ చెడిపోయ్యే పదార్థమా?' అను వ్యాసము ఆలోచనను రేపునదిగానున్నది. ఇతరవ్యాసములు సంచికకు విలువకూర్చునవియై యున్నవి. ఇందలి పెక్కువ్యాసములందు తెలంగాణా సమస్యలకు ప్రాముఖ్యమునిచ్చియుండుట యెంతయు సమంజసమై యున్నది. ఇంతప్రశస్తముగా నీసంచికను వెలువరించిన 'గోలకొండ' సంపాదకులు శ్రీయుత కొండా బాలకృష్ణారెడ్డిగారి నెంతయు కొనియాడుచున్నాము. సంచికప్రతులకు గోలకొండ పత్రికా కార్యాలయము, త్రూపుబజారు, హైద్రాబాదు-దక్కన్ అని వ్రాయవలెను.

### ౧౫౭. కోపదారి మొగుడు

అయిదంకముల సాంఘిక నాటకము. కోపశీలురైన భర్తలు తమ భార్యలను పెట్టు బాధలతీరు వివరించుట గ్రంథకర్త యుద్దేశము. ఇందలి కోపదారి మగడు 'శంకరశాస్త్రి'. ఇతడు స్కూళ్ళ డిప్టీ ఇన్స్పెక్టరు ఉద్యోగము చేయుచున్న విద్యాధికుడే అయినను తనభార్యయెడల పశువువలె ప్రవర్తించును. సహపంక్తిని పెద్దమనిషి ఒకడు భోజనము చేయుచున్నను ఎట్టి సంకోచములేక భార్యను దుర్భాషలాడును. పూర్వకాలములో ఉపాధ్యాయులు తమ విద్యార్థులను చావగొట్టినను ప్రాణవాయువులు ఎగిరిపోకుండ వారి చెవులు మూయువారని విందుము. ఈ శంకరశాస్త్రి ఉపాధ్యాయులకు పైయధికారి అయినను అటులైన చేయడు. భార్యను లేనిపోని కారణములు కల్పించుకొని చావమోదును. కాని అనంతరము చెవులు మూయు కనికరమైన అతనికి లేదు. ఇతరులతో సాదిపెట్టుకొని కూర్చుండు అతడు భార్యతో మాటలాడవలసివచ్చినచో మౌనమునకు పర్యాయమనదగినముభావము వహించును. తాను భార్యతో చెప్పవలసిన సంగతులు నోటియందే గొణుగుకొనును. తనతో భార్య నెమ్మదిగా మాటలాడినచో 'గొంతుక అంతా ఏఏట్లో' కలిసినదని ప్రశ్న. భార్య జబ్బుచేసి మంచముపట్టినచో ఎట్లున్నది కనుగొనిరా బంట్రోతును చీటీద్వారా పురమాయించుచే కాని తాను స్వయముగ విచారింపడు. ప్రాణముపోయినతరువాత పెండ్లాము కట్టెపైబడి విలపించును. ఇట్టినాటకము కోపదారి

మగళ్ళ మన స్త్రీత్వమును కొంతకుకొంత ప్రదర్శించుచున్నది. మచ్చుకొఱకు ఇందలి కొన్నిఘట్టములను స్థలాంతరమున ముద్రించియున్నాము. మనసంఘ వ్యవస్థను పచ్చుము పాడొనర్చుచున్న అనేక దోషము లీగ్రంథమున ప్రసక్తానుప్రసక్తిగ వివరింపబడినవి. తెనుగువారు కాలక్షేపార్థము చదువుకొనదగు గ్రంథములలో నిదియొకటియగుట నిశ్చయము. క్రౌను సైజున నూటముప్పది పుటలుగల ఈ పుస్తకము యొక్క మూల్యము నాలుగు అణాలుమాత్రమే యుంచుట ఎంతయు మెచ్చదగినది. సంఘసంస్కారమే ప్రధానోద్దేశముగ నీనాటకమును రచియించిన శ్రీ చేకుమళ్ళ కామేశ్వరరావుగారు దీనిని అద్వితీయ సంఘసంస్కర్తయైన శ్రీ కందుకూరి వీరేశలింగకవికి అంకితమిచ్చుట ఎంతయు సముచితముగ నున్నది. ప్రతులకు చేకుమళ్ళ విశ్వనాథముగారు, రాజమండ్రి అని వ్రాయునది.

౧౫౮. రాధామాధవము

ఆంధ్రవాఙ్మయపు అగస్టన్ ఏజ్ అనదగిన రాయలకాలమునకు చెందియు ఇంతవఱకు విస్మృతిగహనము పాలై యున్న చింతలపూడి ఎల్లనకవికృతమగు రాధామాధవము, తారకబ్రహ్మరాజము, విష్ణుమాయానాటకము అను మూడుప్రబంధములలో మూడవదానిని ఇటీవల చెన్నపురి విశ్వకళాపరిషత్తువారు ప్రచురించిరి; మొదటిదానిని ఇపుడు తూర్పుగోదావరి మండలమునకు చెందిన కపిలేశ్వరపురము జమీందారువారు శ్రీబలుసు బుచ్చి సర్వారాయుడుగారు ప్రకటించిరి. ప్రాచీనాంధ్రప్రబంధములను ఎన్నిటినో విస్మృతికూపమున బడిపోకుండ తూర్పుగోదావరి మండలమునకు చెందిన శ్రీకందుకూరి వీరేశలింగము పంతులుగారు, పోలవరము జమీందారువారు, శ్రీ చెలికాని లచ్చారావుగారు, పిఠాపురము మహారాజావారు కాపాడి ఆమండలమునకు వాసిగూర్చిరి. ఈరాధామాధవకావ్యప్రచురణముతో శ్రీకపిలేశ్వరపురాధినాయకులు ఆవాసికి వన్నెకూర్చుచున్నారు. ఇందుకు వారి నెంతయు అభినందించుచున్నాము. రాధామాధవము విద్యాశ్వాసముల ప్రబంధము. రాధామాధవుల స్వయంవర వివాహమహోత్సవము ఈప్రబంధమున ప్రస్తరింపబడినది. రాధ శ్రీకృష్ణుని మేనత్తగాక అతనికులపాలికయైయున్నది. కవితాప్రావీణ్యఫణీశుడగు కృష్ణదేవరాయ లీకావ్యము నాలించి అందలి మేలెంచి ఈకావ్యనామమగు 'రాధామాధవము'ను ఈకవికి బిరుదముగా నిచ్చినాడు. అగుటనే ఈకవికి రాధామాధవ బిరుదము ప్రఖ్యాతమైయున్నది. ఈకవి పూర్వకవిస్తుతిలో 'కర్ణాటకక్ష్మానాథేంద్రుసభన్ కవిత్వవిజయోత్సాహంబుఁ గైకొన్న మా శ్రీనాథున్' అని శ్రీనాథుని పొగడియున్నాడు. ఇతడు శ్రీనాథునివలె కర్ణాటకక్ష్మానాథేంద్రుసభలో కవిత్వవిజయోత్సాహము గైకొన్నవాడగుటయేగాక ఈకావ్యరచనమున అతని శృంగారనైషధమును కొంతవఱకు మేలుబంతిగ చేకొనినాడు. రాధామాధవములోని మధురవాణీ దూత్యము నైషధములోని హంసదూత్యమునకు జతపడుటయేగాక కొన్నిపద్యములు, కొన్నివాక్యములు, కొన్నిపలుకుబడులు సాదృశ్యనిబంధనములై యున్నవి. వర్ణనాసందర్భమున ప్రౌఢశైలియు, సంభాషణావసరమున సులభసుందరశైలియు నవలంబించి ఈకవి శైలిలో శిల్పమును పాటించినాడు. అందనిమ్రాని పండులకు అఱ్ఱులుచాచుట, ఒక్కకొడుకును కొడుకుగాడు ఒక్కకన్ను కన్నుగాదు, వెంద్రుకవట్టియుఁ గొండఁద్రాకె, తీగకుకాయలుద్రేఁగా మున్నగు సామెతలను పొందికగా వాడియున్నాడు. స్థలసంకోచమున ఈప్రబంధపరామర్శ ఇంతతో ముగింపవలసినవారమగుచున్నాము. గ్లేజుకాగితములమీద ముద్రితమై మూడువందల ఏబదిపుటలతో కాలికోబైండులో నొప్పు దీనివెలరు. 1-8-0 మాత్రమే యుంచుటజమీందారువారి ప్రజాహితాభిలాషను వెల్లడించుచున్నది.

Printed at The Andhrabhumi Printing Works, Vepery, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.

# ఆంధ్రభూమికొక అపూర్వాలంకారము

వేలు పిక్చర్సు వారి

## శశిరేఖా పరిణయం

లేక

## మాయాబజారు

త్వరలో రాబోవుచున్నది! వేచియుండుడు!!

గుండె లవియ జేయు ఘోర అరణ్యములు. సింహ శార్దూలాది క్రూరమృగ సంచయములు. భయంకర యుద్ధములు.



ద్వారకను గాంచి సంతసపడు సుభద్రాభిమన్యులు.
అభిమన్యుడు : మాష్టర్ రాజేశ్వరరావు- సుభద్ర: మిస్ శ్రీరంజని.


మఱపురాని మాయాజాలము. శ్రావ్యమగు సంగీతము. చక్కని ఫోటోగ్రఫీ. సాటిలేని రికార్డింగ్.

వేయేల పండితుడు మొదలు బాలునివఱకు వాంఛింపదగ్గ చిత్రమిదియే ?

బుకింగ్ కొఱకు :

## వేలు పిక్చర్సు డిస్ట్రిబ్యూటింగ్ ఆఫీసు,

డన్ మోర్ హౌస్, మైలాపూరు (పోస్టు), మదరాసు.


star combines Presents
SARANGADHARA
సారంగధర

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

# జీవామృతము




బలహీనతవలన జనించు రుగ్మతలను అటంకపరచి, దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, రక్తవృద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచును.

జీ వా మృ త ము

ఆరోగ్యమును పునఃప్రతిష్ఠింపగల ప్రాణదాత.

---

# బాలభాస్కర




బిడ్డల లివర్ అండ్ స్ప్లీనువ్యాధులను పోగొట్టుటకును రాకుండచేయుటకును సిద్ధౌషధము.

కెమిస్టులవద్దను, స్టోరులలోను—దొరకును.

ఆ యు ర్వే దా శ్ర మ ము,

మ ద రా సు.




ఆకాశదీపము